
కీర్తనలు

# నిత్యపారాయణ పాశురాలు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ అప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

## http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# "నిత్యపారాయణ పాశురాలు"

(తిరుప్పల్లాణ్డు, తిరుప్పళ్ళి యెళుచ్చి
తిరుప్పావై, వారణమాయిరమ్)


వ్యాఖ్యాత:

ఉ.వే. శ్రీమాన్ పి.టి.జి.వి.యల్. నరసింహాచార్య



తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుపతి

1994

# ముందుమాట

తులసీవనంలో తనకు లభించిన గోదాదేవికి పెంపుడు తండ్రియై, ఆమెను పత్నిగా సమర్పించడంవల్ల శ్రీరంగనాథునికే సాక్షాత్తు మామగారైన భట్టనాథుల రచన తిరుప్పల్లాండు. పాండ్య రాజసభలో విష్ణుపారమ్య స్థాపన చేసినపుడు స్వామి సంతోషంతో గరుడవాహనా రూఢుడై వేంచేయగా ఆయనకు దృష్టిదోషం తగులకుండ విష్ణుచిత్తులు చేసిన మంగళాశాసనమే పండ్రెండు పాశురాల తిరుప్పల్లాండు. కావ్యసౌందర్యం, భవ్యకల్పన, భక్త్యావేశం గుబాళించే ఈ తిరుప్పల్లాండు సకలదివ్య దేశాలలో నిత్యానుసంధానంలో ఉన్న మహనీయరచన.

భట్టనాథుల పెంపుడు కూతురు గోదాదేవికే శూడికొడుత్త నాచ్చియార్ అనిపేరు. ఈమెయే ఆముక్తమాల్యద. శ్రీకృష్ణుని కలయిక అభిలషించి వ్రేపల్లెలో గోపికలు కాత్యాయనీ వ్రతం సల్పినట్లుగా ఈమె శ్రీరంగనాథుని పతిగా వరించి మార్గశీర్ష మాసంలో నోమునోచింది. దినమునకొక్క పాశురం వంతున ముప్పది దినాలు అనుసంధింప దగిన ముప్పది పాశురాల రచన తిరుప్పావు. ఆండాళ్ శ్రీరంగనాథునితో తనకు వివాహ మయినట్లు కన్న కలయే వారణమాయిరమ్. ఈ రెండున్నూ గోదాదేవి రచనలే. వీటికి భక్తలోకంలో ఎనలేని ప్రచారముంది. ప్రతివైష్ణవాలయంలో ధనుర్మాస సందర్భంగా తిరుప్పావై ప్రబంధ పఠనంతో దేవుడికి సుప్రభాతం జరుగుతుంది.

జ్ఞానభక్తి వైరాగ్య శిఖామణి తొండరడిప్పొడి యాళ్వార్ రచించిన రంగనాథస్వామి మేలుకొలుపే తిరుప్పళ్లి యెళుచ్చి. ఇది పది పాశురాల ప్రబంధం. తిరుప్పల్లాండు, తిరుప్పావై, వారణమాయిరం, తిరుప్పళ్లియెళుచ్చి అను ఈ హృద్యమైన పాశురమాలను సంకలించిన ప్రొఫెసర్ పి. శౌరిరాజన్ గారిని, వ్యాఖ్యాత పి.టి.జి.వి. నరసింహాచార్యులవారిని అభినందిస్తున్నాను. నిత్యము అనుసంధించుకొనదగిన పాశురములతో గూడిన ఈ రచన భక్తులకు మిక్కిలి ఉపకరించగలదని మా విశ్వాసం.

డి.వి.ఎల్.ఎన్. మూర్తి
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుపతి
5-12-1994

డా. మేడసాని మోహన్
యం.ఎ.,పిహెచ్.డి.
డైరెక్టర్

ఆళ్వార్ దివ్యప్రబంధప్రాజెక్టు
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి

# భక్తిసుమాంజలి

తిరుమల తిరుపతి దేవస్థానములు, ధర్మప్రచారపరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు, దాససాహిత్యప్రాజెక్టు, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు - తదితర ధార్మికసంస్థల ద్వారా మధురభక్తి ప్రచారం చేయడం ఒక ఉద్యమ స్ఫూర్తితో కొనసాగుతూ ఉంది. 'మోక్షసాధన సామగ్ర్యాం భక్తిరేవగరీయసి - అనికదా సూక్తి. అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడైన శ్రీవేంకటేశ్వర స్వామి సాన్నిధ్యం చేరడానికి భక్తికంటె నిరపాయసాధనం లేదు.

ప్రత్యేకించి ఈ పుస్తకంలో పెరియాళ్వార్ల (విష్ణుచిత్తుడు) తిరుప్పల్లాండు, తొండిరడిప్పొడి ఆళ్వార్ (విప్రనారాయణుడు) తిరుప్పళ్లియెళుచ్చి, ఆండాళ్ (గోదాదేవి) తిరుప్పావై, మరియు వారణమాయిరం - స్తోత్రాలు పొందుపరుప బడ్డాయి. భగవంతుని త్రికరణశుద్ధిగా ప్రార్థించడానికి ఉపకరించే నిత్యపారాయణ గ్రంథాలివి.

'పుమాన్ విష్ణురితి ఖ్యాతః స్త్రీప్రాయమితరం జగత్' అన్న మధురభక్తి సిద్ధాంతానికి వ్యాఖ్యానప్రాయాలైన ఈ పారాయణకృతులు ముముక్షువులకు అమృతపానీయాలు.

భక్తునికీ, భగవంతునికి నాయికా నాయక బంధాన్ని, విశిష్ట అనుబంధాన్ని భావించే శ్రీవైష్ణవ భక్తి భావనామాధుర్యం నేటి ముముక్షులోకానికి ఎంతైనా ఆవశ్యకం. కందర్పకోటి సుందరుడైన జగన్మోహనుడైన భగవంతుడు సాక్షాత్కరించినపుడు ఒక మహాభక్తునికి కలిగిన పారవశ్య ఫలరూపమే తిరుప్పల్లాండు. అన్ని దివ్యదేశాల్లో సుప్రభాత గీతిగా అనుసంధానం చేయబడుతూ ఉన్న మధుర భక్తిరసాప్పృతం తిరుప్పళ్లియెళుచ్చి. ధనుర్మాసవ్రతానుష్ఠాన శీలిగా, ఆముక్తమాల్యదగా, శ్రీరంగని నాయికామణిగా ఆండాళ్ ఆలాపించిన జ్ఞానప్రబోధగీతిక తిరుప్పావై.

భక్తలోకం ఈ భక్తిస్తుతికృతిని సద్వినియోగం చేసుకోవాలని మా విన్నపం.

మేడసాని మోహన్

# పొదు తనియనులు

1. శ్రీశైలేశదయాపాత్రం ధీభక్త్యాది గుణార్ణవమ్।
యతీన్ద్రప్రవణం వన్దే రమ్యజామాతరం మునిమ్॥

టీక: శ్రీశైలేశ=శ్రీ తిరువాయ్ మొళిప్పిళ్ళై, దయాపాత్రం=దయకు పాత్రులును, ధీ=జ్ఞానము, భక్త్యాది=భక్తిమొదలగు, గుణార్ణవమ్=గుణ సముద్రులును, యతీంద్ర ప్రవణం=శ్రీరామానుజులందు భక్తి గల వారునగు, రమ్యజామాతరం మునిమ్=శ్రీ మణవాళమహాములను, వందే=సేవించుచున్నాను.

తా: తమకు ఆచార్యులగు తిరువాయ్ మొళిప్పిళ్ళ గారి కటాక్ష పాత్రులును, జ్ఞాన, భక్త్యాది గుణ పరిపూర్ణులై శ్రీమద్రామానుజులయందు ప్రావణ్యము గలవారు నగు అళగియ మణవాళన్ అను తిరునామము గల మణవాళమా మునులకు నమస్కరించుచున్నాను.

2. లక్ష్మీనాథసమారమ్భాం నాథ యాముున మధ్యమామ్।
అస్మదాచార్యపర్యన్తాం వందే గురుపరంపరామ్॥

టీక: లక్ష్మీనాథసమారంభాం=శ్రియఃపతిని మొదట నున్న, నాథయామున మధ్యమామ్=నాథమునులను యామునాచార్యులను మధ్యము నందును, అస్మదాచార్య పర్యంతాం=మన ఆచార్యుల వరకును గల, గురుపరంపరామ్=ఆచార్య పరంపరను, వందే=సేవించుచున్నాను.

తా: తిరుమంత్ర, ద్వయములను మొదట సాదించినందున ప్రథమాచార్యులైన శ్రీమన్నారాయణుని ప్రథమముననను, శ్రీమన్నాథమునులు శ్రీయామునాచార్యులను మధ్యమందును, మన ఆచార్యుల వరకునుగల ఆచార్యుల వరుసను నమస్కరించుచున్నాను.

3. యో నిత్య మచ్యుతపదామ్బుజ యుగ్మరుక్మ
వ్యామోహత స్తదితరాణి తృణాయ మేనే।

అస్మద్గురోర్భగవతోఽస్య దయైకసిన్ధోః
రామానుజస్య చరణౌ శరణం ప్రపద్యే॥

టీక: యః=ఏ ఉద్దైయవర్లు, నిత్యమ్=నిత్యమును, అచ్యుతపదామ్బుజయుగ్మరుక్మ= అచ్యుతుని యొక్క పాదపద్మ ద్వయ స్వర్ణ మందు, వ్యామోహతః= వ్యామోహముచే, తదితరాణి=ఇతర విషయములను, తృణాయమేనే=గడ్డి వలె తలచిరో, అస్మద్గురోః=మనకు ఆచార్యులును, భగవతః=భగవత్స్వములై, దయైక సింధోః=దయకు సముద్రులునగు, అస్య రామానుజస్య=శ్రీభాష్య కార్ల యొక్క, చరణౌ=పాదద్వయమును, శరణం=రక్షకముగా, ప్రపద్యే= ఆశ్రయించుచున్నాను.

తా: భగవద్వ్యతిరిక్తములగు సమస్త విషయములును నిస్సారమని యెంచి, వదలి, శ్రీమన్నారాయణుని యొక్క దివ్యపాద పద్మములను మిక్కిలి భోగ్యముగా తలచిన కరుణా సముద్రులును, మా ఆచార్యులునునైన శ్రీ రామానుజుల పాద పద్మముల అనన్యగతిగా నాశ్రయించుచున్నాను.

4. మాతా పితా యువతయ స్తనయా విభూతిః
సర్వం యదేవ నియమేన మదన్వయానామ్।
ఆద్యస్య నః కులపతే ర్వకుళాభిరామమ్
శ్రీమత్తదఙ్ఘ్రియుగళం ప్రణమామి మూర్ధ్నా॥

టీక: మాతా=తల్లివలె, పితా=తండ్రి వలె, యువతయః=యౌవనస్త్రీల వలె, తనయా=కుమారులవలె, విభూతిః=ఐశ్వర్యములవలె, సర్వం=అన్నియును, నియమేన=నియమముగ, మదన్వయానాం=మన వంశస్థులకు, యదేవ=ఏ ఆళ్వార్ల శ్రీ పాదమో, నః=మనకు, ఆద్యస్య=మొదటి వారును, కులపతేః= కులపతియు, వకుళాభిరామం=వకుళ భూషణుల యొక్క, శ్రీమత్= రమణీయమైన, తత్=అట్టి, అంఘ్రియుగళం=శ్రీ పాదముల జంటను, మూర్ధ్నా=శిరస్సుచేత, ప్రణమామి=నమస్కరించుచున్నాను.

తా: మనకును, మన పూర్వీకులకును ఏ నమ్మాళ్వార్ల పాద ద్వయమే సర్వదా బంధువుగాను, సర్వైశ్వర్యమునై యున్నదో, అట్టి శ్రీ నమ్మాళ్వార్ల పాద పద్మములను గూర్చి శిరస్సుతో దండము సమర్పించుచున్నాను.

5. భూతం సరశ్చ మహదాహ్వయ భట్టనాథ
శ్రీభక్తిసార కులశేఖర యోగివాహాన్।
భక్తాఙ్ఘ్రిరేణు పరకాల యతీన్ద్రమిశ్రాన్
శ్రీమత్పరాఙ్కుశమునిం ప్రణతోऽస్మి నిత్యమ్॥

టీక: భూతం=భూతయోగిని, సరశ్చ=సరోయోగిని, మహదాహ్వయ=మహదాహ్వయులను, భట్టనాథ=భట్టనాథులను, శ్రీ భక్తిసార=శ్రీ భక్తిసారులను, కులశేఖర=కులశేఖరులను, యోగివాహాన్=తిరుప్పాణాళ్వార్లను, భక్తాంఘ్రి రేణు=తొండరడిప్పొడి ఆళ్వార్లను, పరకాల=తిరుమంగై ఆళ్వార్లను, యతీంద్ర మిశ్రాన్=పూజ్యులగు శ్రీ రామానుజులను, శ్రీ మత్పరాంకుశమునిం=శ్రీ నమ్మాళ్వార్లను, నిత్యమ్=ఎల్లప్పుడును, ప్రణతోస్మి=నమస్కరించుచున్నాను.

తా: పూదత్తాళ్వార్లను, పొయ్‌కైయాళ్వార్లను, పేయాళ్వార్లను, పెరియాళ్వార్లను, తిరుమొళిశైయాళ్వార్లను, కులశేఖరాళ్వార్లను, తిరుప్పాణాళ్వార్లను, తొండరడిప్పొడియాళ్వార్లను, తిరుమంగై యాళ్వార్లను, యతిశ్రేష్ఠులగు ఉడైయవరులను, శ్రీరామమిశ్రులను, శ్రీ పరాంకుశులనబడు కైంకర్యశ్రీగల నమ్మాళ్వార్లను, ఎల్లప్పుడును సేవించినవాడ నగుచున్నాను.

## తిరుప్పల్లాణ్డు

తనియన్‌లు: గురుముఖ మనధీత్య ప్రాహ వేదానశేషాన్
నరపతి పరిక్లుప్తం శుల్కమాదాతుకామః।
శ్వశుర మమరవన్ద్యం రఙ్గనాథస్య సాక్షాత్
ద్విజకులతిలకం తం విష్ణుచిత్తం నమామి॥

టీక: నరపతి=వల్లభదేవ రాజుచేత, పరిక్లుప్తం=ఏర్పఱచ బడిన, శుల్కం=విద్యను మెచ్చి యిచ్చు సంపదను, ఆదాతుకామః=గ్రహింప నపేక్ష గలవారై, గురుముఖం=ఆచార్యసన్నిధిని, అనధీత్య=అభ్యసించకయే, అశేషాన్=సమస్తమైన, వేదాన్=వేదములను, ప్రాహ=ఉపన్యసించిరో, రంగనాథస్య=శ్రీరంగనాథులకు, సాక్షాత్=ప్రత్యక్షముగ, శ్వశురం=మామగారును, అమరవంద్యం=దేవతలచే సేవింప తగిన వారును, ద్విజకుల=బ్రాహ్మణ

వంశమునకు, తిలకం=అలంకారభూతులగు, తం విష్ణుచిత్తం=ఆ పెరియా ళ్వార్లను, నమామి=నమస్కరించుచున్నాను.

తా: వల్లభదేవు డనురాజు పరాత్పరుని తెలియగోర అందుల కేర్పరచిన భూరి ధనమును గ్రహింపనిచ్ఛగలవారై గురుముఖముగ నభ్యసింపకయే సమస్త వేదముల నుపన్యసించియు శ్రీ రంగనాథులకు శ్రీ ఆండాళ్లను సమర్పించినందుకు వారికి మామగారును, దేవవంద్యులును, బ్రాహ్మణోత్తము లగునట్టి పెరియాళ్వార్లను సేవించుచున్నాను.

మిన్నార్ తడమదిళ్ శూళ్। విల్లిపుత్తూ రెన్ఱొరుకాల్
శొన్నార్ కళఱ్కమలం। శూడినోమ్ మున్నాళ్
కిళియఱుత్తానెన్ఱురైత్తోమ్ కీళ్మైయినిల్ శేరుం
వళియఱుత్తోమ్నెఞ్జమే వన్దు.

టీక: నెంజమే=ఓ మనసా!, వన్దు=ఆళ్వార్లను సమీపించి, మిన్నార్=మిక్కిలి ప్రకాశించు, తడ(O)=విశాలమగు, మదిళ్=ప్రాకారములచే, శూళ్=చుట్టబడిన, విల్లిపుత్తూర్ఎన్ఱు=శ్రీ విల్లిపుత్తూరుఅని, ఒరుకాల్=ఒకసారియైనను, శొన్నార్= ఉచ్చరించిన వారి, కళఱ్కమలం=పాదపద్మములను, శూడినోం=శిరసా వహించితిమి, మున్నాళ్=పూర్వకాలయందు, కిళి=విద్యాశుల్క ద్రవ్యమును, అఱుత్తానెన్ఱు=ఛేదించిరని, ఉరైత్తోం=అనుసంధించితిమి, కీళ్మెయినిల్= విహీనకృత్యములచే, శేరుంపొందతగిన, వళి=విరుద్ధ మార్గమును, అఱుత్తోం= ఛేదించితిమి.

తా:- ఓ మనసా! నీయానుకూల్యముచే, ఆళ్వార్లయందు ప్రావణ్యము గల్గి శ్రీ విల్లిపుత్తూరు నుచ్చరించిన వారి పాదారవిందముల శిరసా వహించితిమి. ముందు విష్ణుపరత్వ స్థాపనం బొనర్చి పాండ్యరాజుయొక్క విద్యా నిమిత్తమైన ధనమును పొందిరని అనుసంధించి తక్కువ స్థితినొందు మార్గమును దెగగొట్టితిమి అనుచున్నారు.

పాణ్డియన్ కొణ్డాడ ప్పట్టర్ పిరాన్ వన్దా నెన్ఱు
ఈణ్డియ శఙ్గమెదు త్తూద వేణ్డియ

వేదఙ్గ ళోదివిరైన్దు కిళియఱుత్తాన్
పాదఙ్గళ్ యాముడైయ పత్తు.

టీక: పాణ్డియన్=పాండ్యరాజు, ప్పట్టరే పిరాన్=పెరియాళ్వార్లు, పన్దానెన్ఱు= వేంచేసిరని, కొణ్డాడ=పొగడగా, ఈణ్డియశంగమ్=జయశంఖములను, ఎడుత్తు=ఎత్తి, ఊద=ధ్వని చేయగా, వేణ్డియ=ఆరాధన ఆరాధ్య స్వరూప వస్తువులను, వేదంగళ్=సకల వేదములు చెప్పుచున్నవని, ఓదివిరైన్దు= నిశ్చయించి చెప్పుటచే, కిళి=మూట గట్టిన ద్రవ్యమును, అఱుత్తాన్=ఛేదించిన వారి యొక్క, పాదంగళ్=పాదములే, యాముడైయ=మన యొక్క, పత్రు=రక్షకము.

తా: పాండ్యరాజు పరతత్త్వ నిర్ణయమునకై పెరియాళ్వార్లను బొగడగా, జయ శంఖములు ఘోషింపగా ఆరాధన ఆరాధ్య స్వరూప వస్తువులను సకల వేదములు చెప్పుటచే విష్ణువే పరతత్త్వమని నిశ్చయించి విద్యా శుల్కమును ఛేదించిన యాళ్వార్ల శ్రీపాదములే మనకు రక్షక మనుచున్నారు.

2. పల్లాణ్డు పల్లాణ్డు పల్లాయి రత్తాణ్డు పలకోడినూరాయిరం
మల్లాణ్డతిణ్డోళ్ మణివణ్ణా! ఉన్ శేవడి శెవ్వి తిరుక్కాప్పు॥

టీక: మల్=మల్లులను, ఆండ=జయించిన, తిణ్=దృఢమైన, తోళ్=భుజములు గల, మణి=ఇంద్రనీలమణివంటి, వణ్ణా=కాంతి గలవాడా, ఉన్=నీయొక్క, పల్=అనేకములైన, ఆణ్డు=సంవత్సరములు, పల్=అనేకములైన, ఆయిరత్తు= వేలకొలది, ఆందు=సంవత్సరములు, పల=బహు, కోడి=కోట్లు, నూరాయిరం= నూర్లువేల సంవత్సరములు, ఉన్=నీయొక్క, శేవ్ అడి=ఎఱ్ఱతామరల వంటి పాదముల యొక్క, శెవ్వి=సౌందర్యమునకు, తిరుక్కాప్పు=రక్ష కలుగవలయును.

తా: చాణూర ముష్టికాది మల్లుల జయించిన నీలవర్ణుడా! నీవు అనేక సంవత్సరములు క్షేమముగ నుండవలయు నని శ్రీ విష్ణుచిత్తులు విన్నవించి తృప్తి బొందక దేవమానములగు అనేక సంవత్సరములును, బ్రహ్మమానములగు బహుసహస్రసవత్సరములును, ఆ బ్రహ్మలు అసంఖ్యాకు లగుటచే వారల కవచ్ఛేదకములగు బహుకోటి సంవత్సరములును స్వామి యొక్క

యెఱ్ఱతామరల వంటి పాదముల చక్కదనమున కెప్పటికిని కొఱతలేని రక్ష కలుగవలయు నని ప్రార్థించిరి.

2. అడియో మోడుం నిన్నోడుం। పిరివిన్ఱి యాయిరం పల్లాణ్డు।
వడివాయ్‌నిన్ వలమార్ పినిల్। వాళ్‌గిన్ఱ మజ్గయుం పల్లాణ్డు।
వడివార్ శోది వలత్తుఱైయుం శుడరాళియుం పల్లాణ్డు।
పడై పోర్ పుక్కు ముళంగు। మప్పాఞ్జశన్నియముం పల్లాణ్డే॥

టీక: అడియో మోడుం=దాసులగుమాతోడను, నిన్నోడుం=(సర్వశేషియగు) నీ తోడను, పిఱివున్ఱి=ఎడబాటు లేక, ఆయిరం=అనేక వేలసంవత్సరములు, పల్లాండు=నిత్యమై యుండవలయును, వడివాయ్=చక్కదనమైన, నిన్= నీయొక్క, వలమార్ పినిల్=కుడి వక్షఃస్థలమున, వాళ్‌కిన్ఱ=వసించుచున్న, మంగైయుం=శ్రీ మహాలక్ష్మియు, పల్లాండు=నిత్యమై యుండవలెను, వడివు= చక్కదనముచే, ఆర్=పూర్ణమైన, శోది=కాంతికలదై, వలత్తుఱైయుం=కుడి ప్రక్కనుండెడి, శుడర్=కాంతిగల, ఆళియుం=చక్రాయుధమును, పల్లాండు= నిత్యముగ నుండ వలయును, పడై=సేనల యొక్క, పోర్=యుద్ధమున, పుక్కు=ప్రవేశించి, ముళంగుం=ధ్వనించెడి, అప్పాంచ శన్నియముం=ఆపాంచ జన్యమును, పల్లాండే=నిత్యముగ నుండవలెను.

తా: మన ముభయులము ఎడబాటులేక శత సహస్రాద్యసంఖ్యాకంబగు కాలతత్త్వముందు పర్యంతము నిత్యమై యుండవలె ననియు, నీ కుడి వక్షఃస్థలమున వాసము చేయుచున్న శ్రీ మహాలక్ష్మియు చక్కదనంబుచే పూర్ణమై కాంతి గల్గి, కుడిప్రక్క ప్రకాశించెడి చక్రాయుధమును, సేనల యొక్క యుద్ధమందు ప్రవేశించి ధ్వనిచేసెడి పాంచజన్యంబును, ఎడబాయక శత సహస్రాద్యసంఖ్యాకంబగు కాలతత్త్వముందు వరకు నీ చేరిక నిత్యమై యుండవలయును.

3. వాళాళ్ పట్టు నిన్ఱీరుళ్ళీరేల్। వన్దుమణ్ణుంమణముంకొంణ్‌మిన్।
కూళాళ్ పట్టునిన్ఱీర్ గళై। యెజ్గళ్ కుళువినిల్ పుగుదలొట్టోం।
ఏ ళాళ్ కాలంపళిప్పిలోంనాజ్గళ్। ఇరాక్కదర్ వాళ్। ఇలజ్గై
పాళాళా గప్పడై పొరుదానుక్కు। ప్పల్లాణ్డు కూఱుదుమే॥

టీక: వాళాల్ పట్టు=సుఖరూప దాస్యమును బొంది, నిన్నిర్=దృఢులై, ఉళ్ళీరేల్= ఉన్నట్లైన, వందు=వచ్చి, మణ్ణుం=మృత్తికయు, మణయుం=కల్యాణమును, కొణ్ మిన్=తీసికొనుడు, కూధు=కూటికి, ఆళ్‌పట్టు=దాస్యమును బొంది, నిన్నిర్ కళై=నిలచు వారలను, ఎంగళ్=మాయొక్క, కుళివినిల్=సమూహమున, పురుదల్=ప్రవేశించుటకు, ఒట్టోం=సమ్మతింపము, ఏళాల్ కాలం=ఇరువది యొక్క తరముల కాలము, పళిప్పిలోం=నిందలేని వారము, నాంగళ్=మేము; ఇరాక్కదర్=నిశాచరులు, వాళ్=వర్థిల్లెడు, ఇలంగై=లంకాపురి, పాళాక= రక్కసులతో నశించునట్లు, ప్పడైపొరుదానుక్కు=యుద్ధమొనర్చిన వానికి, ప్పల్లాందు=మంగళాశాసనము, కూఱుదుమే=చేయుచున్నాము.

తా: భగవత్కైంకర్య సంపదచే వృద్ధి నొందుటకు చేరెదరేని అంకురార్పణ మృత్తికయును కల్యాణమును గ్రహింపుడు. ప్రయోజనాంతరములకు శేషపడి నిలచిన వారల మా గోష్ఠి యందు జేరనీయము. మేము 21 తరముల నుండి ప్రయోజనాంతరపరులము అనెడి దోషములేని వారము. రక్కసులు వర్థిల్లెడి లంకయు రాక్షసగణములును నశించునట్లు యుద్ధ మొనర్చిన దశరథచక్రవర్తికుమారునకును మంగళాశాసన మొనరించెద మని తాత్పర్యము.

4. ఏడునిలత్తిలిడువదన్ మున్నం వన్దు ఎజ్గళ్ కుళాంపుగున్దు।
కూడుమనముడై యార్‌గళ్ వరం బొళివన్దొ లైక్కూడుమినో।
నాడునగరముం నన్గరియ నమోనారాయణాయ ఎన్ఱు।
పాడు మన ముడైప్పత్త రుళ్లీర్ వన్దు పల్లాణ్డు కూఱుమినే॥

టీక: ఏడునిలత్తిల్=కైవల్య పదవి యందు, ఇడువదన్ మున్నం=చేర్చుటకు మునుపు, వందు=ఏతెంచి, ఎంగళ్=మా యొక్క, కుళాం=సమూహమున, పుగుందు=చొచ్చి, కూడు=చేరుటకు, మనం=మనస్సును, ఉడైయార్‌కళ్= కలవారలు, వరంబొడి=స్వానుభవమును విడచి, వందు=వచ్చి, ఒల్లై=శీఘ్రముగ, క్కూడుమినో=చేరుడు, నాడు=దేశవాసులును, నగరముం=పట్టణవాసులును, నన్‌గరియ=చక్కగా నెఱుగునట్లు, నమోనారాయణాయఎన్ఱు=నమో నారాయణాయ అని, పాడు=గానము చేయుటకు, మనం=మనస్సు, ఉడై= కల్గినట్టి, పత్తర్=భక్తులు, ఉళ్ళీర్=ఉన్నచో, వందు=వచ్చి, పల్లాందు కూఱుమినే=మంగళాశాసనము పాడుడు.

తా: స్థూల సూక్ష్మమైన శరీరమును జీవునకు కారణభూత మగు మూల ప్రకృతి యందు ఇడకమున్నే శీఘ్రముగ వచ్చి మా గోష్ఠియందు చేరుటకు మనస్సు గలవార లైతిరేని స్వానుభవమాత్రమును విడిచి సత్వరంబుగ చేరుడు. సకల మైనవారును జక్కగ నెఱుంగునట్లు నమో నారాయణాయ అని మంగళాశాసనము జేయు మనస్సుగలవారలైతిరేని వచ్చి మంగళాశాసనము చేయుడు.

5. అణ్డక్కులత్తు క్కదిపతి యాగి। అశురరిరాక్కదరై।
యిణ్డక్కులత్తై ఎడుత్తుక్కళైన్ద। ఇరుడీకేశ న్తనక్కు।
త్తొణ్డక్కులత్తిలుళ్ళీర్। వన్దడితొళు దాయిరనామశొల్లి।
ప్పణ్డైక్కులత్తై త్తవిర్తు। పల్లాణ్డు పల్లాయిరత్తాణ్డెన్మినే॥

టీక: అండక్కులత్తుక్కు=బ్రహ్మాండ సమూహమునకు, అధిపతియాకి=స్వామియై, అశురరిరాక్కదరై-అశుర=రాక్షసుల .యొక్క, ఇండక్కులత్తై=నీచకులమును, ఎడుత్తుక్కళైంద=వేరుతో త్రెంచిన, ఇరుడీకేశన్ తనక్కు=హృషీకేశునకు, తొండక్కులత్తిఉళ్ళీర్=దాసకులాంతర్భూతులైన మీరలు, వందు=వచ్చి, అడి=శ్రీ పాదములను, తొళుదు=ఆశ్రయించి, శొల్లి=చెప్పి, పండైక్కులత్తై= పూర్వకులమును, తవిర్న్దు=విడిచి, పల్లాండు-పల్లాయిరత్తాండెన్మినే=అనేక సంవత్సరములు నిత్యముగా నుండవలయునని మంగళాశాసనము చేయుడు.

తా: అనేక బ్రహ్మాండములకు నిర్వాహకుడై అసుర, రాక్షసులను సమూలముగ నశింపజేసిన హృషీకేశునకు దాస్యకులస్థులగు మీరేతెంచి వాని శ్రీ పాదములను సేవించి వాని సహస్ర నామానుసంధానము జేసి యహంకారాదులతో గూడిన పూర్వకులమును వదలి మంగళాశాసనము చేయుడు.

6. ఎన్దై తన్దై తన్దై తమ్మూత్తప్పన్ఏళ్ పడికాల్ తొడఙ్గి
వన్దు వళి వళియాళ్చ్యెయ్ కిన్డోమ్ తిరువోణ త్తిరువిళవిల్।
అన్దియమ్బోది లరియురు వాగి అరియై యళిత్తవనై।
ప్పన్దనై తీర ప్పల్లాణ్డు పల్లాయిరత్తా ణ్డెన్డు పాడుదుమే।

టీక: ఎన్దై తన్దై=నేనును నాతండ్రియు, తన్దై తన్దై తన్దై=అతని తండ్రి తాత ముత్తాతలును, తమ్మూత్తప్పన్=అతని తండ్రియు తాతయు, ఏళ్= ఏడు, పడిగాల్ తొడంగి=తరములు మొదలుకొని, వన్దు=వచ్చి, వళి వళి= పరంపరగా, ఆళ్చ్చెయ్ కిన్ఱోమ్=దాస్యము చేయుచున్నాము, తిరువోణత్తిరు విళయిల్=శ్రవణ తిరు నక్షత్ర ఉత్సవము నందు, అన్దియమ్ బోదిల్=సాయం సంధ్యాసమయమున, అరియురు వాగి=నృసింహరూపియై, అరియై= హిరణ్యాసురుని, అత్తవనై=సంహరించిన వానిని గూర్చి, పన్దనైతీర= ఆయాసము తీరునట్లు, ప్పల్లాండు=బహు సంవత్సరములు, పల్లాయి రత్తాండుఎన్ఱు=కాలతత్త్వ ముందు నంతవరకును నిత్యముగా నుండ వలెనని, పాడుదుమే=మంగళము పాడుదుము!

తా: తమ తండ్రి తాత ముత్తాత మొదలు ఏడు తరముల నుండి వరుసగా తగిన సమయములయందు మంగళాశాసనరూప దాస్యమును జేయు చున్నారము. శ్రవణ తిరు నక్షత్రోత్సవమునందు సాయంకాల మందు నరసింహావతార మొనర్చి హిరణ్యాసురుని వధించిన నృసింహస్వామి యొక్క బడలిక తీరునట్లు అనేక సంవత్సరములును, కాల తత్త్వముందు వరకును నిత్యముగా నుండవలయు నని మంగళా శాసనము చేసెదము. ఇదియే మనకు వృత్తి యనుచున్నారు.

7. తీయిల్పొలిగిన్ఱ శెఙ్జుడరాళితిగళ్ తిరుచ్చక్కరత్తిన్
కోయిల్పొఱియా లేయొత్తుణ్డునిన్ఱు! కుడికుడియాట్చెయ్ గిన్ఱోమ్!!
మాయప్పొరుపడై వాణనై! యాయిరంతోళుమ్ పొళికురిది!
పాయ శుళత్తియఆళి వల్లానుక్కు! పల్లాణ్డు కూఱుదుమే!!

టీక: తీయిల్=సూర్య చంద్రుల కన్నను, పొలిగిన్ఱ=మిక్కిలి ప్రకాశించుచున్న శెఙ్జుడర్=ఎఱ్ఱని కాంతితో, ఆళి=గుండ్రని, తిగళ్=ప్రకాశించు, తిరుచ్చక్క రత్తిన్=చక్రము యొక్క, కోయిల్=కోవెల, పొఱియాలే=చిహ్నముచే, ఒత్తుండు నిన్ఱు=చిహ్నితులమై, కుడి కుడి=మాసంతాన మంతయు, ఆట్చెయ్గిన్ఱోమ్=దాస్యము చేయుచున్నాము. మాయ=కృత్రిమ, పొరు=యుద్ధము చేయు, పడై=సేనగల, వాణనై=బాణుని యొక్క, ఆయిరం తోళుం=వేయి భుజముల నుండి, పొఱి=బయలుదేరి,

కురిది=నెత్తురు, పాయ=ప్రవహించునట్లు, శుళత్తియ ఆళి వల్లానుక్కు=చక్రముచే నఱికిన సమర్థునకు, ప్పల్లాండు కూఱుదుమే=మంగళా శాసనము చేయుచున్నాము.

తా: సూర్యచంద్రాగ్నుల, దిరస్కరించి, యెట్టి కాంతిచే ప్రకాశించు చక్రము వేంచేసి యుండు గుంద్రని చిహ్నములను భుజముల ధరించుకొని, మా వంశస్థు లందరు దాస్యము చేయుచు వచ్చుచున్నారము. కృత్రిమ యుద్ధము జేయు బాణాసురుని వేయి భుజముల నుండి రక్తము ప్రవహించునట్లు శ్రీసుదర్శనముచే ఛేదించిన సమర్థుడగు స్వామిని గూర్చి తిరుప్పల్లాండు పాడుచున్నాము.

8. నెయ్యిడై నల్లదోర్ శోఱుమ్। నియత ముమత్తాణి చ్చేవగముమ్।
కైయడైక్కాయుమ్ కళుత్తుక్కు ప్పూణొడు। కాదుక్కుక్కుణ్ణలముమ్।
మెయ్యిడ నల్లతోర్ శాన్దమున్దన్దు। ఎన్నై వెళ్ళుయిరాక్క వల్ల।
పైయుడై నాగప్పగై క్కొడియానుక్కు। ప్పల్లాణ్డు కూఱువనే॥

టీక: నెయ్యిడై=నేయిగల్గి, నల్లదోర్ శోఱుమ్=విలక్షణ రసము గల అన్నమును, నియతముమ్=ఎల్లప్పుడును, అత్తాణి=ఎడబాపులేని, శేవగముమ్=సేవయును, కై=చేతులకు, అడైక్కాయుమ్=విడియమును, కళుత్తుక్కు ప్పూణొడు=కంఠాభరణమును, కాదుక్కు కుండలముమ్=చెవులకు కుండలములను, మెయ్యిడ=శరీరమునకు, నల్లతోర్ శాన్దముం=సుగంధమైన చందనమును, తన్దు=ఇచ్చి, ఎన్నై=నన్ను, వెళ్ళుయిర్=శుద్ధ స్వభావునిగ, ఆక్కవల్ల=చేయ సమర్థుడగు, పైయుడై=విశాల ఫణములు గల, నాగ=సర్ప, ప్పగై=విరోధియగు గరుదుని, క్కొడియానుక్కు=ధ్వజముగ గలవానికి, ప్పల్లాండు=కూఱువనే=మంగళాశాసనము చేయుచున్నాను.

తా: సరి తూనికగల నేతితోడ మేలగు ప్రసాదమును, ఎడతెగని సేవయును, చేతి విడియమును, కంఠాభరణములును, దేహమునకు మేలైన చందనమును ఇచ్చి, క్షుద్రుడనగు దాసుని పరిశుద్ధస్వభావునిగ చేయువాడును, విప్పబడిన పడగలు గల సర్పమునకు విరోధియగు గరుత్మంతుని ధ్వజముగా గల స్వామికి మంగళాశాసనము చేయుచున్నాము.

9. ఉడుత్తుక్కళైన్ద నిన్ పీదగవాడై యుడుత్తు కలన్ద దుణ్డు।
తొడుత్త తుళాయ్ మలర్ శూడిక్కళైన్దన శూడు మిత్తొణ్డర్ గళోమ్।
విడుత్త దిశై క్కరుమంత్తిరుత్తి త్తిరువోణత్తిరువిళవిల్।
పడుత్త పై న్నాగణై ప్పళ్ళికొణ్డానుక్కు ప్పల్లాణ్డు కూఱుదుమే॥

టీక: ఉడుత్తు=ధరించి, క్కళైన్ద=విడిచిన, నిన్=నీయొక్క, పీదగవాడై= పీతాంబరమును, ఉడుత్తు=ధరించి, క్కలత్తదు=తినగా మిగిలిన శేషమును, ఉణ్డు=తినియు, తొడుత్త=గ్రుచ్చిన, తుళాయ్మలర్=తులసీపుష్పములను, శూడిక్కళైన్దన=ధరించి విడిచిన మాలికల, శూడుమ్=ధరించునట్టి, ఇత్తొండర్ గళోం=ఇట్టిదాసులగు మేము, విడుత్త=ఆజ్ఞాపించిన, దిశై=దిక్కుల, క్కరుమమ్= పనులను, త్తిరుత్తి=చక్కగచేసి, త్తిరువోణ త్తిరువిళవిల్=తిరునక్షత్రమహోత్స వము నందు, పడుత్త=శయనింపబడి, పై=సంతసించు, న్నాగణై=శేషశయ్యపై, ప్పళ్ళికొండానుక్కు=శయనించిన స్వామికి, ప్పల్లాణ్డు కూఱుదుమే= మంగళాశాసనము చేయుచున్నాము.

తా: స్వామి ధరించి విడిచిన పీతాంబరమును ధరించి, ఆరగించి శేషించిన ప్రసాదమును స్వీకరించి, అలంకరించి త్యజించిన తులసీ పుష్పమాలికల ధరించు నట్టి దాసులమును, స్వామి ఆనతిచ్చిన దిశల కైంకర్య మొనర్చి, శ్రవణ నక్షత్రోత్సవము నందు, విప్పబడిన పడగలు గల యాదిశేషునిపై శయనించి యుండు మనోజ్ఞతకు దృష్టి దోషము కల్గకుండునట్లు అనన్యప్రయోజనుల గూడి మంగళాశాసన మొనర్చెదము.

10. ఎన్నాళ్ ఎమ్బెరుమాన్। ఉన్దన క్కడియోమెన్ఱెళుత్తుప్పట్ట।
అన్నాళే యడియోజ్ఞళడిక్కుడిల్ వీడు పెత్తుయ్ న్దదుకాణ్।
శెన్నాళ్ తోత్తి త్తిరుమదురైయుళ్। శిలైగునిన్తుఐన్ద లైయ
పై న్నాగత్తలైప్పాయ్న్దవనే। యున్నై ప్పల్లాణ్డు కూఱుదుమే॥

టీక: ఎంబెరుమాన్=స్వామియైననాడా, ఉన్దనక్కు=దేవర వారికి, అడియోమ్ ఎన్ఱు=దాసులము అని, ఎళుత్తుప్పట్ట=ప్రణవమునజేరిన, ఎన్నాళ్=ఏదినమో, అన్నాళే=ఆదినమే, అడియోజ్ఞళ్=దాసులమగు మేమును, అడిక్కుడిల్=మా పుత్రపౌత్రాదులును, వీడు పెత్తు=విడుచునట్లు లభించి, ఉయ్న్దదుకాణ్=

ఉజ్జీవించితిమి సుమా! శెన్నాళ్=రోహిణీ నక్షత్ర మందు తోత్తి=అవతరించి, త్తిరుమదురైయుళ్=శ్రీమధురయందు, శిలైగునిన్దు=వింటిని ఖండించి, ఐన్దలైయ=ఐదుతలల, పై=పడగలు గల, న్నాగత్తలై=కాళియుని తలపై, పాయ్న్దవనే=దుమికినవాడా!, ఉన్నై=దేవరవారికి, ప్పల్లాణ్డు కూఱుదుమే= మంగళాశాసనము చేయుచున్నాము.

తా: మాకు స్వామియైనవాడా! దేవరవారికి శేషభూతులము అను అర్థము గల ప్రణవార్థము లభించిన దినమే దాసభూతుల మగు మేమును, మా పుత్ర పౌత్రాదులును, అహంకారమును తత్కారణములగు నైశ్వర్యాదులను విడుచునట్లు లభించి ఉజ్జీవింప గల్గితిమి. మనోజ్ఞమగు రోహిణీనక్షత్రమున అవతరించి యుత్తరమధుర యందు కంసుని వింటిని ఖండించి, అయిదు తలలు గల కాళియుని యొక్క శిరస్సునందు దుమికిన వాడా! నిన్ను గూర్చి మంగళాశాసనము చేయుచున్నాము.

11. అల్వళ క్కొన్ఱుమిల్లా। వణికోట్టియర్ కోన్ అభిమాన తుఙ్గన్।
శెల్వనై ప్పోల త్తిరుమాలే। నాను మునక్కుప్పళ వడియేన్।
నల్వగైయాల్ నమో నారాయణా యెన్ఱు। నామం పలపరవి।
పల్వగై యాలుం పవిత్తిరనే। యున్నై ప్పల్లాణ్డు కూఱువనే॥

టీక: తిరుమాలే=శ్రియఃపతీ, అల్వళక్కు=దేహమే ఆత్మయను దుర్వివాదములు, ఒన్ఱుమిల్లా=ఒకటియు లేనివారై, అణి=ఆభరణమైన, కోట్టియర్కోన్= తిరుక్కోట్యూరు వాసులకు స్వామియగు, అభిమానతుంగన్=శ్రీ వైష్ణవస్వాభిమానముచే నున్నతుడగు, శెల్వనైప్పోల=శెల్వనంబివలె, నానుమ్= నేనును, ఉనక్కు=నీకు, పళవడి యేన్=అనాది దాసుడను, నల్వగైయాల్= ఉపాయోపేయ విధముచే, నమోనారాయణాయెన్ఱు=తిరుఅష్టాక్షరిని అనుసంధించి, పల్వగైయాలుం=సర్వ ప్రకారములచేతను, పవిత్తిరనే=పావనుడా, నామంపల=మీ సహస్రనామములను, పరవి=అనుసంధించి, ఉన్నై=నిన్ను గూర్చి, పల్లాండు కూఱువనే=మంగళాశాసనము చేయుచున్నాను.

తా: శ్రియఃపతీ! దేహమం దాత్మబుద్ధి మొదలగు వివాదములు లేని తిరుక్కోట్యూరికి నిర్వాహకులగు శెల్వనంబి యను వారివలె దాసుడను నీకు అనాది కాలశేషభూతు డగుటచే విలక్షణ ప్రకారముగా తిరుపష్టాక్షరీ

మంత్రము మొదలగు తిరునామముల ననుసంధించి యహంకార, మమకారాది సకల విధి దోషములను బోగొట్టిన పరిశుద్ధుడవును, సౌందర్యాది గుణయుక్తుడవు నగు నిన్ను మంగళాశాసనము చేయుచున్నాను.

12. పల్లాణ్డెన్ఱు పవిత్తిరనై। ప్పరమేట్టియై శార్ జ్ఞమెన్నుమ్।
విల్లాణ్డాన్ఱన్నై। విల్లిపుత్తూర్ విట్టుశిత్తన్ విరుమ్బియశొల్।
నల్లాణ్డెన్ఱు నవిన్ఱురైప్పార్। నమో నారాయణాయ వెన్ఱు।
పల్లాణ్డుమ్ పరమాత్మనై। శూళ్ న్దిరున్దేత్తువర్ పల్లాణ్డే॥

టీక: పవిత్తిరనై=పరమపావనుని, ప్పరమేట్టియై=పరమపదమందుండు వానిని, శార్ జ్ఞమెన్నుమ్=శ్రీశార్ జ్ఞము అను, విల్లాణ్డాన్ఱన్నై=తనయధీనమొనర్చుకొన్న వానిని, విల్లిపుత్తూరు=శ్రీవిల్లిపుత్తూరున నవతరించిన, విట్టుశిత్తన్= పెరియాళ్వార్లు, పల్లాణ్డెన్ఱు=మంగళము కల్గవలెనని, విరుమ్బియ శొల్= ఆదరించిన ఈ పాశురములను, నల్లాణ్డెన్ఱు=పఠింప మంచికాలమని, నవిన్ఱురైప్పార్=ఎడతెగక అనుసంధించు వారు, నమోనారాయణాయ ఎన్ఱు= నమోనారాయణాయ అనుచు (అనుసంధించి) పల్లాణ్డుం=బహుకాలమును, పరమాత్మనై=చిదచిత్తుల శరీరముగ గలవానికి, శూళ్న్దిరున్దు=చుట్టి యుండి, ఏత్తువర్ పల్లాణ్డే=మంగళము పాడగల్గుదుము.

తా: పరిశుద్ధుడును, పరమపద నివాసియు శ్రీ శార్ జ్ఞమను వింటిని అధీనమున నుంచుకొన్న స్వామికి శుభము గల్గవలయునని శ్రీవిల్లిపుత్తూరు పెరియాళ్వార్లు, వేదమును ద్రావిడ రూపముగా సాదించిన ఈ పాశురముల ననుసంధింప మంచి సమయమని ఎల్లప్పుడు ననుసంధించు వారు నమో నారాయణాయ అని శాశ్వతముగా చేతనాచేతన శరీరియగు వానిని, సమీపించి యుండి, మంగళాశాసనము చేయుదురు.

తిరుప్పల్లాణ్డు సమాప్తము

పెరియాళ్వార్ తిరువడిగళే శరణమ్

# తిరుప్పళ్ళియెళుచ్చి

*తిరుమలై యాండాన్ సాధించిన తనియన్‌లు:*

తమేవ మత్వా పరవాసుదేవం రఙ్గేశయం రాజవదర్హణీయమ్।
ప్రాబోధకీం యో కృతసూక్తిమాలాం భక్తాఙ్ఘ్రిరేణుం భగవన్తమీడే॥

టీక: రాజ వదర్హణీయం=రాజువలె పూజ్యుడగు, రంగేశయం=శ్రీరంగనాథుని, తం=శ్రుతిప్రసిద్ధుడగు, పరవాసుదేవం=పరమపద వాసుదేవుని, ఏవ=వలెనే, మత్వా=తలచి, ప్రాబోధకీం=పరున్నవారిని లేపునట్టి, సూక్తిమాలాం=వాఙ్మాలిక, యః=ఎవనిచే, కృత=చేయబడెనో, భగవన్తం=(తదీయశేషత్వాది) జ్ఞాన సంపద గల, భక్తాంఘ్రి రేణుం=భక్తుల పాదధూళి యను పేరు గల తొండరడిప్పొడి యాళ్వార్లను, ఈడే=త్రికరణముల నమస్కరించు చున్నాను.

తా: శ్రీరంగనాథుల యందు కేవల విగ్రహభావన చేయక సాక్షాత్తుగా పరమపదనాథుడే యని భావించి మేల్కొలుపు (తిరుప్పళ్ళి యెళుచ్చి) యను దివ్య ప్రబన్ధమును ఆనతిచ్చిన తొండరడిప్పొడి యాళ్వార్లను త్రికరణ శుద్ధిగ స్తుతించు చున్నాను.

బి. మణ్డఙ్గుడి యెన్బర్। మామఱై యోర్ మన్నియశీర్।
తొణ్డరడిప్పొడి। తొన్న గరమ్ వణ్డు।
తిణర్త్తవయల్। తెన్న రఙ్గత్తమ్మానై। ప్పళ్ళి
యుణర్త్తుమ్పిరాన్ ఉదిత్తవూర్॥

టీక: వణ్డు=తుమ్మెదలచేత, తిణర్త=దట్టమై, వయల్=పొలములు గల్గి, తెన్=దక్షిణదిక్కున గల, అరంగత్తమ్మానై=శ్రీరంగమునకు నిర్వాహకుని, పళ్ళి=శయ్య నుండి, ఉణర్త్తుం=మేల్కొలిపిన, పిరాన్=ఉపకారకులగు, తొణ్డరడిప్పొడి=తొండరడిప్పొడియాళ్వార్లు, ఉదిత్తవూర్=అవతరించిన దివ్యదేశము, తొల్ నగరం=ప్రాచీన నగరమగు, మణ్డఙ్గుడి=మండంగుడియను, మన్నియశీర్=స్థిరమగు మంచిగుణములు గల, మామఱైయోర్=బ్రాహ్మణ శ్రేష్ఠులు, ఎన్బర్ అని చెప్పుదురు.

తా: శ్రీ రంగనాథుని తిరుప్పళ్ళి యెళుచ్చి ప్రబన్ధముచే మేలుకొలిపిన శ్రీ తొండరడిప్పొడియాళ్వార్ల అవతారస్థలమును మండంగుడి యని బ్రాహ్మణోత్తములు పఠింతురు.

1. కదిరవ కుణదిశై। చ్చిగరమ్ వన్దణైన్దాన్।
కనయిరు ళగన్దదు। కాలై య మ్పొళుదాయ్।
మదువిరి న్దొళిగిన। మామల రెల్లామ్।
వానవ రరశర్గళ్। వన్దు వన్దీణ్డి।
ఎదిర్ దిశై నిఱైన్దనర్। ఇవరొడు మ్బుగున్ద।
ఇరుఙ్గళి ఱీట్టముమ్। పిడియొడు మురశుమ్।
అదిర్ తలిలలై కడల్। పోన్ఱుళ దెఙ్గుమ్।
అరఙ్గత్తమ్మా। పళ్ళియెళున్దరుళాయే॥

టీక: కదిరవన్=సూర్యుడు, కుణ దిశై=తూర్పు దిక్కున, చ్చిగరమ్=ఉదయగిరి యందు, వన్దుఅణైన్దాన్=వచ్చిచేరియున్నాడు. కనయిరుళ్=ఘనమగు చీకటి, అగన్దదు=నశించినది. అం=చక్కనగు, కాలై=ఉదయకాలము, పొళుదాయ్=రాగా, మామలర్ఎల్లాం=గొప్పపుష్పములు అన్నియు, విరిన్దు=వికసించి, మదు=తేనె, ఒళిగిన=ప్రవహించు చున్నవి, వానవర్=దేవతలును, అరశర్గళ్=రాజులును, వన్దువన్దు ఈణ్డి=వచ్చివచ్చి గుంపుగ, ఎదిర్దిశై=దక్షిణ దిక్కున, నిఱైన్దనర్=నిండియున్నారు, ఇవరొడుం పుగున్ద=వీరలతో ప్రవేశించిన, ఇరుంకళిర్=గొప్ప మగ ఏనుగుల, పిడియొడు=ఆడు ఏనుగుల, ఈట్టముమ్=గుంపును, మురశుమ్=భేరివాద్యమును, అదిర్తలిల్=శబ్దించునపుడు, ఎంగుమ్=అన్ని దిక్కులను, అలై=అలలు గల, కడల్పోన్ఱుళదు=సముద్రఘోష వలె నుండెను. అరంగత్తమ్మా=శ్రీ రంగనాథా, పళ్ళి యెళుందు=పడుకనుంచి లేచి, అరుళాయే=కృప చేయుమా!

తా: శ్రీ రంగనాథా! తూర్పున సూర్యుడు ఉదయించెను. దట్టమగు చీకటి పోయినది. భగవదారాధన కనుకూల మగు మంచి యుదయవేళలో పూవులు పూచి, తేనె స్రవించు చున్నది. దేవతలును, రాజులును గుంపులుగ తమ తమ వాహనములగు ఏనుగుల యొక్కయు, వాద్యముల యొక్కయు ధ్వనులు అంతటను సముద్రము వలె, ఘోషింప సేవార్థులై

వచ్చి ఎదురుగ నిండియున్నారు. కావున దేవరవారు మేల్కొంచి వారలకు సేవ సాదించి కైంకర్యమును అంగీకరింప వలయును.

2. కొళుఙ్గొడి ముల్లైయిన్। కొళుమల రణవి।
కూర్న్దదు కుణదిశై। మారుద మిదువో।
ఎళున్దన మలరణై। ప్పళ్ళికొ ళ్ళన్నమ్।
ఈ న్పని నసైన్ద। దమిరుఙ్శిఱగుదఱి।
విళుఙ్గియముదలైయి। పిలమ్బురై పేళ్వాయ్।
వెళ్ళెయిఱుఱవదన్। విడత్తిను క్కనుఙ్గి।
అళుఙ్గియ ఆనైయిన్। అరున్దుయర్ కెడుత్త।
అరఙ్గత్తమ్మా। పళ్ళి యెళున్దరుళాయే.

టీక: కుణదిశై మారుతమ్ ఇదువో=తూర్పు దిక్కుగ వీచు గాలి ఇదిగో, కొళుంకొడి= చక్కని తీగెలు గల, ముల్లైయిన్=మొల్లలయొక్క, కొళుమలర్=పుష్పించిన మంచి వాసనను, అణవి=గ్రహించి, కూర్న్దను=వీచుచున్నది, మలరణై=పూల పడుక యందు, ప్పళ్ళికొళ్=నిద్రించు, అన్నమ్=హంస జంటలు, ఈన్= వర్షించు, పనినసైన్ద=మంచుచే తడసిన, తం=తమ యొక్క, ఇరుం=చక్కని, శిఱగు=రెక్కలను, ఉదఱి=విదిలించుకొని, ఎళున్దన=నిద్రలేచినవి, విళుంగియ= మేలు కొనిన, ముదలైయిన్=మొసలి యొక్క, పిలంబురై=బిలద్వారమునకు తగిన, పేళ్వాయ్=పెద్ద నోటనుండు, వెళ్ళెయిఱు=తెల్లని కోరపండ్లచే, అదన్=నొక్కిన, విడత్తి నుక్కు=ఆ మొసలి యొక్క, అనుఙ్గి=పంటి విషయమునకు మిక్కిలిగా, అళుంగియ=బాధ పడిన, ఆనైయిన్=గజేంద్రుని యొక్క, అరుమ్ తుయర్ కెడుత్త=గొప్ప దుఃఖమును పోగొట్టిన, అరంగత్తమ్మా=శ్రీ రంగనాథా, పళ్ళి యెళుందు=పడుక నుంచి లేచి, అరుళాయే=కృప చేయుమా!

తా: శ్రీరంగధామా! మొల్లల దివ్యపరిమళముతో, ఉదయపు తూర్పుగాలి వీచు చున్నది. తామర పుష్పముల యందు నిద్రించు హంస మిథునములు, ఱెక్కలలోని మంచును విదిలించుకొనుచు నిద్రలేచినవి. మొసలి యొక్క బిలము వంటి నోట తగిలి శ్రమ పడుచున్న గజేంద్రుని యొక్క మహా దుఃఖమును పోగొట్టిన స్వామీ! మేల్కొనుమా!

3. శుడరొళి పరన్దన। శూళ్ తిశై యెల్లామ్।
తున్నియ తారకై। మిన్నొళి శురుఙ్గి।
ప్పడరొళి పశుత్తనన్। పని మదిఇవనో।
పాయిరుళ గన్ద్రిదు। పై మ్బొళిల్కముగిన్।
మడలిడై క్కీఱి। వణ్బాళై గళ్ నాఱ।
వైకఱైకూర్న్దదు। మారుద మిదువో।
అడలొళి తిగళ్దరు। తిగిరి యన్దడక్కై।
అరఙ్గత్తమ్మా। పళ్ళియెళున్దరుళాయే॥

టీక: శూళ్తిశైయెల్లామ్=చుట్టుకొన్న దిక్కు లంతయు, శుడరొళి=సూర్యుని కిరణములు, పరన్దన=వ్యాపించినవి, తున్నియ=దట్టమగు, తారకై=నక్షత్రముల, మిన్నొళి=అధిక తేజము, శురుఙ్గి=తగ్గినది, పడరొళి=మిక్కిలి ప్రకాశముగల, పనిమది ఇవనో=చల్లని చంద్రుడును, పశుత్తనన్=ప్రకాశహీను డాయెను, పా=వ్యాపించిన, ఇరుళ్=అంధకారము, అకన్ద్రిదు=విడిచి పోయినది, వైకఱై= ఉదయపు, మారుదం ఇదువో=గాలి ఇదిగో, పైమ్=పచ్చగ నుండు, పొళిల్= తోటలలోని, కముగిన్=పోకచెట్ల యొక్క, మడలి డైక్కీఱి=మట్టలు వీడి, వణ్=వికసించుటచే, పాళైకళ్=చక్కని పాళెలు, నాఱ=పరిమళింప, కూర్న్దదు=వీచెను, అడల్=బలిష్ఠమగు, ఒళి తిగళ్ తరు=తేజస్సు ప్రకాశించెడు, తిగిరి అం తడం కై=చక్రమును అందమగు విశాలమగు చేతియందు గల, అరంగత్తమ్మా=శ్రీ రంగనాథా!, పళ్ళి యెళుందు=పడుకనుండి లేచి, అరుళాయే=కృప చేయుమా!

తా: శ్రీరంగధామా! సూర్యప్రకాశము అంతటను వ్యాపించినది. నక్షత్ర ప్రకాశము సంకుచితమై చంద్రుని వెలుగును తగ్గినది; చీకటి పోయినది. తోపులలో పోకచెట్లలోని మొగ్గలు వికసింపగా, ఆ వాసనతోగూడి ఉదయపుగాలి వీచుచున్నది. అత్యంతప్రకాశక మగు సుదర్శనమును ధరించుటకు తగిన విశాలహస్తము గల స్వామీ! మేల్కొనవలయును.

4. మేట్టిళ మేదిగళ్। తళైవిడు మాయర్ గళ్।
వేయ్ఙ్గుళలో శైయుమ్। విడై మణి క్కురలుమ్।

ఈట్టియ ఇశైదిశై। పరన్దన వయలుళ్।
ఇరిన్దన శురుమ్బినమ్। ఇలఙ్గైయర్ కులత్తై।
వాట్టియ వరి శిలై। వానవ రేఱే।
మా ముని వేళ్వియై క్కాత్తు। అవపిరదమ్।
ఆట్టియ అడు తిఱల। యోత్తి యెమ్మరశే।
అరఙ్గత్తమ్మా పళ్ళి యెళున్దరుళాయే॥

టీక: మేట్టిళ=పొడవు, పసితనము గల, మేదిగళ్=ఎనుములను, తళైవిడుం=మేపుటకు విడుచునట్టి, ఆయర్ గళ్=గొల్లల, వేయ్ఙ్గుళలోశైయుమ్=వెదురు పిల్లనగ్రోవి ధ్వనియు, విడై=ఎద్దుల మెడల, మణిక్కురలుమ్=గంటల ధ్వనియు, ఈట్టియ ఇశై=చేరి శబ్దమై, దిశై=దిక్కుల, పరన్దన=వ్యాపించెను, వయలుళ్= మళ్ళలోగల, శురుమ్బినమ్=తుమ్మెదలు, ఇరిన్దన=చెదరి పోయినవి. ఇలంగైయర్కులత్తై=లంకాధిపతి వంశమును, వాట్టియ=చంపిన, వరి= చూడతగిన, శిలై=విల్లు కలవాడై, వానవర్ ఏఱే=బ్రహ్మాది దేవతలకు నియామకుడై, మాముని=గొప్పముని (విశ్వామిత్రుని) వేళ్వియై=యాగమును, క్కాత్తు=కాపాడి, అవపిరదమ్ ఆట్టియ=అవభృధ స్నానము చేయించిన, అడుతిఱల్=విరోధుల నశింపజేయు బలముగల, అయోత్తి ఎమ్మరశే= అయోధ్యను ఏలు నట్టి మాకు రక్షకుడా, అరంగత్తమ్మా శ్రీరంగనాథా!, పళ్ళి యెళుందు=పడుక నుండి లేచి, అరుళాయే=కటాక్షింపవలయును.

తా: ఉన్నతములైన పసివియు నైన యెనుములను మేయుటకు విడుచు నట్టి గొల్లవాండ్రుచేయు వేణునాదమును వృషభముల కంఠములలోని గంటల ధ్వనులును అన్ని దిశలను వ్యాపించెను. మధుపానము చేయు తుమ్మెదలు చెదరి పోయినవి. సజ్జనబాధక మగు రావణసంతతిని నశింప చేసిన వాడును, దర్శనీయమగు వింటిని ధరించిన వాడును, బ్రహ్మాది దేవగణముల నియమించు వాడును, విశ్వామిత్ర యాగసంరక్షణ మొనర్చి అవభృధ స్నానము చేయించిన వాడును అగు, శత్రు నిరసనమున మిక్కిలి బలముగల అయోధ్యాపతీ! శ్రీరంగశాయీ! శయ్యనుండి లేచి కటాక్షింపుమా!

5. పులమ్బిన పుట్కళుమ్। పూమ్బొళిల్ కళిన్వాయ్।
పోయిత్తు క్కఙ్గుల్। పుగున్దదు పులరి।

కలన్దదు కుణదిశై। కనై కడలరవమ్।
కళి వణ్డుమిళత్తియ। కలమ్బగన్ పునైన్ద।
అలజ్గల న్దొడైయల్ కొణ్డు। అడియిణై పణివాన్।
అమరర్ గళ్ పుగున్దనర్। ఆదలిలమ్మా।
ఇలజ్గైయర్ కోన్। వళి పాడుశెయ్ కోయిల్।
ఎమ్బెరుమాన్। పళ్ళి యెళున్దరుళాయే॥

టీక: పూమ్=పూచి యుండు, పొళిల్ కళిన్=వాయ్ తోటలలో నుండు, పుట్కళుం= పక్షులు, పులంబిన=అరచుచున్నవి; క్కంగుళ్=రాత్రి, పోయిత్తు=పోయినది, పులరి=ఉషః కాలము, పుగున్దదు=ప్రవేశించినది, కుణదిశై=తూర్పు దిక్కున, కనై=శబ్దించు, కడలరవం=సముద్ర ఘోష, కలన్దదు=వ్యాపించినది, కళి=మదించిన, వణ్డు=తుమ్మెదలు, మిళత్తియ=ఝుంకారము చేయుచున్నవి, కలమ్బగన్=నానావిధపుష్పములతో, అం=అందమగు, అలంగల్=కదలు చుండెడి, తొడైయల్ కొణ్డు=మాలికలు గొని, అడియిణై పణివాన్= పాదద్వయమున సమర్పించుటకు, అమరర్ గళ్=దేవతలు, పుగున్దనర్=ప్రవేశించిరి. ఆదలిల్=కనుక, అమ్మా=సర్వస్వామీ, ఇలంగైయర్ కోన్=లంకాధిపతియగు విభీషణులు, వళిపాడుశెయ్=దాసవృత్తి చేయు, కోయిల్=శ్రీ రంగముననుండు, ఎంబెరుమాన్=నన్నేలిన స్వామీ!, పళ్ళి యెళున్దు=పడుక నుండి లేచి, అరుళాయే=కృప చేయుమా!

తా: ఓ! సర్వస్వామీ! శ్రీవిభీషణుని కైంకర్యము నంగీకరించుచు శ్రీరంగమున వసించుచున్న స్వామీ! పూదోటలోని పక్షులు మేల్కాంచి శబ్దించు చున్నవి. రాత్రి గడచినది. ఆరాధనసమయ మైనది. సముద్రుని ఘోష అంతట వ్యాపించినది. తుమ్మెదలు ఝుంకార మొనర్చుచున్నవి. అనేక విధములగు పుష్పమాలికలను మీ పాదారవిందములలో సమర్పించుట కొరకు దేవతలు వచ్చి నిలచియున్నారు. కనుక కరుణించి మేల్కాంచ వలయును.

6. ఇరవియర్ మణినెడు। న్తే రొడు మివరో।
ఇఱైయవర్ పదినొరు। విడైయరు మివరో।
మరు వియ మయిలిన। నఱుముగ నివనో।

మరుదరుమ్ వశుక్కళుమ్। వన్దు వన్దీణ్డి।
పురవియో డాడలుమ్। పాడలుమ్ తేరుమ్।
కుమరతణ్డమ్ పుగున్దు। ఈణ్డియ వెళ్ళమ్।
అరువరై యణైయ। నిన్ కోయిల్ మున్నివరో।
అరఙ్గత్తమ్మా। పళ్ళి యెళున్దరుళాయే।

టీక: మణి=విలక్షణమై, నెడుం=గొప్పదగు, తేరొడుమ్=రథము కల్గిన, ఇరవియర్ ఇవరో=ద్వాదశాదిత్యు లిరుగో, ఇఱైయవర్=నిర్వాహకులగు, పదినొరువిడై యరుమ్ ఇవరో=ఏకాదశ రుద్రులును ఇరుగో, మరువియ=విడువని, మయలినన్=మరుత్తులును, వశుక్కళుమ్=వశువులును, వన్దు వన్దు=వచ్చి వచ్చి, ఈణ్డి=గుమిగూడి, పురవియోడు=గుర్రములతోను, తేరుమ్= రథములతోను, పాడలుమ్=పాటలును, ఆడలుమ్=ఆటలునై, కుమర తణ్డం పుగున్దు=కుమారస్వామితో కూడ పచ్చి, ఈణ్డియ వెళ్ళమ్=దట్టమగు సేనా సమూహము, అరువరై=గొప్ప మేరు పర్వతమునకు, అణైయ= సమానమగు, నిన్=నీ యొక్క, కోయిల్=కోయిల, మున్ ఇవరో= ముందున్న దిదిగో, అరంగత్తమ్మా=శ్రీ రంగనాథా, పళ్ళియె ళుందు=పదుక నుండి లేచి, అరుళాయే=కృప చేయుమా!

తా: శ్రీ రంగధామా! గొప్ప రథములు గల ద్వాదశాదిత్యులును, ఏకాదశ రుద్రులును, నెమలి వాహను డగు సుబ్రహ్మణ్యుదును, అష్టవసువులును, వారి వారి రథములు గుఱ్ఱములు మొదలగు వాహనములతో గాన, నాట్యము లతో సుబ్రహ్మణ్యసమేతముగ వచ్చిన సేనా సమూహము మహామేరు సదృశమగు కోవెల ఎదుట దేవర వారి కటాక్ష వీక్షణమునకై నిలుచున్నది. వీరి ననుగ్రహించుటకై కృప చేసి మేల్కొనుమా!

7. అన్ద రత్త మరర్ గళ్। కూట్టఙ్గళివైయో।
అరున్దవ మునివరుమ్। మరుదరు మివరో।
ఇన్దిర నానైయుమ్। తానుమ్ వన్దివనో।
ఎమ్బెరుమాన్। ఉన్ కోయిలిన్ వాశల్।
శున్దరర్ నెరు క్కవిచ్చాదరర్ నూక్క।
ఇయక్కరుమ్ మయఙ్గినర్। తిరువడి త్తొళువాన్।

అన్దరమ్ పారిడమిల్లై మత్తిదువో।
అరఙ్గత్తమ్మా। పళ్ళి యెళున్దరుళాయే॥

టీక: ఎంబెరుమాన్=మాస్వామియగు, ఉన్ కోయిలిన్ వాశల్=నీ గోపురపువాకిట, ఇన్దిరన్=ఇంద్రుడు, తానుమ్=తానును, ఆనైయన్=ఐరావతముతో, వన్దు ఇవనో=వచ్చియున్నాడు, అన్దరత్త మరర్ గళ్=అండాంతర్వర్తులగు దేవతలును, కూట్టంగళ్ ఇవైయో=వీరల పరివారమును, అరుం=దుర్లభమగు, తవ=తపస్సు గల, మునివరుం=సనకాది మహర్షులును, మరుదరుం ఇవరో=మరుద్గణములును ఇరుగో, శున్దరర్=గంధర్వులును, నెరుక్క=క్రిక్కిరిసి యుండగా, విచ్చాదరర్=విద్యాధరులును, నూక్క=త్రోయగా, ఇయక్కరుమ్=యక్షులు, తిరువడిత్తొళువాన్=పాదములను సేవించుటకు, మయంగినర్=మోహించి యున్నారు. ఇదువో=ఇదిగో! అన్దరం=ఆకాశమును, పార్=భూమియు, మత్తు=ఇతరమును, ఇడమిల్లై=క్రిక్కిరిసి యున్నారు. అరంగత్తమ్మా= శ్రీరంగధామా! పళ్ళి యెళుందు అరుళాయే=పడుక నుంచి లేచి కృప చేయుమా!

తా: మాయేలిక యగు శ్రీరంగనాథా! దేవరవారిసన్నిధి ద్వారమున ఐరావతముతో దేవేంద్రుడును, సకలదేవతలును గొప్పతపోనిష్ఠులగు సనకాదిమహర్షులును, మరుద్గణములును, గంధర్వులును, విద్యాధరులును యక్షులును క్రిక్కిరిసి త్రోసి కొనుచు శ్రీ పాదార విందములను సేవించుటకై వ్యామోహము చెంది భూమ్యాకాశములు తెలియనట్లు నిండియున్నారు. కావున శయ్య నుండి మేల్కొని కటాక్షింప వలయును.

8. వమ్బువిళ్ వానవర్। వాయుఱై వళఙ్గ।
మా నిదికపిలై। యొణ్ కణ్ణాడిముదలా।
ఎమ్బెరుమాన్। పడిమైక్కలమ్ కాణ్డఱ్కు।
ఏఱ్పన వాయిన కొణ్డు నల్మునివర్।
తుమ్బురు నారదర్ పుగున్దన రివరో।
తోన్ఱిన నిరవియుం తులంగొళి పరప్పి।
అమ్బర తలత్తు నిన్ఱు అగల్ గిన్ఱ దిరుళ్ పోయ్।
అరఙ్గత్తమ్మా। పళ్ళి యెళున్దరుళాయే॥

టీక: పళజ్గ=సమర్పించుటకు,పంబ విళ్=సువాసన గల, వాయుత్తై=గరికలును, మా=శ్లాఘ్యమగు, నిది=నిధులును, వానవర్=స్వర్గలోకస్థులును, కపిలై= కామధేనువును, ఒణ్=ప్రకాశించు, కణ్ణాడి ముదలా=నిలువుటద్దము మొదలైనవి. ఎంబెరుమాన్=సర్వస్వామి యగు మీరు, కాణ్డర్కు= కటాక్షించుటకు, ఏఱ్ఱన వాయిన=తగినట్టిదిగా నుండు, పడి మైక్కలం= ఉపకరణము లన్నియు, కొణ్డు=తెచ్చి, నల్ మునివర్=అనన్య ప్రయోజనులగు ఋషులును, తుంబురు నారదర్=తుంబురు నారదులును, పురున్దనర్=వచ్చి నిలచి యున్నారు, ఇవరో=వీరలుగాక, ఇరవియుం=సూర్యుడును, తులంగు ఒళిపరప్పి=తన అధిక తేజస్సును వ్యాపింప చేయుచు, తోన్టినన్= అగపడుచున్నాడు, ఇరుళ్=చీకటి, అంబర తలత్తునిన్ఱు=ఆకాశము నుండి, అగల్ గిన్ఱదు=నిశ్శేషముగా, పోయ్=పోయినది, అరంగత్తమ్మా=శ్రీ రంగనాథా!, పళ్ళి యెళుందు=పడుకనుండి లేచి, అరుళాయే=కటాక్షించుమా!

తా: శ్రీరంగనాథా! మీకు సమర్పించుటకై పరిమళములు గల గరికయు మేలైన నిధులును గైకొని దేవతలును, కపిలధేనువును, అద్దము మొ॥ సాధనము లన్నియు సిద్ధపరచుకొని మహర్షులును, మంగళార్థము గానము చేయుటకు తుంబురు, నారదులును వచ్చి వేచియున్నారు. వీరలు గాక సూర్యుడు తన అధికతేజముతో నుదయించెను. అంధకార మంతయు నిశ్శేషముగా పోయినది. దేవరవారు నిదుర మేల్కొని అజ్ఞానమను చీకటి పోవునట్లు కటాక్షింపవలయును.

9. ఏదమిల్ తణ్ణుమైయొ। యెక్కమ్ మత్తళి।
యాళ్ కుళల్ ముళు వమోడు। ఇశై దిశై కెళుమి।
గీదజ్గళ్ పాడినర్। కిన్నరర్ గరుడర్ గళ్।
కన్దరువరవర్। కఙ్గులుళ్ ఎల్లామ్।
మాతవర్ వానవర్। శారణ రియక్కర్।
శిత్తరుమ్ మయజ్గినర్। తిరువడి త్తొళువాన్।
ఆదలి లవర్కు। నాళో లక్కమరుళ।
అరజ్గత్తమ్మా। పళ్ళి యెళున్దరుళాయే॥

టీక: ఏదమిల్=నిర్దోషమగు, తణ్ణుమై=మృదంగమును, ఎక్కం=ఒక తంత్రి గల వాద్యమును, మత్తళి=మద్దెలయును, యాళ్=వీణయు, కుళల్=పిల్లన గ్రోవియు, ముళువమోదు=వీని ధ్వనితో, ఇశై=స్వరముతో, దిశై=దిక్కుల యందు, కెళుమి=పాడ తగిన, గీదంగళ్=కీర్తనలు, పాడినర్=పాడుటకు, కిన్నరర్=కిన్నరులును, గరుడర్గళ్=గరుడులును, కన్దరువర్= గంధర్వులును, అవర్=తక్కినవారును, కంగులుల్ఎల్లామ్=రాత్రి అంతయు, మా తవర్= శ్రేష్ఠులగు తపస్వులును వానవర్=దేవతలును, శారణర్=చారణులును, ఇయక్కర్=యక్షులును, శిత్తరుం=సిద్ధులును, మయంగినర్=సక్తులగుచున్నారు. తిరువడి త్తొళువాన్=శ్రీపాదసేవయందలి త్వరతో, ఆదలిల్=అందుచే, అవర్కు=వారలకు, నాళ్=ఈ దినమందు, ఓలక్క మరుళ=విశ్వరూపసేవ సాదించునట్లు, అరంగత్తమ్మా=శ్రీరంగశాయీ!, పళ్ళి యెళుందు=అరుళాయే పడుకనుంచి లేచి కృప చేయుమా!

తా: శ్రీ రంగశాయీ! మేలైన మృదంగము, తాళము, మద్దెల, వీణ, పిల్లన గ్రోవి, మొ॥ వాని యొక్క నినాదమున కనుగుణముగ గానము చేయుటకు సమర్థులగు యక్ష, కిన్నర, గరుడ, గంధర్వ చారణ, సిద్ధులును, మహాతపోనిష్ఠులగు మహర్షులును, బహుదేవతలును, దేవరవారి శ్రీ పాదారవిందసేవ యందలి త్వరచే క్రిక్కిరిసి నిలిచి యున్నారు. కావున వారికి సేవ యొసంగుటకై కరుణచే మేల్కొనవలయును.

10. కడిమల ర్క్కమలఙ్గళ్ మలర్ న్దన యివయో।
కదిరవన్ కనై కడల్ ముళైత్తన నివనో।
తుడియిడై యార్ శురికుళల్ పిళిన్దుదఱి।
త్తుగిలుదుత్తేఱినర్ శూళ్ పున లరఙ్గా।
తొడైయొత్త తుళవము ఙ్కూడైయు మ్పొలిన్దు।
తోన్ఱియతోళ్। తొణ్డరడిప్పొడి యెన్ను।
మడియనై। యడియ నెన్ఱరుళి యున్నడియార్కు।
ఆళ్పడుత్తాయ్। పళ్ళి యెళున్దరుళాయే॥

టీక: పునల్=కావేరి చేత, శూళ్=చుట్ట బడిన, అరంగా=శ్రీరంగా, తడి=పరిమళించు, మలర్ క్కమలంగళ్=తామర పుష్పములు, మలర్న్దన

ఇపయో=వికసించు చున్నవి ఇవిగో, కదిరవన్=సూర్యుడు, కనై=ఘోషించు, కడల్=సముద్రమున, ముళైత్తనన్ ఇవనో=ఉదయించెను ఇదిగో, తుడి=డమరకము పలెనుండు, యిడైయార్=నడుముగలస్త్రీలు, శురి=చుట్ట బడిన, కుళల్=కొప్పులను, పిళిన్దు ఉదటి పిండి విదిలించి, తుగిల్ ఉదుత్తు=చీరెలను కట్టుకొని, ఏటినర్=గట్టెక్కిరి, బిత్త=మీరు ధరించుటకు, తుళపముం=తులసి, తొడై=మాలను, కూడైయుం=గూడబుట్టను, తోన్టియతోళ్=పచ్చిన భుజముల యందు, పొలిన్దు=ఎత్తుకొని, తొండరడి ప్పొడి యెన్నుం=తొండరడి ప్పొడి అను పేరుగల, అడియనై=దాసుని, అళియనెన్టు=స్నేహితుడని, అరుళి=కృపచేసి, ఉన్నడియార్కు=దేవరవారి దాసులకు, ఆళ్ పడుత్తాయ్=శేష పరుచుటకు, పళ్ళి యెళున్దరుళాయే= శయ్యనుంచి లేచి కృప చేయుమా!

తా: ఉభయకావేరీమధ్య ప్రదేశమున శయనించియుండు శ్రీరంగనాథా! తామరలు వికసించినవి. సూర్యుడు ఉదయించెను. సన్నని నడుముగల స్త్రీలు స్నాన మొనర్చి ఒడ్డునెక్కిరి. దేవరవారు ధరింప తగిన తులసియు, పుష్పములు ఉండు గూడబుట్టను భుజమున ధరించుకొని సన్నిధికి వచ్చి యుండు తొండరడిప్పొడి యను దాసునియందు స్నేహ భావముతో కృపయుంచి దేవరవారి దాసవర్గమునకు దాసునిగా చేయుటకు శయ్యనుంచి లేచి కటాక్షింపవలయును.

తొండరడిప్పొడి యాళ్వార్ తిరువడి గళే శరణమ్

# శ్రీ ఆండాళ్ చరిత్ర

పాండ్య దేశమున శ్రీవిల్లిపుత్తూరను దివ్యదేశమున యీ కలి యుగమున 98 వది యగు నళనామ సం॥ ఆషాఢ శుద్ధ చతుర్దశి మంగళ వారము పూర్వ ఫల్గుణి నక్షత్రమున భూదేవి అంశచే తులసీ వనమున శ్రీ పెరియాళ్వార్లకు (శ్రీ భట్ట నాథులు, శ్రీవిష్ణుచిత్తులు వీరి యితర నామములు) నొక బాలిక లభించెను. వారును ఆ బాలికను తమ పుత్రికగా భావించి ఆమెకు గోదై,

యను తిరునామ ముంచిరి. శ్రీ పెరియాళ్వార్లు శ్రీవిల్లిపుత్తూరున గల వటపత్ర శాయి (వడపెరుంగోయిల్ ఉడైయాన్) యను భగవంతునకు నిత్యమును మాలాకైంకర్య మొనర్చు చుండిరి. ఈ బాలికయు జ్ఞాన, భక్తివైరాగ్యము లధికముగ కలిగి సాయంసమయముల తండ్రిగారిచే, భాగవత కథల వినుచుండెడిది. ఒకనాడు పెరియాళ్వార్ భగవానునకై తాము నిర్మించిన మాలనొక చోట నుంచి అనుష్ఠానమునకై వెడలగా నంతలో వారి పుత్రికయగు ఆండాళ్ అటకు వచ్చి యామాలికను తాను ధరించి అద్దములో (కొందరు బావిలో నందురు) చూచుకొని శ్రీ రంగ నాథునకు నేను భార్యగా తగుదునో? యని యోజించి మాల నట నుంచు సమయమున తండ్రి గారు చూచి యిట్లు చేయ తగునా? యని కోపించి నాటికి భగవంతునకు మాలను సమర్పించక తామును ఉపవసించిరి. నాటి రాత్రి స్వామి ఆళ్వార్ల స్వప్నమున గాన్పించి పుష్పమాల సమర్పింపని కారణ మడుగగా వారును జరిగినది విన్నవించిరి. అందులకు స్వామి మీ కుమార్తె ధరించి విడిచిన మాలయే నా కత్యంత ప్రియ మౌటచే నిత్యమును ధరింపించియే నాకు సమర్పించునది యని యానతిచ్చిరి. అందుచే నామెకు శూడిక్కొడుత్త నాచ్చియార్, (ధరించి విడిచిన మాలను సమర్పించిన తల్లి) యను దివ్యనామము కల్గెను.

ఈ ఆండాళ్‌నకు యుక్తవయస్సు రాగా తండ్రిగారు వివాహ యత్న మొనర్చుట గాంచి భగవంతుని తప్ప ఇతరులను వివాహ మాడనని యామె చెప్పుటచే అర్చారూపి యగు భగవంతునితో నీ వివాహ మెట్లు సమకూడునో యని, తండ్రిగారు విచారించిరి. ఈమెయు భగవంతుని పొందిన వార లెవ్వరైన కలరో యని యోజించి, కృష్ణావతారమున గోపికలు కృష్ణ విశ్లేషము సహింపజాలక వాని గుణచేష్టితముల ననుకరించి ధరించిన విధమును దలచి తానును భావనాతిశయముచే శ్రీ విల్లిపుత్తూరే వ్రేపల్లెగను వటపత్రశాయియే శ్రీకృష్ణుడుగను ఆలయమే నందుని యిల్లుగను, తానును స్నేహితురాండ్రును గోపికలుగను భావించి గొల్లలనడకయు, క్రొమ్ముడియు, గొల్లసంభాషణమును, గొల్లవాసనయు కల్గిన దాయెను.

కృష్ణావతారమున శ్రీకృష్ణుని అతిమానుష చేష్టితములకును, సౌందర్యమునకును స్వాధీనలైన యౌవనులగు కన్యకలను, ధూర్తుడగు కృష్ణుని చూచి గోపవృద్ధులు కన్యకలను కృష్ణునికి కన్పించని విధముగా నేల భోషాణములలో దాచి

యుంచగా కొలది కాలమునకు అట వర్షము లేమింజేసి గోపవృద్ధులు యోజించి కన్యకలు పర్జార్థముగా నోమునోచునట్లును వీరికి ఘటకుడుగా శ్రీ కృష్ణు డుండునట్లును నిర్బంధించి వాడును సమ్మతింప నీ గోపికల నెల్లరను వానివశ మొనర్చి గోపవృద్ధు లేగిరి. అంత గోపికలును కృష్ణుడును ఆ రాత్రిని కొనియాడి యిక నాలస్యము చేయగూడదని అపర రాత్రిని నోముకై స్నాన మొనర్చుటకై వచ్చి లేపుడని కృష్ణుడు వారి కానతిచ్చి తాను నప్పిన్న పిరాట్టి (నీళాదేవి) గృహమున ప్రవేశించెను.

ఆ కన్యలును కృష్ణగుణచేష్టితముల యొక్క స్మరణానందమున లేపజాలక కొందరును, నిదురరాక కొందరును ఉండ లేచిన వారుకొందరు, లేవని వారిని లేపుకొని శ్రీనందగోపుని భవనమున కేతెంచి శ్రీకృష్ణుని మేల్కొల్పి తమ వాస్తవమైన ప్రార్థనను విన్నవించి నోమను పేర భగవత్సంశ్లేషానందము నొందినట్లు ఆండాళును వారి ననుకరించి భగవానుడు వేంచేసియున్న 108 దివ్యదేశముల యందును శ్రీరంగనాథుని వైభవమున నీడుపడి వానినే వివాహమగు తలంపున నుండ నీమె తండ్రిగారగు పెరియాళ్వార్ల స్వప్నమున శ్రీరంగనాథులు గాన్పించి మీ పుత్రికయగు గోదాదేవిని మాకు సమర్పింపు డని తెల్పి శ్రీరంగమున ఆలయాధి కారి స్వప్నమున గాన్పించి వివాహమహోత్సవమునకు తగిన సామగ్రులతోను, ఛత్ర, చామర, ధ్వజపతాకాదులతోను శ్రీవిల్లిపుత్తూరునకు వెడలి గోదాదేవిని బంగరు పల్లకిలో నిడుకొని యిటకు తీసికొని వచ్చి నాతో వివాహ మొనర్పుడని యాజ్ఞాపింప వా రట్లొనర్చిరి. అంత నటగలవా రందరును జూచుచుండగా ఆండాళును హంసగమనమున గర్భాలయమున ప్రవేశించి కన్నులార శ్రీరంగనాథుని సేవించి నాగపర్యంక మారోహించి స్వామినిగూడి వారి పాదపద్మముల యందు అంతర్భవించెను. ఈ యాశ్చర్యమును శ్రీ పెరియాళ్వార్లును తచ్ఛిష్యులగు శ్రీవల్లపదేవరాయలు మొదలగువా రందఱు జూచి కృతార్థులైరి.

శ్రీఆండాళ్ తిరువడిగళే శరణమ్

# శ్రీఆండాళ్ విశిష్టత

దేహమే ఆత్మయను భావము కలవారలకును,ఆత్మ స్వరూపమును బాగుగా గుర్తెఱింగియున్న ఋషులకును పర్వత పరమాణువులయంత భేదము గలదు. ఋషులకును ఆళ్వార్లకును, అంతటి తారతమ్యము గలదు. ఆళ్వార్లకును పెరియాళ్వార్లకును అంతటి భేదము గలదు. శ్రీపెరియాళ్వార్లకును ఆండాళ్ళుకును అంతటి తారతమ్యము కలదు. వారికంటె ఈమెకు గల భేదము ఎద్దియనగా "అనాదియగు మాయచే తమోగుణరూపనిద్రలో నుండువారు" అనినట్లు సంసారమున అజ్ఞానరూపమగు నిద్రలో నుండునట్టి చేతనులను లేపి, సర్వేశ్వరుడే తాను స్వయముగ తనను చూపించగా చూచినట్టి వారాళ్వార్లు. ఈమె యన్ననో తానే స్వయముగా వెళ్ళి సర్వేశ్వరుని లేపి తనకు గల కొరతను తెల్పినది గనుక వారి కంటెను ఈమె విలక్షణురాలు. బాల్యమునుండియు భగవత్కళ్యాణగుణములయందే యెక్కువ ప్రీతికలిగి ఒక పురుషుడు వేరొక పురుషుని చూచి ప్రేమించుట కంటెను స్త్రీ, పురుషుని చూచి ప్రేమించుట స్వాభావిక మగుటచేత ఆళ్వార్ల కంటెను భగవంతుని విషయమున మిక్కిలి భక్తి గలది యగు శ్రీ ఆండాళ్ళు పాయించిన "తిరుప్పావు" నందలి అభిప్రాయ మేమన మార్గశిర మాసమున స్నానము చేయుట యనెడి యొక వ్యాజమును నిమిత్తీకరించుకొని "నోము" అనెడి యొకనెపముచే సర్వేశ్వరుని యొద్దకు వెళ్ళి నీకు శేషభూతంబైనట్టి యాత్మవస్తువును అనర్థమున పడకుండచేసి దీనికి స్వరూపానురూపంబునగు కైంకర్యములనొసంగి, అవియును ఈ యాత్మయుండునంత వరకు నుండునట్లు చేయవలయునని ప్రార్థించు చున్నది.

# తిరుప్పావై తనియనులు

*శ్రీ పరాశరభట్టరువారు అనతిచ్చిన తనియను*

శ్లో. నీళా తుంగ స్తన గిరి తటీ సుప్త ముద్బోధ్య కృష్ణం
పారార్థ్యం స్వం శ్రుతి శత శిర స్సిద్ధమ ధ్యాపయన్తీ।
స్వోచ్ఛిష్టాయాం స్రజినిగళితం యా బలాత్కృత్య భుంక్తే
గోదా తస్యై నమ ఇద మిదం భూయ ఏ వాస్తు భూయః॥

టీక: నీళా=నప్పిన్న పిరాట్టి యొక్క, తుంగ=ఉన్నతములగు, స్తన=స్తనములనెడి, గిరితటీ= పర్వత ప్రదేశమున, సుప్తమ్=నిద్రించిన వాడును, స్వోచ్ఛిష్టాయాం= తనచే ధరింపబడి విడుపబడిన, స్రజి=పుష్పమాలిక యందు, నిగళితం= బద్ధుడైన, కృష్ణం=శ్రీకృష్ణుని, ఉద్బోధ్య=నిద్రలేపి, శ్రుతిశతశిరస్సిద్ధం= ఉపనిషత్తుల యందు ఏర్పడిన, స్వం=తనయొక్క, పారార్థ్యం=శేషవృత్తిని, అధ్యాపయన్తీ=విన్నపము చేసికొనుచు, బలాత్కృత్య=నిర్బంధించి, యా=యే, గోదా=గోదాదేవి, భుంక్తే=అనుభవించినదో, తస్యై=అట్టిప్రభావము గల ఆండాళ్ళు కొరకు, ఇద మిదం=ఈ యీ, నమః=నమస్సులు, భూయ ఏవాస్తు భూయః=మాటి మాటికి అగుగాక.

తా: యశోదాదేవి సోదరుడగు శ్రీకుంభుని కొమార్తె యైన నప్పిన్న పిరాట్టి యొక్క స్తనము లనెడు పర్వతప్రదేశమున శయనించియున్న శ్రీ కృష్ణునికి తన శేషత్వ పారతంత్ర్యములను విన్నవించి మేల్కొలిపి తాను ధరించి విడిచిన మాలికచే బద్ధునిగ చేసి బలాత్కారముగ అనుభవించిన ఆండాళ్ళమ్మ గారికి అనేకంబులగు దండములు సమర్పించు చున్నాను.

*శ్రీ ఉయ్యక్కొండార్లు అనతిచ్చిన తనియను*

బి. అన్న వయల్ పుదువై। యాణ్డాళ్ అరంగర్కు।
పన్ను తిరుప్పావై। పల్ పతియమ్ ఇన్ ఇశైయాల్।
పాడిక్కొడుత్తాళ్। నల్ పామాలై పూమాలై।
శూడి క్కొడుత్తాళై। చ్చొల్లు॥

టీక: అన్న=హంసలు సంచరించెడి, పయల్=మళ్లుగల, పుతువై=శ్రీవిల్లి పుత్తూరులో అవతరించిన, యాణ్డాళ్=శ్రీఆండాళ్లుదేవి, అరంగర్కు=శ్రీ రంగనాథుని విషయముగ, పన్ను=పరిశోధించి సాయించిన, తిరుప్పావై=తిరుప్పావై అను, పల్పతియమ్=అనేక పాశురములచేత ఇన్=ఇంపైన, ఇశైయాల్=రాగముచేత, నల్=విలక్షణమగు, పామాలై=పాశురముల మాలికను, పాడిక్కొడుత్తాళ్= గానముచేసియిచ్చినట్టియును, పూమాలై=పుష్పమాలికను (చంపకములు, మల్లెలు మొ॥ వానిచేత కట్టబడినది) శూడి=తన కొప్పున ముడుచుకొని, క్కొడుత్తాళై=సమర్పించినట్టి ఆండాళ్లు దేవిని, చ్చొల్లు=ఓమనసా! చెప్పుము (స్తుతింపుము).

తా: ఓ మనసా ! హంసలచే నలంకృతమైన శ్రీ విల్లిపుత్తూరులో నవతరించిన వారును, శ్రీరంగనాథుల విషయమున శ్రావ్యమైన పాశురములతో గూర్చిన మాలికయగు తిరుప్పావై అను ప్రబంధమును గానము చేసి యొసంగిన వారును, పుష్పమాలికను తన కొప్పున ముడుచుకొని సమర్పించిన వారును అగు ఆండాళ్ళమ్మ గారిని స్తోత్రము చేయుమా! ఇందుచే ఈమె సాదించిన దివ్య ప్రబంధమునకు ఈమె తిరునామమే మొదట అనుసంధింపవలయు ననుచున్నారు.

సి. శూడి క్కొడుత్త శుడర్ క్కొడియే తొల్ పావై।
పాడి యరుళ వల్ల। పల్ వళై యాయ్ నాడి నీ
వేంగడ వఱ్కు। ఎన్నై వితియెన్ఱ ఇమ్మాత్తమ్।
నామ్ కడవా। వణ్ణమే నల్గు॥

టీక: శూడి=పుష్పమాలికను ధరించుకొని, క్కొడుత్త=శ్రీరంగనాథునికి సమర్పించిన, శుడర్క్కొడియే=బంగారుతీగెవంటి శరీరముగలదానా, తొల్=ప్రాచీనమగు, పావై=తిరుప్పావై అను ప్రబంధమును, పాడి=గానముచేసి, యరుళ వల్ల=ఉపకరించిన, వళైయామ్=గాజులుగల ఓదేవీ! నాడి=శోధించి, పల్=అనేక విధముల, నీ=(అందమగు) నీవు, వేంగడవఱ్కు=వేంకటేశ్వరునకు (పెండ్లి కొమార్తె యగునట్లు), ఎన్నై=నన్ను, వితియెన్ఱ=విధింప వలెనని మీరు ప్రార్థించిన, ఇమ్మాత్తమ్=ఈ మాటను, నామ్=(మీ దాసులమగు) మేము, కడవా వణ్ణమే=దాటి (మీరి) నడవ కుండునట్లు, నల్గు= ఉపకరింపవలయును.

తా: శ్రీరంగనాథునకు ధరించిన పుష్పమాలికను సమర్పించిన స్వర్ణలతాంగీ! అనాది యగు తిరుప్పావై ప్రబంధమును దివ్యజ్ఞానసామర్థ్యములచే పాడి కృప జేసిన బహు విధ హస్తాభరణములు గలదానా! నీవు శ్రీ వేంకటేశ్వరునికే నన్ను విధింప వలయునని ప్రార్థించిన దివ్యసూక్తిని దాసుల మగు మేమును అనువర్తించునట్లు కృపజేయ వలయును.

# తిరుప్పావై

1. మార్గ ళిత్తింగళ్ మది నిఱైంద నల్ నాళాల్।
నీరాడ ప్పోతువీర్ పోదుమినో నేర్ ఇళై యీర్।
శీర్‌మల్‌గు ఆయ్‌ప్పాడి శెల్వ చ్చిఱు మీర్ కాళ్।
కూర్ వేల్ కొడున్దొళిలన్ నందకోపన్ కుమరన్।
ఏర్ ఆర్‌ంద కణ్ణి యశోదై ఇళమ్‌సింగమ్।
కార్ మేని శెమ్ కణ్ కదిర్ మదియంపోల్ ముకత్తాన్।
నారాయణనే నమక్కే పఱై తరువాన్।
పారోర్ పుగళ్ పడిందు ఏల్ ఓర్ ఎంపావాయ్॥

టీక: శీర్‌మల్‌కు=సంపద పెరుగుచున్న, ఆయ్‌ప్పాడి=వ్రేపల్లె యందు, శెల్వ=కైంకర్య లక్ష్మిచే నిండినశిఱుమీర్ కాళ్=చిన్న పడుచులును, నేర్=విలక్షణమైన ఇళైయీర్=ఆభరణములు గల బాలికలారా! మార్గళిత్తింగళ్=మార్గశీర్ష మాసముగాను, మతినిఱైంద=శుక్లపక్షముగాను, నల్=మంచి, నాళాల్=ముహూర్త దినముగానుండు ఈశుభదినమందు కూర్ వేల్=వాడిగల వేలాయుధమును ధరించినవాడును, కొడున్దొళిలన్=క్రూరముగ శిక్షించువాడు నగు, నంద కోపన్=నంద గోపుని యొక్క, కుమరన్=కుమారుడుగాను, ఏర్=సౌందర్యము చేత, ఆర్‌ంద=పరిపూర్ణములగు, కణ్ణి=కండ్లుగల, యశోదై=యశోదాదేవికి, ఇళమ్=బల పరాక్రమములందు, సింగమ్=సింహపుపిల్లవంటి వాడును, కార్=నల్లని, మేని=శరీరమును, శెమ్=ఎఱ్ఱతామరలవంటి, కణ్=నేత్రములును, కతిర్=సూర్యునివలెను, మతియం పోల్=చంద్రునివలెను ముకత్తార్=

తిరుముఖ, మండలమును గల, నారాయణనే=నారాయణుడే, నమక్కే=మనకే (అనన్యగతికులమగు), పఱై=మనకోర్కెలను, తరువాన్=ఇచ్చునట్టి వాడు కాన, పారోర్=కృష్ణునితో మనల చేరనీయని వారు తామే, పుగళ్=స్తుతించునట్లు, ఏడిందు=ఈ నోమున ప్రవేశించి, నీరాడ ప్పోదువీర్=స్నానము చేయ వచ్చు వారలు (కృష్ణసంశ్లేషమున కోర్కెగలవారలు) పోదుమినో=రండు, ఏల్=ఇట్లయినచో, ఓర్=యోజించుడు, ఎంపావాయ్=మా అభిప్రాయమును అనుసరించుడు.

తా: సంపద వృద్ధి బొందు వ్రేపల్లెలో కైంకర్యలక్ష్మియను మంచి యాభరణములు గల బాలికలారా! మార్గశిరమాసము శుక్లపక్ష పూర్ణిమయునగు ఈ శుభదినమునందు బల్లెరును ఆయుధమును ధరించి కృష్ణునకు చెడుగు చేయు జంతువులను గూడ శిక్షించు నట్టి నందగోపుని కుమారుడును, నేత్రసౌందర్యము గల యశోదాదేవికి సింహపుపిల్ల వంటివాడును, నీలమేఘమువలె ఆశ్రితతాపహర మగు శరీరము గల్గి, యెఱ్ఱని నేత్రములును, సూర్యచంద్రుల వలె ప్రకాశమును, సంతోషమును గలుగజేయు తిరుముఖమండలము గల నారాయణుడే అనన్య గతికల మగు మనయొక్క కోరికలను ఇచ్చువాడై యున్నాడు. కనుక లోకులు స్తుతించునట్లు ఈ నోమున ప్రవేశించి నీరాడుటకు వచ్చు వారు రండు.

2.పా. వైయత్తు వాళ్ వీర్ గాళ్ నాముమ్ నమ్-పావెక్కు।
శెయ్యుమ్ కిరిశైకళ్ కేళీరో పాఱ్కడలుళ్
పైయ త్తుయిన్ఱ పరమన్ అడి పాడి।
నెయ్యుణ్ణోమ్ పాలుణ్ణోం నాట్కాలే నీరాడి।
మైయిట్టు ఎళుతోం మలరిట్టు నామ్ ముడియోం।
శెయ్యాతన శెయ్యోం తీక్కుఱళై శెన్ఱు ఓతోం।
ఐయముం పిచ్చైయుం ఆన్దనయుమ్ కైకాట్టి।
ఉయ్యుమాఱెణ్ణి ఉకన్దు ఏల్ ఓర్ ఎమ్ పావాయ్॥

టీక: వైయత్తు=లోకము నందు (శ్రీకృష్ణుడు అవతరించిన కాలమున) వాళ్వీర్ కాళ్=ఉజ్జీవింప జనించిన జనులారా! నాముమ్=మేము, ఉయ్యుమాఱెణ్ణి=ఉజ్జీవించు మార్గమును వెదకి, పాఱ్కడలుళ్=క్షీరాబ్ధియందు, పైయ=

మెల్లగ, త్తుయిన్ఱ=యోగ నిద్రజేయు, పరమన్=సర్వేశ్వరునియొక్క అడి=శ్రీపాదములను, పాడి=గానముచేసి, నెయ్యుణ్ణోమ్=నేతిని భుజింపము. పాలుణ్ణోం=పాలు త్రాగము. నాట్కాలే=తెల్లవారు సమయమున, నీరాడి=స్నానము జేసి, మైయిట్టు=కాటుకచే, ఎళుతోం=(కంటిని) అలంకరించుకొనము నామ్=మేము, మలరిట్టు=(సువాసన గల) పుష్పములను, ముడియోం=కొప్పున పెట్టుకొనము శెయ్యాతన=పెద్దలు అనుష్ఠింపని కార్యములను, శెయ్యోం=ఆచరింపము. తే=ఇతరులకు చెడుగగు నట్టి, క్కుఱళై=అబద్ధపు మాటలను, శెన్ఱు=ఇతరుల వద్దకు పోయి. ఓతోం=చెప్పము. ఐయముం= జ్ఞానవంతులకు మిక్కిలి ధనమును, పిచ్చైయుం=బ్రహ్మచారులకును, సన్యాసులకును ఇచ్చెడు భిక్షమును, ఆన్దనైయుమ్=వారలు అపేక్షించినంత, కైకాట్టి=ఇచ్చి, నమ్పావైక్కు=మన నోమునకు, శెయ్యుమ్=చేయునట్టి కిరిశైకళ్=కార్యములను, ఉకన్దు=సంతోషచిత్తులై, ఏల్=ఇట్లయినచో, కేళీరో=వినుడీ! ఎమ్ పావాయ్=మా అభిప్రాయము ననుసరింపుము ఓర్=యోచించుము.

తా: ఈ జగత్తునందు సుఖించు భాగ్యవంతులారా!మనము మననోము నెఱవేరు వరకు జేయునట్టి క్రియలను వినుడు. క్షీరాబ్ధి యందు యోగ నిద్ర జేసెడు శ్రియఃపతి యొక్క కళ్యాణగుణముల ననుసంధించి వాని విశ్లేషదశ యందు ఇతరభోగ్యవిషయముల యందు అన్వయింపము. పుష్పాద్యలంకారములను జేసికొనము. (శాస్త్రవిధి యుండినను) శిష్టాచారమును అతిక్రమించి నడువము. పరుల కనర్థము గలుగు నట్లు అసత్యములను, దోషములను వచింపము. యాచకులగు జ్ఞానులకును, బ్రహ్మచారులకును, సన్యాసులకును వారి వారి కనుగుణముగ యాచించు కొలదిని దానం బొసంగి యుజ్జీవించు విధమును దలచి సంతోషించి యీ మాసమున వ్రత మనుష్ఠించుట మా అభిప్రాయము.

3.పా. ఓఙ్గి ఉల గళంద ఉత్తమన్ పేర్ పాడి।  
నాఙ్గళ్ నమ్ పావైక్కు చ్చాత్తి నీరాడినాల్।  
తీఙ్గు ఇన్ఱి నాడుఎల్లామ్ తింగళ్ ముమ్మారి పెయ్దు।  
ఓఙ్గు పెరుం శెన్నెల్ ఊడు కయ లుగళ।

పూఙ్గ్ కువళైప్పోదిల్ పొటి వణ్డు కణ్ పడుప్ప!
తేఙ్గాతే పుక్కు ఇరున్దు శీర్తములై పత్తి!
వాఙ్గ కుడమ్ నిఱైక్కుం వళ్ళల్ పెరుమ్ పశుక్కళ్!
నీఙ్గాత శెల్వమ్ నిఱైందు ఏల్ ఓర్ ఎంపావాయ్!!

టీక: ఓఙ్గి=ఆకాశముపరకు పెరిగి,. ఉలగు=ముల్లోకములను, అళంద=శ్రీ పాదముతో కొలిచిన, ఉత్తమన్=పురుషోత్తమునియొక్క, పేర్=తిరునామములను, పాడి=ప్రీతితో గానము జేసి, నాఙ్గళ్‌నమ్=మేము, నమ్=మాయొక్క, పావైక్కు=నోముకు, శాత్తి=ఒకటిగాచేరి, నీరాడినాల్=స్నాన మొనర్చిన నాడు, ఎల్లామ్=దేశమంతటు, తీఙ్గు=చెడుగులు, ఇన్ఱి=లేక, తింగళ్= ప్రతిమాసమును, ముమ్మారి=మూడుమార్లు, పెయ్‌దు=పర్షించి, ఓఙ్గు= ఆకాశముపరకు పెరిగిన, పెరుం శెన్నెల్=అత్యున్నతములగు ఎఱ్ఱని సస్యముల, ఊడు=మధ్య, కయల్=మత్స్యములు, ఉకళ=త్రుళ్ళగా పూఙ్గ్=అందమగు, కువళైప్పోతిల్=ఎఱ్ఱకలువలయందు, పొటి=అందమగు వణ్డు=తుమ్మెదలు, కణ్ పడుప్ప=నిద్రించునపుడు, పుక్కు=(పశుశాలలో) ప్రవేశించి, తేఙ్గాతే=కదలక, ఇరున్దు=కూర్చుండి, శీర్తములై=విశాలమై బలిసిన పొదుగులను, పత్తి=(రెండు చేతులతో) పట్టుకొని, వాఙ్గ=పిండగా, కుడమ్ నిఱైక్కుం=కుండలు నిండించునట్టి, వళ్ళల్=ఔదార్యముగల, పెరుమ్ పశుక్కళ్=మిక్కిలి గొప్ప పశువులు, నీ ఙ్గాత=విచ్ఛేదము లేని, శెల్వమ్= సంపద, నిఱైందు=నిండును, ఏల్=ఇట్లైనచో, ఎంపావాయ్=మా అభిప్రాయమును అనుసరించుటను, ఓర్=యోజించుము.

తా. మిక్కిలి పొడుగుగా పెరిగి జగత్తును కొలిచిన పురుషోత్తమునియొక్క తిరునామములను అనుసంధించి నోము అను నెపముతో స్నానము చేసితి మేని క్షామము లేక దేశ మంతయు క్షేమము నందునట్లు నెలకు మూడు వానలు కురియును. అత్యున్నతముగ పెరిగిన వరిపైరుల మధ్యను మత్స్యములు పొర్లగ వికసించిన కలువపుష్పముల యందు తుమ్మెదలు నిద్రింప కదలక కూర్చుండి పాలచేపుచే బలిసి యుండు పొదుగును పట్టి పిండగా పాలచే భాండములను నిండించును. ఇట్టి యౌదార్యము గల గొప్ప పశువులును, నిత్యైశ్వర్యమును సంపూర్ణముగ గలుగును.

4. ఆళిమళైక్కణ్ణా ఒన్రు నీకై కరవేల్।
ఆళియుళ్ పుక్కు ముగందుకొడు ఆర్తు ఏఱి।
ఊళి ముదల్వన్ ఉరువంబోల్ మెయ్ కఱుత్తు।
పాళి అమ్ తోళుడై పర్పనాబన్ కైయిల్।
ఆళిపోల్ మిన్ని వలంపురి పోల్ నిన్రు అదిర్న్దు।
తాళాదే శార్జ్గ ఉదైత్త శరమళైపోల్।
వాళ ఉలకినిల్ పెయ్‌దిడాయ్ నాంగళుమ్।
మార్గళి నీరాడ మగిళిందు ఏల్ ఓర్ ఎంపావాయ్॥

టీకా: ఆళిమళైక్కణ్ణా=గంభీరస్వభావుడవై వర్షమునకు నిర్వాహకుడైన వాడావా! నీ=నీవు, కై=నీయొక్క, పరిపాలనలో, ఒన్రు=ఒకటియు, కరవేల్=దాచగూడదు (అనగా నేను మీకు జేయునట్టి, దేమన), ఆళియుళ్=సముద్రమధ్యన పుక్కు=ప్రవేశించి, ముగందుకొడు=జలమునంతయుత్రాగి, ఆర్తు=గర్జించి, ఏఱి=ఆకాశ మంతయు వ్యాపించి, ఊళి=చేతనాచేతనముల ముదల్వన్=కారణుడగు వానియొక్క, ఉరువంబోల్=తిరుమేనువలె మెయ్=దేహము, కఱుత్తు=నల్లగిల్లి, పాళి=విశాలము గల, అమ్=సుందరమగు, తోళుడై=భుజములుగల, పర్పనాబన్=పద్మనాభునియొక్క, కైయిల్=కుడి హస్తమం దుండెడి, ఆళిపోల్=చక్రాయుధమువలె, మిన్ని=ప్రకాశించి (మెరసి), వలంపురి పోల్=దక్షిణావర్తశంఖమువలె, నిన్రు=చక్కగా, అదిర్న్దు=శబ్దించి (ఉరిమి), శార్జ్గం=కోదండముచేత, ఉదైత్త=త్రోయబడ్డ, శరమళైపోల్=బాణ వర్షమువలె, ఉలకినిల్=లోకమున నుండు వారలు, వాళ=జీవించునట్లు, నాంగళుమ్=శ్రీకృష్ణునితో గూడుటకై నోము నోచెదు మేము, మగిళిందు=సంతోషించి, మార్గళి నీరాడ=మార్గశిరమాసమున స్నానము చేయునట్లు, తాళాదే=ఆలస్యము చేయక, పెయ్‌దిడాయ్=వర్షింపవలయును, ఏల్ ఓర్ ఎంపావాయ్=ఇట్లయినచో యోజించుము; మా అభిప్రాయము ననుసరింపుము.

తా॥ గొప్ప వర్షమునకు అధిపతి యగు ఓపర్జన్యుడా! నీ యౌదార్యము నందు వంచన లేక మహా సముద్రము నందు జొచ్చి నీటిని పూర్ణముగ పానము జేసి ఉరుము, మెఱుపులతో ఆకసమంతయు వ్యాపించి

జగత్కారణభూతు డగు సర్వేశ్వరుని తిరుమేనువలె నల్లనై, బల సౌందర్యములు గల పద్మనాభునియొక్క సుదర్శనచక్రమువలె మెఱసి స్వామి పాంచజన్యశంఖమువలె గర్జించి, ఆలస్యము లేక శ్రీ శార్ఙ్గముచే విడువ బడిన శ్రీరామ బాణ వర్షము వలె లోకములోని వారు సుఖించునట్లును మేము మార్గశిరమాసము నందు సంతోషముతో స్నానము జేయుట కొఱకును వర్షింపుమా యని నియమించు చున్నారు.

5. మాయనై మన్ను వడమదురై మైన్దనై।
తూయ పెరు నీర్ యమునైత్తుఱైవనై।
ఆయర్ కులత్తినిల్ తోన్ఱుం మణి విళక్కై।
త్తాయై క్కుడల్ విళక్కం శెయ్త దామోదరనై।
తూయోమాయ్ వన్దు నాం తూ మలర్ తూవి త్తొళుదు।
వాయినాల్ పాడి మనత్తినాల్ శిన్దిక్క।
పోయప్పిళైయుం పుగుదరువానిన్ఱనవుమ్।
తీయినిల్ తూశాకుం శెప్పు ఏల్ ఓర్ ఎంపావాయ్॥

టీకా: మాయనై=ఆశ్చర్యచేష్టితుడును, మన్ను=భగవత్సంబంధము విడువకుండు, వడమదురై=ఉత్తరమధురకు, మైన్దనై=రాజైన వాడునై, తూయ=పరిశుద్ధమై, పెరు=మిక్కిలిలోతగు, నీర్=జలముకల్గిన, యమునైత్తుఱైవనై= యమునానది, గట్టున వర్తించు వాడైఆయర్=గొల్ల, కులత్తినిల్=కులము నందు, తోన్ఱుం=ప్రకాశించెడు, మణి విళక్కై=మంగళకరమైన దీపమువంటివాడై, త్తాయై=యశోదా మాతయొక్క, క్కుడల్=కడుపును, విళక్కం శెయ్త=ప్రకాశింపజేసిన, దామోదరనై=ముదులు గల చిన్నత్రాటిచే కట్టబడిన వానిని, నాం=(దాసభూతులమగు) మనముతూయోమాయ్=పరిశుద్ధులమై, వన్దు=వచ్చి, తూ=నిర్మలమగు, మలర్=పుష్పములను, తూవి=అక్రమముగ రువ్వి, తొళుదు=అంజలి చేసి, వాయినాల్ పాడి=నోరార స్తుతించి, మనత్తినాల్=మనస్సుచేత, శిన్దిక్క=చింతించగ, పోయప్పిళైయుం=వెన్క తెలియక చేసిన పాపములును, పుగుదరు వాని న్ఱనవుమ్=తర్వాత తనకు తెలియక వచ్చెడు పాపములును, తీయినిల్=నిప్పునందుపడిన, తూశాకుం=దూదివలెరూపులేక పోవును. శెప్పు=వానిదివ్యానామముల అనుసంధింపుము. ఏల్ ఓర్ ఎంపావాయ్=మా అభిప్రాయము ననుసరింపుము.

తా: ఆశ్చర్య గుణచేష్టితుడును, భగవత్సంబంధ మెల్లప్పుడు గల్గి యుండు మధురకు ప్రభువును పాప నత్వమును, గాంభీర్యమును గల యమునా నదీతీరమందుండు వాడును, గొల్ల కులమునకు మంగళ దీపము వంటి వాడును, తల్లికి యశస్సును గల్గ జేసిన దామోదరుని మనము పరిశుద్ధులమై వచ్చి పరిశుద్ధమగు పుష్పములచే అర్చించి, దండము సమర్పించి, కొనియాడి, మనసా ధ్యానము చేయగ స్వరూప జ్ఞానము ఉదయింపక ముందు జేసిన పాపములును, జ్ఞానము కల్గిన వెనుక ప్రామాదికముగ గల్గిన పాపములును భస్మమై పోవును. లేక పై విధముగ అనుసంధించిన మాత్రముననే భస్మమై పోవును అని భావము.

6. పుళ్ళుమ్ శిలమ్బినకాణ్ పుళ్ అరైయన్ కోయిలిల్।
వెళ్ళై విళిశంగిన్ పేర్అరవమ్ కేట్టిలైయో।
పిళ్ళాయ్ ఎళున్దిరాయ్ పేయ్ములై నంజు ఉణ్డు।
కళ్ళ చ్చగడం కలక్క ళియ క్కాల్ ఓచ్చి।
వెళ్ళత్తు అరవిల్ తుయిలమరంద విత్తినై।
ఉళ్ళత్తు క్కొండు మునివర్గళుమ్ యోగిగళుమ్।
మెళ్ళ ఎళున్దు అరియన్ద పేర్ అరవమ్।
ఉళ్ళమ్ పుకుందు కుళిర్ందు ఏల్ ఓర్ ఎంపావాయ్॥

టీకా: పుళ్ళుమ్=పక్షులు గూడ (ఆహారము వెదకుటకై లేచి), శిలమ్బినకాణ్= అరచుచు పోవుచున్నవి (లేవరాదాయన మీరు వానిని తరిమి యుందురు, వేరే గుర్తు చెప్పుడన) పుళ్=పక్షులకు, అరైయన్=రాజైన గరుత్మంతునికి, కో=ప్రభువగు (శ్రియఃపతి యొుక్క) యిలిల్=కోవెలయందు (మేల్కొలుపుటకు ఊదు నట్టి) వెళ్ళై=తెల్లని రంగు గల, విళి శంగిన్=(సన్నిధి పరిచారికుల) పిలుచు ధ్వని గల శంఖము యొుక్క, పేర్అరవమ్ కేట్టిలైయో=గొప్ప ధ్వనిని విన లేదా (అన్నను పలుక కుండిన) పిళ్ళాయ్=(భగవద్విషయ, రసము తెలియని) పిల్లాఎళున్దిరాయ్=లెమ్ము అనిన (న న్నిట్లు లేపుటకు వచ్చిన మిమ్ము లేపినది ఎవ రనిన) పేయ్ములై=పూతన స్తనములలోని, నంజు ఉణ్డు=విషము త్రాగి, కళ్ళచ్చ గడం=వంచన గల శకటాసురుని, కలక్కళియ=కట్లు వీడునట్లు, కాల్=

కాలిచేత, ఓచ్చి=తన్ని విఱిచి (చంపి), వెళ్ళత్తు=క్షీరాబ్ధియందు అరవిల్= శేషపాన్పుపై, తుయిల మర్ందద=శయనించెడు, విత్తినై=జగత్కారణ భూతుని మునివర్గళుమ్=మననశీలు రగు ఋషులును, యోగి గళుమ్=యోగాభ్యాస మొనర్చు వారును, ఉళ్ళత్తుక్కొండు=మనస్సున ఉంచుకొని, మెళ్ళ=కదలక, ఎళున్దు=లేచి, అరియన్ఱ=హరి హరి అను, పేర్ అరవమ్=గొప్ప ధ్వనియైనది, ఉళ్ళమ్=మా మనస్సున, పుకుందు=ప్రవేశించి, కుళిర్ందు=వణకునట్లు చేసి లేపినది. ఏల్ ఓర్ ఎంపావమ్=ఇట్లయినచో యోజించుము. మా అభిప్రాయము ననుసరింపుము.

తా॥ ముందు లేచిన వారు, నిద్రించు చుండెడి ఒకగోపికయొక్క గృహమునకు బోయి పక్షుల ధ్వని వినవచ్చుచున్నదే లేవ గూడదా యనిన, తెల్లవారి నందుకు వేఱు గురుతు చెప్పు మనగ, భగవదాలయము నందలి శంఖధ్వనిని వినలేదా? భగవద్వైభవమును తెలియని దానవా లెమ్ము అనిరి. అందులకు లోన నున్న గోపిక మిమ్ముల నెవ్వరు లేపిరని యడుగగా వంచించుటకు వచ్చిన పూతనను శకటాసురుని నిరసించి క్షీరాబ్ధిలో ఆదిశేషునిపై శయనించి యుండు జగత్కారణ భూతుడగు భగవంతుని తిరునామములను మహర్షులును యోగులును తమ తమ హృదయముల యందు సర్వేశ్వరుడు చలింపకుండునట్లు మెల్లగ లేచి అనుసంధించుటచే నా ధ్వని మా మనస్సున జొచ్చి మమ్ములను లేపినది యనుచున్నారు.

7. కీశుకీశెన్ఱు ఎంగుం ఆనైచ్చాత్తన్ కలన్దు।
పేశిన పేచ్చు అరవం కేట్టిలైయో పేయ్ పెణ్ణే।
కాశుం పిఱప్పుం కలకలప్ప క్కై పేర్తు।
వాశ నఱుం కుళల్ ఆయ్చ్చియర్ మత్తినాల్।
ఓశైప్పడుత్త తయిర్ అరవం కేట్టిలైయో।
నాయగ ప్పెణ్పిళ్ళాయ్ నారాయణన్ మూర్తి।
కేశవనై ప్పాడవుం నీకేట్టే కిడత్తియో।
తేశముడైయాయ్ తిఱ వేల్ ఓర్ ఎంపావాయ్॥

టీకా: ఎంగుం=అన్ని దిక్కుల యందును, ఆనైచ్చాత్తం=భరద్వాజపక్షులు, కలన్దు=కలిసికొని (ఒకటితో ఒకటి), కీశుకీశెన్ఱు=కలకలధ్వనులతో, పేశిన=పలికిన, పేచ్చు అరవం=మాటల యొక్క గొప్ప ధ్వని, కేట్టిలైయో=వినలేదా (అనినను మారాడక నిద్రింపగ), పేయ్ పెణ్ణే=పిచ్చిదానవా నఱుం=మంచి, వాశం=పరిమళించు, నట్టికుళల్=చక్కని వెంద్రుకలు గల, ఆయ్చ్చియర్=గొల్లభామలు, కాశుం=(కంఠములో ధరించి యుండు) తేలిక యగు తట్ట బొట్టును, పిఱప్పుం=గిన్నెబొట్టును, కలకలప్ప=గల గల యని శబ్దించునట్లు, క్కై పేర్తు=చేతులు ఎత్తి, మత్తినాల్=కవ్వము చేత, ఓశైప్పడుత్త=చిలుకబడిన, తయిర్ అరవం=పెరుగు శబ్దమును, కేట్టిలైయో=వినలేదా, నాయగప్పెణ్పిళ్ళాయ్=స్త్రీల కందరకు నాయకురాలా, నారాయణన్=ఆశ్రిత వాత్సల్యము గలవాడై, మూర్తి=కృష్ణావతారమెత్తి కేశవనై=కేశిని నిరసించిన వానిని, ప్పాడవుం=స్తోత్రము చేయుచుండగ, నీ కేట్టే=నీవు వినుచుండియు, కిడత్తియో=శయనించి నిద్రబోవు చున్నావా? తేశము డైయాయ్=మిక్కిలితేజస్సు గలదానా! తిఱ=తెఱవ వలయును, ఏల్ ఓర్ ఎంపావాయ్= ఇట్లయినచో యోజింపుము; మా అభిప్రాయము ననుసరింపుము.

తా॥ భరద్వాజపక్షులు అంతటను కీచు కీచు మని మాట్లాడుట వినలేదా? లెమ్ము అని చెప్పియు ఊరకుండగా పిచ్చిదానా మంగళసూత్ర మందు ఇతర కంఠాభరణముల ధ్వనియు, పరిమళించు చున్న తల వెంద్రుకలు గల గొల్ల స్త్రీలు పెరుగు చిలుకు ధ్వనియు వినబడలేదా? స్వామినియైన పిన్న పడుచు శ్రీమన్నారాయణుని దివ్యమంగళ విగ్రహమగు శ్రీకృష్ణుని బాడుచున్నను నీవు వినియే పవ్వళించితివో! తేజముగలదానా! తలుపు తెఱుపుము.

8. కీళ్ వానమ్ వెళ్ళెన్ఱుఎరుమై శిఱు వీడు।
మేయ్వాన్ పరందనగాణ్ మిక్కుళ్ళప్పిళ్ళై గళుమ్।
పోవాన్ పోగిన్ఱారై ప్పోగామల్ క్కాత్తు ఉన్నై।
క్కూవువాన్ వన్దు నిన్ఱోమ్ కోదుకలముడైయ।
పావాయ్ ఎళుందిరాయ్ పాడి పఱైకొణ్డు।

మా వాయ్ పిళందానై మల్లరై మాట్టియ।
దేవాదిదేవనై శెన్ఱు నామ్ శేవిత్తాల్।
ఆవావెన్ఱు ఆరాయ్‌న్దు అరుళ్ ఏల్ ఓర్ ఎంపావాయ్॥

టీకా: కీళ్=తూర్పు దిక్కున, వానమ్=ఆకాశము, వెళ్ళెన్ఱు=తెల్లవారినది లెమ్ము, ఎలుమై=ఎనుములు, శిఱు=కొట్టమునుండి, వీడు=విడువబడి, మేయువాన్=మంచుగడ్డిని మేయుటకు, పరందన గాణ్=యథేచ్ఛగా నలుదెసల వ్యాపించినవి; మిక్కుళ్ళపిళ్ళై గళుమ్=నీవు తప్ప మిగిలిన వారందరు, పోనాన్=పోవుటయే ప్రయోజనముగ (తిరుమల యాత్రపలె), పోగిన్ఱారై=పోవునట్టి వారల, ప్పోగామల్ క్కాత్తు=పోనీయక నిలిపి, ఉన్నై=వానికటాక్షము నకు పాత్రురాలగు నిన్ను, క్కూవువాన్=పిలుచుటకొరకు, వన్దు=నీ వాకిట వచ్చి, నిన్ఱోమ్=నిల్చున్నాము. కోదుకులముడైయ=కుతూహలము గల, పావాయ్=అబలా! ఎళుందిరాయ్=లెమ్ము (అనిన), పాడి=నోరార గానముచేసి, పఱై కొణ్డు=వాద్య విశేషము గొనిమా=గుఱ్ఱము రూపుతో వచ్చిన కేశిని యను రక్కసునివాయ్=నిరసించిన వాడును, దేవాదిదేవనై=బ్రహ్మాది దేవతలకు దేవుడైన వానిని, నామ్=మనము, శెన్ఱు=వాని వద్దకు బోయి, సేవిత్తాల్= ప్రపత్తి జేసిన యెడల, ఆవా వెన్ఱు=అయ్యో యని కృప జేసి, ఆరాయ్‌న్దు=మన కొరతలు విచారించి అరుళ్=కృప జేయును. ఏల్ ఓర్ ఎంపావాయ్=ఇట్లయినచో యోజింపుము మా అభిప్రాయము ననుసరింపుము.

తా॥ తూర్పు దెస తెల్ల వారినది. ఎనుములు మేతకై విడువబడి స్వేచ్ఛగా తిరుగుచున్నవి. గోపికలు పోవుచుండగా వారల నిల్పి నిన్ను పిలువ వచ్చి నిలుచుంటిమి. కుతూహలము గల భామిని లెమ్ము. (లేచి యేమి చేయవలె ననిన) వాని తిరునామానుసంధానము చేసి సేవాలాభము నొంది అశ్వరూపియైన కేశియను రాక్షసుని చాణూరాది మల్లులను సంహరించిన దేవదేవుని సన్నిధికి జేరి మనము సేవించిన యెడల వాడు అయ్యో యని విచారించి కృప జేయును.

9. తూ మణి మాడత్తు శుట్రుం విళక్కు ఎరియ।
తూమం కమళ త్తుయిల్ అణైమేల్ కణ్ వళరుం।

మామాన్ మగళే మణిక్కదవం తాళ్ తిఱవాయ్।.
మామీర్ అవళై ఎళుప్పీరో ఉన్మగళ్ దాన్।
ఊమైయో అన్ఱిచ్చెవిడో అనందలో।
ఏమ ప్పెరుందుయిల్ మందిరపట్టాళో।
మా మాయన్ మాదవన్ వైకుందన్ ఎన్ఱెన్ఱు।
నామం పలవుం నవిన్ఱు ఏలోరెమ్బావాయ్॥

టీకా: తూ=దోషము లేని, మణి=రత్నములచే చెక్కబడిన, మాడత్తు=గృహముల యందు, శుత్తుం=నలుప్రక్కల, విళక్కు=దీపములు, ఎరియ=ప్రకాశించగా, తూపం=సాంబ్రాణి మొ॥వాసన, గల ధూపములు, కమళ=పరిమళించగా, త్తుయిల్=మెత్తని, అణైమేల్=హంస, తూలికాతల్పమందు, కణ్ వళరుం= నిద్రబోయెదు, మామాన్ మగళే=మేనమామకూతురు, మణిక్కదవం= రత్నముల తలుపుయొక్క, తాళ్=గడియను తిఱవాయ్=తెఱవ వలయును, మామీర్=మేనత్తా, అవళై=ఆమెను, ఎళుప్పీరో=లేపగూడదా, ఉన్మగళతాన్= మీ కుమార్తె, ఊమైయో=మూగయా, అన్ఱి=అట్లుగాక, చ్చెవిడో=చెవుడా, అనందలో=ఇప్పుడే లేవ కుందునట్లు నిద్రించినదో, ఏమ=కావలి యుంచ బడినదో, పెరుందుయిల్=దీర్ఘముగ నిద్రించునట్లు, మందిర పట్టాళో= మంత్రించి యుంచబడినదో, మా=అనేకములైన, మాయన్=ఆశ్చర్యగుణ చేష్టితములను గలవాడా, మాదవర్=లక్ష్మికి భర్తగా నుండువాడా, వైగుందన్=వైకుంఠ నాథుడా! ఎన్ఱెన్ఱు=అని యిట్లు, నామం పలవుం=వాని అనంత నామములను, నవిన్ఱు=చెప్పితిమి. ఏల్ ఓర్ ఎంపావాయ్=ఇట్లయినచో యోజించుము. మా అభిప్రాయము ననుసరింపుము.

తా॥ శ్లాఘ్యమైన రత్నఖచిత మగు మేడయం దంతట దీపములు జ్వలింపగా ధూపము పరిమళింప, సుఖశయ్యయందు పవ్వళించి యుండు మామ కూతురా! మణిమయ మగు తలుపు గడియ దీసి రారాదో! అత్తా ఆ బిడ్డను లేపవమ్మా, నీ కూతురు మూగయో లేక చెవుడో? గాఢనిద్రయా. కావలిపెట్టిరా? మైమఱచి నిద్రించు నట్లు మంత్రవాదము చేయ బడినదా? ఈ బిడ్డ మేల్కొనునట్లు భగవన్నామములను అనుసంధింపుడు అని తల్లి చెప్పగా ఇది వరకే సహస్రనామములను అనుసంధించితిమి. మీరును అనుసంధించి లేపుడు అనుచున్నారు.

10. నోత్తు చ్చువర్కం పుకుగిన్ఱ, అమ్మనాయ్।
మాత్తముం తారారో వాశల్ తిఱవాతార్।
నాత్త త్తుళాయ్ముడి నారాయణన్ నమ్మాల్।
పోత్త ప్పఱైతరుం పుణ్ణియనాల్ పణ్డొరునాళ్।
కూత్తత్తిన్ వాయ్ వీళ్ంద కుంబకరుణనుం।
తోత్తుం ఉనక్కే పెరుంతుయిల్ తాన్ తన్దానో।
ఆత్త అనందలుడయాయ్ అరుంగలమే।
తేత్తమాయ్ వన్దు తిఱ వేలోరెమ్బా వాయ్॥

టీకా: నోత్తు=చక్కగా నోము నోచి, చ్చు వర్కంపుగిన్ఱ=సుఖానుభవము జేయు, అమ్మనాయ్=ఓయమ్మా (అని లేపియు మారాడక శయనింపగ), వాశల్=వాకిలి, తిఱవాతార్=తెఱుపక పోయినను (శ్రమ పడుచున్న మిమ్ములను చూచి), మాత్తముం తారారో=ఒక మాటైన మాట్లాడ రాదా యనిన (మీరలు నన్ను నిందించుటకు వాడిట గలడా అనగా నీవు యింట లేడనినను), నాత్త=పరిమళించుచున్న, తుళాయ్ ముడి=తులసి మాలలచే నలంకరింపబడిన, శిరస్సుగల, నారాయణన్=నారాయణుడై, నమ్మాళ్=(ఆశ్రితులమగు) మాచేతపోత్త=మంగళాశాసనము చేయబడి, ప్పఱైదరుం=పురుషార్థము నిచ్చువాడై, ప్పుణ్ణియనాల్=స్థిరధర్మమగు వానిచే, పణ్డొరునాళ్=(రావణుడు పిరాట్టిని విశ్లేషింప జేసిన మునుపటి కాలము నందు), కూత్తత్తిన్=యమునియొక్క, వాయ్=నోటిని, వీళ్ంద=పడిన, కుంబకరుణనుం=కుంభకర్ణుడును, ఉనక్కో=నీకు, తోత్తుం=ఓడిపోయి, పెరుందుయిల్=పెద్దనిద్రను, తాన్=తాను, తన్దానో=నీకు ఇచ్చి పోయెనో అను నట్టి, ఆత్త ఆనందలుడయాయ్=పెద్ద నిద్రగల దాననా! అరుంగలమే=మాకు శిరోభూషణ మైనదానా! తేత్తమాయ్ వన్దు=తడబడక తెలివితో వచ్చి, తిఱ=తలుపుతెఱుపుము. ఏల్ ఓర్ ఎంపావాయ్= ఇట్లయినచో యోజింపుమా! మా అభిప్రాయము ననుసరింపుము.

తా॥ నోము నోచి స్వర్గఫలమును బొందిన రక్షకురాలా తలుపు తెఱపకున్నను ప్రత్యుత్తరము నివ్వరాదా? (తలుపు మూసినచో నోరును? మూయవలయునో ఐశ్వర్యము మించినచో బంధువులను 'ఏమి' అనను గూడదా? పరిమళించు

తులసిని శిరస్సున ధరించి యుండు సర్వవ్యాపకుడగు నారాయణుడైన పరమధార్మికునిచేత పూర్వము యముని నోటబడిన కుంభకర్ణుడును ఓడి నీకే పెద్ద నిద్దురను తానే యిచ్చినాడో? అధికనిద్ర గల దానా! శిరోభూషణమైన దానా? తెలివితో వచ్చి తలుపు తెఱువుమా! అనిరి.

11. పాశురము:

కత్తుక్కఱవై కణంగళ్ పలకఱందు।
శెత్తార్‌తిఱలళియ చ్చెన్రు శెరుచ్చెయ్యుమ్।
కుత్తమ్‌ఒన్రిల్లాద కోవలర్‌దం పొఱ్కొడియే।
పుత్తరవల్ కుల్ పునమయిలే పోదరాయ్।
శుత్తత్తు త్తోళిమార్ ఎల్లారుం వన్దు నిన్
ముత్తం పుగుందు ముగిల్‌వణ్ణన్ పేర్ పాడ।
శిత్తాదే పేశాదే శెల్వప్పెండాట్టి నీ।
ఎత్తుక్కు ఉఱంగుంపొరుళ్ ఏలో రెమ్బా వాయ్॥

టీకా: కత్తుక్కఱవై=దూడలను ఈనిన పశువులు, కణంగళ్‌పల=అనేక సమూహములను, కఱందు=(పాలను) పితికి, శెత్తార్ తిఱలళియ=శత్రువుల బలము మాయునట్లు, శెన్రుశెఱుచ్చెయ్యుం=వెడలి యుద్ధము చేయు, కుత్తమ్ ఒన్రిల్లాద=దోషము ఒకటియులేని, కోవలర్‌దం=గొల్లకులమునకు పొఱ్కొడియే=బంగారుతీగెవంటి దానా, పుత్తరవల్ కుల్=పుట్టలోని సర్పము వంటి నితంబముకల, పునమయిలే=అడవినెమలివంటి దానా! పోదరాయ్= రమ్మా (అందరు వచ్చిరా అనిన చెప్పుచున్నారు), శుత్తత్తుతోళిమార్= బంధుజనములైన సఖులు, ఎల్లారుంవన్దు=ఎల్లరును వచ్చి, నిన్=నీ, ముత్తం పుగుందు=వాకిలిముందు జొచ్చి (చేయుపనిని చెప్పుచున్నారు), ముగిల్ వణ్ణన్=మేఘవర్ణుని, పేర్‌పాడ=తిరునామములను పాడగా, శిత్తాదేపేశాదే= లేచినట్లు గుర్తగు చేష్టయు చేయక, మాటయు మాటాడక, శెల్వప్పెండాట్టి= ఐశ్వర్యముకలదానా! నీ=నీవు, ఎత్తుక్కు ఉఱంగుం పొరుళ్=నిద్రించు అభిప్రాయము ఏమి? ఏల్ ఓర్ ఎంపావాయ్=ఇట్లయినచో యోజించుము. మా అభిప్రాయము ననుసరింపుము.

తా॥ ఈనిన పశువుల మందల ననేకమును పాలు పితికి యుద్ధమున శత్రువుల బలముల నశింపజేసి కొంచె మైనను దోషములేని గోపాలవంశము నకు కోరదగిన లతాంగీ! సర్పము వంటి నితంబముగల దానా! అడవి నెమలివంటిదానా? రమ్ము. బంధుజను లందఱు నీ వాకిట ప్రవేశించి నీలమేఘశ్యాముని తిరునామానుసంధానము చేయగా కదలక పలుకకుండు ఐశ్వర్యవంతురాలా! ఏల నిద్రించు చున్నావు?

12. పాశురము:

కనైత్తు ఇళంకత్తెరుమై కన్ఱుక్కిరంగి।
నినైత్తు ములైవళియే నిన్ఱుపాల్ శోర।
న నైత్తిల్లం శేఱాక్కుం నల్చెల్వన్ తంగాయ్।
పనిత్తలైవీళ నిన్ వాశల్ కడైపత్తి।
శినత్తినాల్ తెన్ ఇలంగైక్కోమానై శ్చెత్త।
మనత్తుక్కు ఇనియానై ప్పాడవుం నీవాయ్తిఱవాయ్।
ఇనిత్తానెళుందిరాయ్ ఈ తెన్న పేరుఱక్కమ్।
అనైత్తిల్లత్తారుం అఱిందు ఏలోరెమ్బావాయ్॥

టీకా: కనైత్తు=(పాలు పితుకు వారు లేనందున చేపుచే) అఱచిఇళంకత్తెరుమై= లేదూడ యెనుము, కన్ఱుక్కు ఇరంగి=దూడయందు కనికరముకలిగి నినైత్తు=తలచి, ములైవళియే=స్తనముల గుండ, నిన్ఱు=స్థిరముగా, పాల్=పాలు, శోర=కారగా, ననైత్తిల్లంశే ఱాక్కుం=తడిసియిల్లు బురదచేయు నల్చెల్వన్=మంచిసంపన్నునియొక్క, తంగాయ్=చెల్లెలా! పనిత్తలై వీళ= మంచు తలపై పడుచుండగా, నిన్=నీ, వాశల్=వాకిలి, కడైపత్తి=గడప పట్టుకొని (ఇట్లు చెప్పుచున్నను పెరు పడు బాధలను చూతమని యాబిడ్డ యూరకుండగా స్త్రీలను బాధించు శ్రీ కృష్ణుని విడిచి స్త్రీలకు రక్షకంబగు శ్రీరామవృత్తాంతము చెప్పిన ఈ బిడ్డ లేచునని చెప్పు చున్నారు.), శినత్తినాల్=కోపముచే, తెన్ఇలంగైక్కోమానై=చూడ దగియుండు లంకేశ్వరుని, శెత్త=సంహరించిన, మనత్తుక్కు=మనస్సుకు, ఇనియానై=ప్రియుని, ప్పాడవుం=పాడినను, నీ=నీ, వాయ్=నోరు, తిఱవాయ్= తెరువవు. ఇనిత్తానెళుందిరాయ్=ఇకనైనను లెమ్మా ఈతెన్న=ఇదియేమి?

పేరుఱక్కమ్=పెనునిద్ర, అనైత్తిల్లత్తారుం=అన్ని యిండ్లవారును, అఱిందు= తెలిసికొనిరి. ఏల్=ఇట్లయినచో, ఓర్= యోజింపుము. ఎంపావాయ్=మా అభిప్రాయము ననుసరింపుము.

తా॥ పాలచేపుచే అఱచున్న మొదటి ఈతగల యెనుము దూడను స్మరించి పొదుగులనుండి పాలుకారగా ఇల్లంతయు బురదయగునట్టి మంచి సంపన్నుని యొక్క చెల్లెలా! మంచుచే తల తడియగా నీ వాకిలి గడపను బట్టుకొని కోపముచే రావణుని సంహరించిన మనఃప్రియుడగు శ్రీరామమూర్తిని గానము చేసినను నీవు నోరు తెఱువవు. ఇకనైనను లెమ్మా! ఇదేమి అధికనిద్రగా నున్నది. సమస్తమైన వారును గుర్తెఱిగిరి అన్ని యిండ్ల వారును తెలిసికొనిరి, పడుచు లందరును నీ వాకిట నుండి పిలుచుచున్నారని అందఱికిని తెలియునులె మ్మనుచున్నారు.

13. పాశురము:

పుళ్ళిన్ వాయ్ కీండానై పొల్లా అరక్కనై।
క్కిళ్ళిక్కళైన్దానై కీర్తిమై ప్పాడిప్పోయ్।
పిళ్ళైగళ్ ఎల్లారుం పావైక్కళం పుక్కార్।
వెళ్ళియెళుందు వియాళముఱంగిత్తు।
పుళ్ళుం శిలుంబినగాణ్ పోదరిక్కణ్ణినాయ్।
కుళ్ళక్కుళిర క్కుడైందు నీరాడాదే।
పళ్ళిక్కిడత్తియో పావాయ్ నీ నన్నాళాల్।
కళ్ళంతవిర్న్దు కలందు ఏల్ ఓర్ ఎంపావాయ్॥

టీకా: పుళ్ళిన్=పక్షివలె వచ్చిన బకాసురుని, వాయ్=నోటిని, కీండానై= చీల్చిన వానిని, పొల్లా అరక్కనై=దుష్టరాక్షసుని, క్కిళ్ళిక్క ళైన్దానై= గిల్లిపాఱవైచిన వానియొక్క కీర్తిమై=చరితమును, పాడి=గానముచేసి, ప్పోయ్=వెడలి, పిళ్ళైగళ్=పిన్నపడుచులు (మనము లేప వలసిన), ఎల్లారుం=అందరును, పావైక్కళం=సంకేతస్థలమునందు, పుక్కార్=ప్రవేశించిరి. వెళ్ళి యెళుందు= శుక్రు -డుదయించెను. వియాళ=గురుడు, ముఱంగిత్తు=అస్తమించెను (మీకు నక్షత్రము లన్నియు శుక్ర గురువులు గానే తోచును అనగా

చెప్పుచున్నారు), పుళ్ళుం=పక్షులును, శిలుంబిన గాణ్=కూయుచు పోవుచున్నవి. పోదరిక్కణ్ణినాయ్=పుష్పమధ్యమున తుమ్మెద లున్నట్లున్న నేత్రములు గలదానా! కుళ్ళక్కుళిర=మిక్కిలి చల్లగా, క్కుడైందు=అవగాహించి, నీరాడాదే=తీర్థమాడక, పళ్ళికిక్కిడత్తియో=శయనమందే నిద్రించుచున్నావే! (కృష్ణస్పర్శ గల పడుకను వాసన చూచుచున్నావా) పావాయ్=మృదు స్వభావముగల, నీ=నీవు, నన్నాళాళ్=ఈ మంచిదిన మందు, (శ్రీకృష్ణునితో జలక్రీడలు సల్పు మనము అతనితోడ గూర్చుండునట్లుచేకూడినది.) కళ్ళంత విర్న్దు=కపటమును విడిచి (కృష్ణగుణచేష్టితములను స్మరించుకొనుచు పరుండి యుండు) కలందు=మాతో కలిసి అనుభవింప జూడుమా! ఏల్=ఇట్లయినచో, ఓర్=యోజించుమా, ఎంపావాయ్=మా అభిప్రాయము ననుసరింపుమా!

తా॥ తెల్లని పుష్పమున నల్లనితుమ్మెదవలె నుండు నేత్రసౌందర్యము గలదానా! పక్షి నోటిని చీల్చిన వానిని శరీరాత్మలను వేఱువఱచినట్లు సీతారాములను వేరు పరచిన కఠినుడగు రావణుని సంహరించిన శ్రీ రాములవారియొక్క చరిత్రమును పడుచు తెల్లరును పాడుచు వెడలి సంకేత స్థలమందు ప్రవేశించిరి. శుక్రుడు ఆకాశమధ్యమునకు వచ్చెను. బృహస్పతి అస్తమించెను. పక్షులు మేతకై కూయుచు బోయినవి. చిన్న దానా! మంచి దినమున కపటము విడిచి మాతో కలసి కృష్ణుని యెడబాయుట వలన కల్గిన తాప మారునట్లు చల్లగ తీర్థ మాడక శయ్యయందే నిద్రించుచున్నావేమి? అనిరి.

## 14. పాశురము:

ఉంగళ్ పుళైక్కడై త్తోట్టత్తు వావియుళ్।
శెంగళునీర్ వాయ్‌నెగిళిందు ఆంబల్‌వాయ్ కూంబినకాణ్।
శెంగల్‌పొడిక్కూఱై వెణ్‌పల్ తవత్తవర్।
తంగళ్ తిరుక్కోయిల్ శంగిదువాన్ పోతందార్।
ఎంగళై మున్నమ్ ఎళుప్పువాన్ వాయ్‌పేశుమ్।
నంగాయ్ ఎళుందిరాయ్ నాణాదాయ్ నావుడయాయ్।
శంగొడు శక్కరం ఏన్దుమ్ తడ క్కైయన్।
పంగయ క్కణ్ణానై ప్పాడు ఏలోరెమ్బావాయ్॥

టీకా: ఉంగళ్=మీయొక్క, పుళైక్కడైత్తోట్టత్తు=పెరటితోటయందలి వావియుళ్=బావిలోని, శెంగళునీర్=ఎఱ్ఱకలువలు, వాయ్ నెగిళిందు=వికసించి, ఆంబల్=నల్లకలువలు, వాయ్కూంబినకాణ్=మూసికొన్నవి, శెంగల్ పొడిక్కూత్తై=కావిరాయిపొడిలో తడిపిన వస్త్రములును, వెణ్పల్=తెల్లనిపళ్లును గల, తవత్తవర్=తపోవేషధారులగు సన్యాసులు, తంగళ్=తమయొక్క, తిరుక్కోయిల్=దేవస్థానములలో, శంగిడువాన్=తిరువారాధన చేయుటకై, పోతందార్=పోవుచున్నారు. (అనగా) (తామసారాధనకాలము సాత్త్వికులకు ప్రమాణమో? అనగా సాత్త్వికమగు నీమాటయే ప్రమాణము కాక పోయెనే? అనుచున్నారు.) ఎంగళై=(స్నానము చేయుటకై యున్న) మమ్మును మున్నమ్=ముందుగ వచ్చి, ఎళుప్పువాన్=లేపునట్లు, వాయ్ పేశుమ్=నోటితో చెప్పి, నంగాయ్=పూర్ణురాలా! నాణాదాయ్=సిగ్గులేనిదానా! ఎళుందిరాయ్= లేవవలయును నావుడయాయ్=నీ మధురమైన సంభాషణమును విన వచ్చితిమి. (అనగా) శంగొడు=శ్రీపాంచజన్యమును శక్కరం=శ్రీసుదర్శనమును, ఏన్దుమ్=ధరించిన వాడై, తడ=ఆజానుబాహువగు క్కైయన్=శ్రీహస్తములు గల వాడై పంగయ=తామర పుష్పములవంటి క్కణ్ణానై= నేత్రములు గలవానిని, ప్పాడు ఏలోరెమ్బావాయ్=గానము చేయువలయును.

తా॥ నే నందఱిని లేపెద నని చెప్పి నిద్రించుచున్న సిగ్గులేనిదానా! మీ పెరటితోటబావిలో ఎఱ్ఱకలువలు వికసించి నల్లకలువలు ముకుళించినవి. కావి వస్త్రములను ధరించి తెల్లని దంతములు గలిగి తపోవేషధారులగు శైవులు తమ తమ దేవస్థానములకు కుంచెకోలలు అను బీగములతో తలుపులు తెఱచు నిమిత్తమై పోవుచున్నారు. మాటనేర్పరియగు పూర్ణురాలా శంఖచక్రములను ధరించిన విశాల మగు హస్తములు గలవాడగు పుండరీకాక్షుని తిరునామానుసంధానము చేయుటకొరకు లెమ్ము అనుచున్నారు.

15. ఎల్లేయిళం కిళియే ఇన్నం ఉఱంగుదియో।
శిల్ ఎన్ఱు అళైయేల్ మిన్ నంగైమీర్ పోదరుకిన్ఱేన్।
వల్లై ఉన్ కట్టురైకళ్ పణ్డే ఉన్ వాయ్ అఱిదుమ్।

వల్లీర్కళ్ నీంగళే నానేదాన్ ఆయిడుగ।
ఒల్లై నీ పోదాయ్ ఉనక్కెన్న వేఱుడైయై।
ఎల్లారుం పోందారో పోన్దార్ పోన్దు ఎణ్ణిక్కొళ్।
వల్లానై కొన్ఱానై మాత్తారై మాత్తు అళిక్క।
వల్లానై మాయనై ప్పాడు ఏలోరెమ్బావాయ్॥

టీకా: ఎల్లేయిళంకిళియే=ఓహో! లేతచిలుకా! ఇన్నం=ఇంకను, ఉఱంగుదియో=నిద్రించుచున్నావో (అనిన), నంగైమీర్=పూర్ణు లారా శిల్ ఎన్ఱు=చివుక్కునట్లు అళైయేల్ మిన్=పిలువకుడు. పోదరుకిన్ఱేన్=వచ్చుచున్నాను (అనిన), వల్లై=మాట్లాడుటలో సమర్థురాలగు, ఉన్ కట్టురైకళ్=నీ చతురపుమాటలను, ఉన్ వాయ్=నీ నోటిని, పణ్డే=ముందే, అఱిదుమ్=ఎఱుగుదుము. (అనగా) నీంగళే=మీరలే. వల్లీర్కళ్=మాటలయందు సమర్థులు, నానేదాన్=నేనే, ఆయిడుగ=అగుగాక అని చెప్పి, (మీకు చేయవలసినదేమన) నీ=నీవు, ఒల్లై=మాసమూహమున, పోదాయ్=శీఘ్రముగ వచ్చి, నిల్వ వలయును. ఉనక్కెన్న=నీకు ఏమి? వేఱుడైయై=ప్రత్యేకాను భవము? (అని అడుగగా) ఎల్లారుం పోందారో=అందరును వచ్చిరో, పోన్దార్=వచ్చినారు, పోన్దు=వచ్చి, ఎణ్ణిక్కొళ్=లెక్క బెట్టుకొనుము. (అనిన) వల్లానై=బలిష్ఠమగు కువల యాపీడమను ఏనుగును, కొన్ఱానై=చంపినవాడై, మాత్తారై=కంసుడు మొదలగు శత్రువులయొక్క మాత్తు=మదమును అళిక్క=నశింపజేయుటకు వల్లానై=సమర్థుడై, మాయనై=గొల్లవదుచుల మాయలో పడజేయు వానిని, ప్పాడు ఏలోరెమ్బావాయ్=గానము చేయుటకు.

తా॥ చిలుకపలుకులవంటి పలుకులు కలదానా? ఇంకను నిద్రించుచున్నావేమి? అని లేపుటకు వచ్చిన గోపికలు అడుగగా పూర్ణులారా! చివ్వున పిలువకుడు; వచ్చుచున్నాను. (అని లోపలనున్న గోపిక చెప్పెను.) నీవు మాటనేర్పరి యని మునుపే మాకు తెలియును. (అని బైటనున్నవారు అనిరి.) మీరే మాటనేర్పరులు లేక నేనేకానిమ్ము. ఇప్పుడు మీకు చేయవలసినదేమి? అని లోపలనున్న గోపిక అడుగగా నీవు మా గోష్ఠికి రమ్ము. నీ కేమి వేఱైన అనుభవము అని (బైటనున్నవారు అనిరి.) అందరును వచ్చిరా? అని (లోపల నున్న గోపిక అడిగెను.) వచ్చిరి; వచ్చి లెక్క బెట్టుకొమ్ము అని బైటనున్న వారు అనిరి. మనము చేయవలసిన దేమని లోపలనున్న

గోపిక అడిగెను. బైటనున్న వారు 'బలముగల కువలయాపీడము అను ఏనుగును కంసాదిశత్రువులను సంహరించిన అతిమానుషచేష్టి తములు గల శ్రీకృష్ణగుణములను పాడుటకుగా' అని యనుచున్నారు.

16. నాయకనాయ్నిన్ఱ నందగోపనుడైయ।
కోయిల్ కాప్పానే కొడి త్తోన్ఱుమ్ తోరణ।
వాయిల్ కాప్పానే మణిక్కదవమ్ తాళ్ తిఱవాయ్।
ఆయర్ శిఱుమియరో ముక్కు అఱై పఱై।
మాయన్ మణివణ్ణన్ నెన్నలే వాయ్ నేర్న్దాన్।
తూయోమాయ్ వన్దోమ్ తుయిలెళ ప్పాడువాన్।
వాయాల్ మున్నంమున్నం మాత్తాదే అమ్మా నీ।
నేయ నిలైక్కదవం నీక్కు ఏలోరెమ్బా వాయ్॥

టీకా: నాయకనాయ్-నిన్ఱ=(ముందు) లేచినవారు నిద్రించు చున్నవారిని లేపగా అందరును గూడి పోయి) మాకు స్వామిగా నున్న నందగోపనుడైయ=శ్రీ నందగోపుల యొక్క, కోయిల్=తిరుమాళిగను, కాప్పానే=కాపాడువాడా! కొడి=టెక్కెము, త్తోన్ఱుమ్=ప్రకాశించుచున్న, తోరణ=తోరణములుకట్టి యుండు, వాయిల్=(రెండవ) ద్వారమును, కాప్పానే=కాచియుండువాడా! మణిక్కదవమ్=సొగసైన తలుపుయొక్క, తాళ్=గడియను, తిఱవాయ్= తెరువుము (ప్రవేశింపజేయవలయును అనగానే పూతనవంటి వారేమో, మిమ్ము లోపల ప్రవేశింప చేయుటకు భయముగా నున్నది అనిన) ఆయర్=(కుడి ఎడమ తెలియని) గొల్లకులమున బుట్టిన, శిఱుమియరో ముక్కు=చిన్న పడుచులమగు మాకు, మాయన్=ఆశ్చర్యచేష్టితములు గల, మణి వణ్ణన్=నీలరత్నవర్ణుడగు సర్వేశ్వరుడు, అఱై=శబ్దించెడు, పఱై=వాద్యమును ఇప్పించెద నని, నెన్నలే=నిన్ననే, వాయ్ నేర్న్దాన్= ఆనతిచ్చెను (అనగా వాడు చెప్పినను మీరు ప్రయోజనాంతరపరులుగదా అనిన) తూయోమాయ్=అనన్యప్రయోజనులమై, తుయిలెళ=నిద్రనుండి లేచునట్లు, ప్పాడువాన్=మేల్కొలుపులు పాడుటకు, వన్దోమ్= వచ్చియున్నాము. అమ్మా=స్వామీ! మున్నం మున్నం=ముందు ముందుగా, వాయాల్=నీ నోటిచే, మాత్తాదే= ఆటంక పరచకుండవలెను. నేయ=చేరి

యుండెడి, నిలైక్కదవం=పొందికగా నున్న తలుపును, నీ=నీవే, నీక్కు= తెఱవవలయును, ఏల్ ఓర్ ఎంపావాయ్=ఇట్లయినచో యోజింపుము; మా అభిప్రాయముననుసరింపుము.

తా॥ నాయకుడగు నందగోపాలుని గృహరక్షకుడా! ధ్వజముచే ప్రకాశించు చుండు తోరణములతో గూడిన ద్వారపుకాపలివాడా! రత్నమయమగు తలుపు తెఱువుము. కపటము తెలియని గొల్ల పిన్న పడుచులకు వాద్య విశేషమును ఆశ్చర్యగుణచేష్టితుడును, నీలమణిచ్ఛాయ గలవాడు నగు శ్రీకృష్ణుడు నిన్ననే యిచ్చునట్లు వచించెను. పరిశుద్ధులమై మేల్కొలుపులు పాడుటకై వచ్చితిమి. నీవు మనస్సున ఏమి తలంచినను ముందుముందు నోటితో ఆటంకపఱచకుము. స్వామీనీవే పొందికగల స్థిర కవాటమును తెఱువుము.

17. అమ్బరమే తణ్ణీరే శోఱే అఱమ్ శెయ్యుం।
ఎంబెరుమాన్ నందగోపాలా ఎళుందిరాయ్।
కొమ్బనార్క్కెల్లాం కొళున్దే కులవిళక్కే।
ఎంబెరుమాట్టియశోదాయ్ అఱివురాయ్।
అమ్బరం ఊడరుత్తు ఓంగి ఉలకు అళంద।
ఉమ్బర్ కోమానే ఉఱంగాదు ఎళున్దిరాయ్।
శెంపొన్ కళల్ అడిచ్చెల్వా బలదేవా।
ఉంబియుం నీయుం ఉఱంగు ఏల్ ఓర్ ఎంపావాయ్॥

టీకా: అమ్బరమే=వస్త్రిమును, తణ్ణీరే=చల్లనితీర్థమును, శోఱే=ప్రసాదమును అఱమ్=ధర్మబుద్ధితో, శెయ్యుం=దానముచేయు నట్టి, ఎంబెరుమాన్= మాకు స్వామియైన, నందగోపాలా=శ్రీనందగోపాలుడా, ఎళుందిరాయ్= లేవవలయును, కొమ్బనార్క్కెల్లామ్=ప్రబ్బలిచెట్లవంటి స్త్రీల కందరికిని, కొళున్దే=చిగురైనదానా! కులవిళక్కే=కులదీపమా! ఎంబెరుమాట్టి=మాకు స్వామిని యగు, యశోదాయ్=యశోదాదేవీ, అఱివురాయ్=లేవ వలయును అమ్బరం=ఆకాశ మంతయు, ఊడరుత్తు=మధ్యభేదించుకొని, ఓంగి=(పరమ పదము వరకు) పెరిగి, ఉలకు=(సమస్త) లోకములను, అళంద= కొలుచుటచేత, ఉమ్బర్=దేవతలకు, కోమానే=రాజైనవాడా! ఉఱంగాదు=

నిద్రింపక, ఎళున్దిరాయ్=లేవపలయును, (అనిన వాడు లేపకుండగా ముందుగ బలరాముని లేపు క్రమము తప్పితి మని), శెంపొన్=ఎఱ్ఱబంగారుతో చేయబడిన, కళల్=బిరుదు పెండరము గల, అడి=శ్రీపాదములుగల, చ్చెల్వా=బలదేవా=శ్రీమంతుడ వగు బలదేవా, ఉంబియుం=నీ సోదరుడగు శ్రీకృష్ణుడును, నీయుం=(వానికి లోబడి యుండు) నీవును, ఉఱంగు= నిద్రింపకుండ వలయును, ఏల్ ఓర్ ఎంపావాయ్=ఇట్లయినచో యోజింపుము. మా అభిప్రాయము ననుసరింపుము.

తా॥ వస్త్ర, తీర్థ, ప్రసాదములను దానము చేసెడు మాస్వామి యగు నందగోపాలా! మేల్కొనుమా! లతాంగులకు చిగురైనదియు, కుల ప్రదీపమును మా స్వామిని యగు యశోదా! మేల్కాంచుమా! ఆకాశావకాశమును భేదించుకొని పెరిగి సమస్త లోకములను కొలిచిన దేవాధి దేవుడా! నీ తమ్ముడును, నీవును నిద్రింపక మేల్కొనవలయు ననుచున్నారు.

18. ఉందు మద కళిత్తన్ ఓడాద తోళ్వలియన్।
నందగోపాలన్ మరుమకళే నప్పిన్నాయ్।
కందం కమళుం కుళలీ కడైతిఱవాయ్।
వన్దు ఎంగుం కోళి అళైత్తనకాణ్ మాదవి।
ప్పన్దల్ మేల్ పల్కాల్ కుయిలి నంగళ్ కూవినకాణ్।
పన్దు అర్ విరలి ఉన్ మైత్తునన్ పేర్పాడ।
శెందామరై క్కైయాల్ శీర్ అర్ వళై ఒళిప్ప।
వన్దు తిఱవాయ్ మగి ళిందు ఏలోరెమ్బావాయ్॥

టీకా: మద=మదజలము, ఉందు=స్రవించు, కళిత్తన్=ఏన్గువంటి బలముగల ఓడాద=శత్రుబలము చూచి వెనుదీయని, తోళ్ వలియన్=భుజ బలము కలవాడగు, నందగోపాలన్=శ్రీ నంద గోపుల యొక్క, మరుమకళే= కోడలైన, కందం=పరిమళము, కమజుం=వీచు చుండు, కుజలీ=తల వెంట్రుకలు గల దానా, నప్పిన్నాయ్=నీళాదేవి, కడైతిఱవాయ్=తలుపు తెఱువుమా యనిన (నేను లేచుటకు తెల్లవారినదా అనగా), కోడి=కోళ్లు ఎంగుం=అంతటను, వన్దు=వచ్చి, అళైత్తనకాణ్=కూయుచున్నవి (అదియునుగాక), మాదవి=మాధవీ లతయొక్క, ప్పన్దల్ మేల్=పందిరిమీద,

కుయిలి నంగళ్=కోకిల గుంపులు, పల్ కాల్=పలుమారు, కూవినకాణ్=కూయుచున్నవి చూడుమా! (అని చెప్పి), పన్దు=చెండైనది, ఆర్=పొందియుండెడు, విరలి=వేళ్లు గలదానా! మైత్తునన్=మేనరికపు సంబంధు లగు మీ దిరుపురును సల్లాపము లాడునపుడు, ఉన్=నీపక్ష మందుండి, పేర్‌పాడ=వానితిరునామముల పాడుట కనుగుణముగ, శీర్ ఆర్=సౌందర్య మతిశయించి యుండు, వళై=చేతి కంకణాది ఆభరణములు, ఒళిప్ప=శబ్దించునట్లు, వన్దు=(నడచి) వచ్చి, శెందామరై క్కైయాల్=ఎఱ్ఱతామరపుష్పము వంటి చేతితో, మగిళిందు ఏల్ ఓర్ ఎంపావాయ్=సంతోషముతో, తిఱవాయ్=తలుపు తెఱువుమా!

తా॥ మదగజమువంటి వాడును, ఓడని భుజబలముగల వాడు నగు నందగోపాలునికి కోడలగు నీళాదేవీ! పరిమళించు చుండు శిరోజములు గలదానా! తలుపు గడియను తీయుమా! కోళ్లు అంతటను కూయుచున్నవి సుమీ! పూల గురువిందతీగెల పందిళ్ళపై కోకిల సమూహములు కూయుచున్నవి సుమీ! బంతిచే నిండియున్న వ్రేళ్ళు కలదానా! (అనిన మీరు వచ్చిన పనియే మనిన) నీ ప్రియుని నామంబులు పాడుటకు (అట్లయిన తలుపు తెఱచుకొని రండు అనిన విని) ఎఱ్ఱతామరల వంటి శ్రీ హస్తమున కంకణాద్యాభరణములు ఘోషింపగ నీవే వచ్చి తలుపు తెఱువుమా! అనుచున్నారు.

19. కుత్తువిళక్కు ఎఱియ కోట్టుక్కాల్ కట్టిల్ మేల్।
మెత్తెన్ఱ పంచ శయనత్తిన్ మేల్ ఏఱి।
కొత్తు అలర్ పూంగుళల్ నప్పిన్నై కొంగైమేల్।
వైత్తుక్కిడందమలర్ మార్‌పా వాయ్ తిఱవాయ్।
మైత్తడం కణ్ణినాయ్ నీ ఉన్‌మణాళనై।
ఎత్తనై పోదుమ్ తుయిలెళ వొట్టాయిగాణ్।
ఎత్తనై యేలుమ్ పిరివు ఆత్తకిల్లాయాల్।
తత్తువమన్ఱు తకవు ఏలో రెమ్బావాయ్॥

టీకా: కుత్తువిళక్కు=గుత్తిదీపములు, ఎఱియ=నలుప్రక్కల వెల్గుచుండగా, కోట్టుక్కాల్=ఏన్గుదంతములచే చేయబడిన కాళ్ళు గల, కట్టిల్ మేల్=

మంచముమీద, మెత్తైన్ద=మృదువైన, పంచ=అయిదుగుణములు, గల శయనత్తిన్=పరుపు యొక్క, మేల్=పైన, ఏఱి=ఎక్కియుండి, కొత్తు= గుత్తులు గుత్తులుగ, అలర్=వికసించిన, పూంగుళల్= పూలను ధరించిన కేశభారము గల, నప్పిన్నై=నీళాదేవియొక్క, కొంగై మేల్=స్తనముల మీదుగా, వైత్తు=ఉంచి, కిడంద=యున్న, మలర్=వికసించిన, మార్పా=వక్షఃస్థలము గలవాడా! వాయ్ తిఱవాయ్=నోరు తెరచి ఒక పలుకు పలుకరాదా (అనిన వాడు నోరు తెరచి మాట్లాడబోప నీళాదేవి మాట్లాడ వద్దని కనుసైగ చేయుటను చూచి), మైత్తడం కణ్ణినాయ్=కాటుకచే నలంకృతమగు నేత్రములు గల్గి, నీడన్‌మణాళనై=నీవు నీయొక్క భర్తయగుశ్రీకృష్ణుని, ఎత్తనైపోదుమ్=ఒక్కక్షణకాల మైననను, తుయిలెళ=నిద్రమేల్కొన, వొట్టాయిగాణ్=ఒప్పవు సుమా ఇట్టులొనర్చుట, ఎత్తనైయేలుమ్= క్షణకాల మైనను, పిరివు=వాడు ఎడబాయుటను, ఆత్త కిల్లాయ్ ఆల్=సహింపని నీళాదేవి, తత్తువమన్ఱు=నీ స్వరూపమునకు తగదు, తకవు=నీ స్వభావమునకు, తగదు; ఏల్ ఓర్ ఎంపావాయ్= ఇట్లయినచో యోజింపుము.

తా॥ దీపములు వెలుగుచుండగ మంచముపై సొగసు,చల్లదనము,మృదుత్వము పరిమళము ధావళ్యమును అను అయిదుగుణములు గల శయ్యమీద పుష్పములకు పరిమళమును గల్గజేయు తల వెండ్రుకలుకల నీళాదేవి యొక్క స్తనప్రదేశమందు శయనించినవాడా! నోరు తెరచి 'చింతింపవలదు' అని ఒకపలుకు పలుక రాదా! కాటుకతో కూడిన విశాలనేత్రములు కల నప్పినపిరాట్టీ! నీవు నీ ప్రాణనాథుని యెంత ప్రొద్దైనను నిదుర మేల్కొననీయవు. క్షణమైనను విశ్లేషమును సహింపజాలవు. ఆశ్చర్యము. ఇది నీ స్వరూపస్వభావములకు తగదుసుమా!

20. ముప్పత్తుమూవర్ అమరర్కు మున్ శెన్ఱు।
కప్పం తవిర్కుం కలియే తుయిలెళాయ్।
శెప్పముడైయాయ్ తిఱలుడైయాయ్ శెత్తార్కు।
వెప్పం కొడుక్కుం విమలా తుయిలెళాయ్।
శెప్పు అన్న మెన్‌ములై శెవ్వాయ్ శిఱుమరుంగుల్।
నప్పిన్నై నంగాయ్ తిరువే తుయిలెళాయ్।

ఉక్కముం తట్టొళియుం తన్దు ఉన్ మణాళనై।
ఇప్పోదే ఎమ్మై నీరాట్టేలోరెమ్బావాయ్॥

టీకా: ముప్పత్తుమూవర్=ముప్పదిమూడు విధములగు, అమరర్కు=దేవతలకు, మున్=ముందే (దుఃఖము కల్గనీయక), శెన్రు=(వారు తలచిన స్థలములకు) పోయికప్పం=వారి వణకును, తవిర్కుం=పోగొట్టదగిన, కలియే=బలము కలవాడా! తుయిల్ ఎళాయ్=నిద్ర నుండి లేచి రమ్ము, శెప్పముడయాయ్= ఆశ్రితరక్షకుడవై, తిఱలుడైయాయ్=వారి విరోధములను పోగొట్టునట్టి బలముగల వాడవై, శెత్తార్క్కు=వారి విరోధులకు, వెప్పం కొడుక్కుం= దుఃఖమును (వణకును) కలుగజేయునట్టి, విమలా=పరిశుద్ధుడా! తుయిల్ ఎళాయ్=నిద్రనుండి మేల్కొనవలయును, శెప్పు అన్న=బంగారుకలశమును బోలిన, మెన్ములై=మృదువైన స్తనములును, శెవ్వాయ్=ఎఱ్ఱని అధరమును, శిఱు మరుంగుల్=సూక్ష్మమగు నడుమును గల, నప్పిన్నై=నప్పిన్నయను పేరుగల, నంగాయ్=పూర్ణురాలా, తిరువే=శ్రీమహాలక్ష్మివంటిదానా! తుయిల్ ఎళాయ్=నిద్ర నుండి మేల్కొని, ఉక్కముం=ఆలపట్టమును (మా నోముకు ఉపకరణములగు), తట్టొళియుం=కంచుటద్దమును, తన్దు= ఇచ్చి, ఉన్=నీ యొక్క, మణాళనై=నాయకుని(నిత్యకళ్యాణపురుషుని), ఇప్పోదే=ఇపుడే, (విరహముచే కృశించిన), ఎమ్మై=మమ్ము, నీరాట్టు=స్నాన మొనర్చుమా, ఏ లోరెమ్బావాయ్=ఇట్లయినచో యోచింపుము.

తా॥ ముప్పదిమూడుకోట్ల దేవతలకును, ముందుగా బోయి వారి భయమును బోగొట్టు బలశాలీ! నిదుర మేల్కొనుము. ఆశ్రితరక్షణ సామర్థ్యము గలవాడా! శత్రువులకు దుఃఖమును జనింపజేయు నిర్మలుడా నిదురమేల్కొనుము. (ఇట్లు లేపియు వాడు మాఱు మాట పలుకమిచే మరల నీళాదేవిని లేపుచున్నారు.) కలశమువంటి మృదుస్తనములును ఎఱ్ఱని యధరమును, సన్నని నడుమును గల పూర్ణురాలగు నీళాదేవి! శ్రీమహాలక్ష్మి! మేల్కొనుమా! లేచి ఏమి చేయవలయు ననిన జెప్పుచున్నారు. ఆలపట్టమును, అద్దమును ఇచ్చి నీ నాయకుని మమ్ములను ఇప్పుడే స్నానము చేయింపుము.

21. ఏత్తకలంగళ్ ఎదిర్ పొంగి మీదళిప్ప।
మాత్తాదే పాల్ శొరియుమ్ వళ్ళల్ పెరుం పశుక్కళ్।

ఆత్త ప్పడైత్తాన్ మకనే అటివుళాయ్।
ఊత్తముడైయాయ్ పెరియాయ్ ఉలకినిల్।
తోత్తమాయ్నిన్ర శుడరే తుయిల్ ఎళాయ్।
మాత్తార్ ఉనక్కు వలితులైందు ఉన్ వాశల్ కణ్।
ఆత్తాదు వన్దు ఉన్నడి పణియుమాపోలే।
పోత్తి యామ్ వన్దోమ్ పుకళుందు ఏలోరెంబావాయ్॥

టీకా: ఏత్తకలంగళ్=పాలకొఱకు ఉంచిన భాండములు, ఎదిర్‌పొంగి=ఎదురుగా పొంగి, మీదళిప్ప=పొరలునట్లు, మాత్తాదే=ఎడతెగక, పాల్=పాలను, శొరియుమ్=వర్షించునట్టి, వళ్లల్=ఔదార్యముగల, పెరుం=బలిసియుండు పశుక్కళ్=పశువులను, ఆత్త=లెక్కలేనన్ని, ప్పడైత్తాన్=పొందినవానియొక్క, మకనే=కుమారుడా! అటివుళాయ్=మేల్కొనుమా! ఊత్తముడైయాయ్= వేద ప్రతిపాద్యుడై పెరియాయ్=నీ చేతను తెలియ శక్యముగాక, ఉలకినిల్= లోకమందు, తోత్తమాయ్ నిన్ర=(ఆశ్రితపక్షపాతము ప్రకాశించునట్లు) అవతరించిన, శుడరే=తేజోరూపుడా, తుయిల్ ఎళాయ్=మేల్కొనవలయును! మాత్తార్=శత్రువులు, ఉనక్కు=నీయొక్క (బలమునకు), వలితులైందు= బలహీనులై, ఉన్ వాశల్ కణ్=నీవాకిటను, ఆత్తాదు=సహింపజాలక, వన్దు=వచ్చి, ఉన్ అడి=నీపాదములయందు, పణియు మాప్పోలే= పడియుండునట్లు, పోత్తి=మంగళాశాసనము చేయుటకు, యామ్=మేము (దాసులము), వన్దోమ్=వచ్చియుంటిమి, పుకళుందు=స్తోత్ర మొనర్చి, ఏలోరెంబావాయ్=ఇట్లయినచో యోజింపుము.

తా॥ ఉంచిన భాండము లన్నియు నిండి పొర్లునట్లు విడువక పాలిచ్చు నట్టి ఔదార్యముగల గొప్ప పశువులను ఆర్జించిన వాని పుత్రుడా! మాకొఱకై నిదుర మేల్కొన వలయును. దృఢ ప్రమాణ సిద్ధుడై, దృఢ ప్రమాణమగు వేదముచేతను తెలియ నశక్యమగు మహిమగలవాడై, లోకమం దవతరించిన తేజోమయుడా! మేల్కొనుమా! శత్రువులు నీకు ఓడి నీవాకిట సహింప శక్తిలేనివారై వచ్చి నీపాదము లందు నమస్కరించునట్లు దాసుల మగు మేము స్తుతించి మంగళాశాసనము చేయుచు వచ్చి యాశ్రయించితిమి.

22. అంగణ్ మా ఞాలత్తు అరశర్ అపిమాన।
బంగమాయ్ వందు నిన్‌పళ్ళిక్కట్టిఱ్కీళే।
శంగం ఇరుప్పార్ పోల్ వందు తలైప్పెయ్ తోమ్।
కింగిణి వాయ్‌చ్చెయ్‌ద తామరై ప్పూప్పోలే।
శెన్‌గణ్ శిఱిచ్చిఱితే ఎమ్మేల్ విళియావో।
తింగళుం ఆదిత్తియనుమ్ ఎళుందార్ ప్పోల్।
అన్‌గణ్ ఇరండుం గొండు ఎంగళ్ మేల్ నోక్కుదియేల్।
ఎంగళ్ మేల్ శాపం ఇళందు ఎలోరెమ్బావాయ్॥

టీకా: అంగణ్=అందమైు, విశాలమగు, మా ఞాలత్తు=మహత్తగు భూమినేలిన, అరశర్=రాజులైనవారు, అపిమాన=అహంకారమును, బంగమాయ్ వందు=పోగొట్టుకొనివచ్చి, నిన్=నీ, పళ్ళిక్కట్టి ఱ్కీజే=సింహాసనమునకు క్రిందుగా, శంగం=గుంపులుగ వచ్చి, ఇరుప్పార్ పోల్=ఉన్నవారివలె, వందు=వచ్చి, తలై ప్పెయ్ తోమ్=సమీపింప గల్గితిమి, కింగిణివాయ్ చ్చెయ్‌ద=చిన్న గజ్జెల నోళ్ళ వలె వికసించిన, తామరై=తామర, ప్పూప్పోలే=పూవు వలె, శెన్ కణ్=ఎఱ్ఱనగు నేత్రములు (వాత్సల్యముచే), శిఱిచ్చెఱితే=కొంచెము కొంచెముగా, ఎమ్మేల్=ఆశ్రితులగు మాయందు, విళియావో=వ్యాపింప జేయవే, తింగళుం=చంద్రుడును, ఆదిత్తియనుమ్=సూర్యుడును, ఎళుందార్ ప్పోల్=ఉదయించినట్లు, అన్‌కణ్=సొగసైన కన్నులు, ఇరండుంగొండు=రెంటితోను, ఎంగళ్‌మేల్=మా విషయమందు, నోక్కుది యేల్=కటాక్షించి నట్లయిున, ఎంగళ్ మేల్=మా యొక్క, శాపం=వ్యసనము (అనుభవించియే తీరవలసినది), ఇళిందు=నశించిపోవును, ఏలోరెమ్బావాయ్=ఇట్లయినచో యోచింపుము.

తా॥ ఈ మహాపృథ్విని పాలించిన రాజులు అహంకారమును విడిచి వచ్చి దేవర వారి సన్నిధియందు గుంపులుగ నున్నట్లు మేమును వచ్చి చేరితిమి. చిన్నగజ్జెల వలె వికసించిన తామరపుష్పము వలె నుండు నేత్రములతో కొంచెము కొంచెముగ మమ్ములను కటాక్షింప వలదా? సూర్యచంద్రు లుదయించినట్లు రెండు నేత్రములతో మమ్ములను కటాక్షించిన యెడల మాయొక్క పాపము లన్నియు పోవును.

23. మారి మలైముళంజిల్ మన్ని క్కిడందు ఉఱంగుం।
శీరియ శింగం అఱివుత్తు త్తీవిళిత్తు।
వేరి మయిర్ పొంగ ఎప్పాడుం పేర్ందు ఉదరి।
మూరి నిమిర్ందు ముళంగి-ప్పుఱప్పట్టు।
పోదురుమాపోలే నీ పూవై ప్పూవణ్ణా వున్।
కోయిల్ నిన్ఱు ఇంగనే పోందరుళి కోప్పుడైయ।
శీరియ సింగాసనత్తు ఇరున్దు యామ్ వన్ద।
కారియమ్ ఆరాయ్ందు అరుళ్ ఏలోరెమ్బావాయ్॥

టీకా: మారి=వర్షాకాలమందు, మలై=పర్వతముయొక్క ముళంజిల్=గుహ యందు, మన్ని=దృఢముగ పొంది, క్కిడందు=శయనించి, ఉఱంగుం=నిద్రించెడు, శీరియ శింగం=శౌర్యముగల సింహము, అఱివుత్తు=మేలుకొని, త్తీవిళిత్తు= ఉగ్రముగా చూచి, వేరి మయిర్ పొంగ=పరిమళము గలవెంద్రుకలు నిగుడగా, ఎప్పాడుం=నలుప్రక్కలను, పేర్దు=కదలి, ఉదరి=దేహమును దులుపుకొని, మూరి=బాగుగా, నిమిర్ందు=విఱ్ఱవీగి, ముళంగి=ఘోషించి, ప్పుఱప్పట్టు=బయల్పడి, పోదరు మా పోలే=వచ్చునట్లు, నీ=నీవు, పూవై ప్పూవణ్ణా=కానుగపూలవంటి చాయగలవాడా! వున్=నీ యొక్క, కోయిల్ నిన్ఱు= గృహమునుండి, ఇంగనే పోందరుళి=ఇట్లు వచ్చి, కోప్పుడైయ=జయముగల, శీరియ=శ్రేష్ఠమైన, సింగాసనత్తు=సింహాసనమున, ఇరున్దు=కూర్చుండి, యామ్=మేము, వన్ద=వచ్చిన, కారియమ్=కార్యమును ఆరాయ్ందు=విచారించి, అరుళ్=కృపజేయుము, ఏలోరెమ్బావాయ్= ఇట్లయినచో యోజింపుము.

తా॥ వర్షాకాలమున కొండగుహ యందు దిట్టముగా శయనించి నిద్రించు మృగరాజగు సింహము మేలుకొని భయంకరముగ జూచి వాసనగల రోమములు నిగుడుకొనగ, నలుప్రక్కల దేహమును దులుపుకొని పొడవుగా సాగి గర్జించి బయలు దేరి వచ్చునట్లు అతసీపుష్పచ్ఛాయగల నీవు నీ గృహమునుండి యిక్కడకు వచ్చి జయశీలమగు మేలైన సింహాసనమున గూర్చుండి మాయొక్క పనులను విచారించి కృపజేయవలయును అనుచున్నారు.

24. అన్రు ఇవ్వులగమ్ అళందాయ్ అడి పోట్రి!
శెన్రు అంగు తెన్నిలంగై శెట్రాయ్ తిఱల్ పోట్రి!
పొన్ర చ్చగడం ఉదైత్తాయ్ పుగళ్ పోట్రి!
కన్రు కుణిలా ఎఱిందాయ్ కళల్ పోట్రి!
కున్రు కుడైయా ఎడుత్తాయ్ కుణమ్ పోట్రి!
వెన్రు పగై కెడుక్కుమ్ నిన్ కైయిల్ వేల్ పోట్రి!
ఎన్రెన్రు ఉన్ శేవగమే ఏత్తి పఱై కొళ్వాన్।
ఇన్రు యామ్ వన్దోమ్ ఇరంగు ఏలోరెమ్బావాయ్॥

టీకా: అన్రు=ఆనాడు (తన లోకమును బలిచక్రవర్తి అపహరింప దేవతలు శ్రమపడుచున్ననాడు) ఇవ్వులకమ్=ఈ లోకమును, అళందాయ్=రెండడుగులచే కొలుచుకొన్న వానియొక్క అడి=శ్రీపాదములకు, పోట్రి=మంగళమగుగాక అంగు=సీతాదేవి, నెడ బాపిన నీచుడగు రావణదున్న స్థలమునకు, శెన్రు=వెళ్ళి, తెన్ ఇలంగై=సొగసైన కోట గల లంకానగర మందుండు దుష్ట, రాక్షసులను శెత్తాయ్=నిరసించిన వానియొక్క, తిఱల్= భుజ బలమునకు, పోట్రి=మంగళము కలుగవలయును, పొన్ర=కట్టువీడి రూపు నశించునట్లు, చ్చగడం=శకటాసురుని, ఉదైత్తాయ్=తన్ని సంహరించిన, వానియొక్క, పుకళ్=పొగడ్తకు, పోట్రి=మంగళముకలుగవయును. కన్రు=వత్సాసురుని, కుణిలా=బంతి కట్టిన కట్టగా గొని (కపిత్థాసురునిపై), ఎఱిందాయ్=పాదమును వెనుకనుంచుకొని విసిరివేసిన, కళల్=శ్రీపాదమునకు, పోట్రి=మంగళము కలుగవలయును. కున్రు=గోవర్ధనమును, కుడైయా= గొడుగుగా, ఎడుత్తాయ్=ఎత్తి రక్షించిన, కుణమ్=మంచిగుణము నకు, పోట్రి=మంగళము కలుగ వలయును. వెన్రు=వేరుతో, పకై=శత్రువును, కెడుక్కుమ్=నశింప జేయునట్టి, నిన్=దేవరవారియొక్క, కైయిల్=చేతనుండు, వేల్=బల్లెమునకు, పోట్రి=మంగళము కలుగవలయును. ఎన్రెన్రు=ఈ ప్రకారములుగ, ఉన్=నీయొక్క, శేవగమే=వీర చరిత్రమునే, ఏత్తి=స్తుతించి, పఱై=నిన్ను, కొళ్వాన్=అనుభవించుటకొరకు, ఇన్రు=ఈనాడు (బంధువులయు ఊరి వారలయు సమ్మతి గల్గిన నాడు), యామ్=మేము (బంధులచే బహుకాలముగ శ్రమపడుచు) వన్దోమ్=వచ్చితిమి (మిమ్ములనెడబాసి

జీవింపలేక), ఇరంగు=కృప చేయవలయును. ఏలోరెమ్బావాయ్=ఇట్లయినచో యోచింపుము.

తా॥ ఆనాడు దేవతలనిమిత్తమై ఈలోకమును గొలిచిన శ్రీపాదములకు మంగళమగుగాక! లంకానగరమునకు దండెత్తి వెడలి రాక్షసులను సంహరించిన బలమునకు మంగళము అగుగాక! శకటాసురుని తన్ని నశింప జేసిన కీర్తికి మంగళ మగుగాక! దూడయై వచ్చిన రాక్షసుని, వెలగపండు రూపముగా వచ్చిన మఱియొక రాక్షసుని మీద విసిరి వేయునపుడు పొంకముగా నుంచుకొన్న శ్రీపాదములు మంగళముగా నుండుగాక! గొల్లలు ఇంద్రునికి పెట్టు పొంగలిని శ్రీకృష్ణుడు గోవర్ధనమునకు ఉంచుడని గొల్లలకు ఆజ్ఞ చేయగా వారట్లు చేయుటచే ఇంద్రుడు కోపించి ఏడుదినములు రాళ్ళవాన కురియించగ శ్రీకృష్ణుడు గోవర్ధనమును గొడుగుగా నెత్తి గొల్లలను గోవులను రక్షించిన అట్టి గుణవిశేషమునకు మంగళము కలుగవలయును. శత్రునాశకమగు దేవరవారి బల్లెము క్షేమముగా నుండవలయును అని యీప్రకారముగా దేవరవారి పరాక్రమమును పొగడి పురుషార్థములను లభించుటకు నేడు మేము వచ్చితిమి; కృప జేయుము అనుచున్నారు.

25. ఒరుత్తి మగనాయ్ పిఱందు ఓరిరవిల్
ఒరుత్తి మగనాయ్ ఒళిత్తువళర
తరిక్కిలానాగి త్తాన్ తీంగునినైంద
కరుత్తై ప్పిళైపిత్తు కంజన్ వయిత్తిల్
నెరుప్పు ఎన్న నిన్ఱ నెడుమాలే ఉన్నై
అరుతిత్తు వందోమ్ పఱైతరుదియాగిల్
తిరుత్తక్క శెల్వముమ్ శేవగముమ్ యామ్ పాడి
వరుత్తుముమ్ తీర్న్దు మగిళిందు ఏలోరెంబావాయ్

టీకా: ఒరుత్తియ=అసమానయగు దేవకీదేవికి, మగనాయ్=బిడ్డడై, పిఱందు= అవతరించి, ఓరి రవిల్=సాటిలేని, అర్ధరాత్రియందు, ఒరుత్తి మగనాయ్=యశోదా దేవికి కుమారుడుగా, ఒళిత్తువళం=దాగి పెరుగుచు రాగా, తరిక్కిలా నాగి=సహింపనివాడై, తాన్=తాను, తీంగునినైంద=

చెడుగును తలచి యుండిన, కరుత్తై=తలంపును, ప్పిళైప్పిత్తు=వ్యర్థమగునట్లు, కంజన్=కంసుని, వయిత్తిన్=వాని గర్భమందు, నెరుప్పు ఎన్న=నిప్పుమంట అనునట్లు, నిన్ర=నిల్చినవాడైన, నేడుమాలే=ఆశ్రితవ్యామోహము గలవాడా! ఉన్నై=నీ యొద్ద, అరుత్తిత్తు=పురుషార్థమును ప్రార్థించి, వందోమ్=వచ్చి ఆశ్రయించితిమి. పఱైతరుదియాగిల్=మా యుద్దేశ్యము చేయు వాడవైతివేని, తిరుత్తక్క=తాయార్లకు కోరదగిన, శెల్వముమ్=సంపత్తును, శేవగముమ్=దానిని కాపాడు నట్టి వీర్యమును, యామ్=మేము ప్రీతితో గానము చేసి, వరుత్తముమ్=నిన్నెడ బాసిన శ్రమము, తీర్న్దు=తొలగి, మకిళిందు= సంతోషించినవారము వలయునుగా ఏలో రెంబావాయ్=ఇట్లయినచో యోజింపుము.

తా॥ శ్రీ కృష్ణుడు దేవకీదేవికి బిడ్డయై యవతరించి అర్థరాత్రిలో యశోదా దేవికి పుత్రుడై రహస్యముగ పెరుగుచుండగా ఓర్వజాలని వాడై, శ్రీకృష్ణుని చంపవలయునను కంసుని చెడుతలంపును వ్యర్థము చేసి వాని కడుపు నందు నిప్పుమంట వలె నుండువాడును, ఆశ్రితుల యందు అధికవ్యామోహము గలవాడా! నిన్ను పురుషార్థము కొరకై ప్రార్థించితిమి. పురుషార్థమును కృప జేయువాడవైతివేని శ్రీమహాలక్ష్మి ప్రార్థించు సంపదను, ఆ సంపదకు రక్షక మగు వీర్యమును మేము లభించి ప్రీతితో గానము జేసి నిన్నెడబాసినందువలన గల్గిన శ్రమతీరి సంతోషింతు మనుచున్నారు.

26. మాలే మణివణ్ణా మార్గళి-నీ రాడువాన్।
మేలైయార్ శెయ్వనగళ్ వేండువన కేట్టియేల్।
ఞాలత్తై యెల్లాం నడుంగ మురల్వన।
పాలన్న వణ్ణత్తు ఉన్ పాంచశన్నియమే।
పోల్వన శంగంగళ్ ప్పోయిప్పాడుడైయనవే।
శాలప్పెరుమ్ పఱైయే పల్లాండిశైప్పారే।
కోలవిళక్కే కొడియే విదానమే।
ఆలినిలైయాలి అరుళ్ ఎలోరెంబావాయ్॥

టీకా: మాలే=ఆశ్రితవిషయమున వ్యామోహము గలవాడా! మణివణ్ణా=ఇంద్రనీలము వంటి తిరుమేను గలవాడా! మార్గళి=మార్గశిరమాసమున, నీరాడువాన్= స్నానము చేయుటకు, మేలైయార్=పెద్దలు, శెయ్‌వనకళ్=చేయుకార్యములు, వేండువన=వలయునని, కేట్టియేల్=వింటివేని, ఞాలత్తైయెల్లాం=భూమి యంతయు, నడుంగ=అదరునట్లు, మురల్వన=ఘోషించునట్లు, పాలన్న= పాలవంటి, వణ్ణత్తు=వర్ణముగల, ఉన్=నీయొక్క, పాంచశన్నియమే= పాంచజన్యమును, పోల్వన=పోలినటువంటి, శంగంగళ్=శంఖములు, ప్పోయిపాడు డైయనవే=విశాలముగలయవియై, శాలప్పెరుమ్=మిక్కిలి పెద్దదైన, పఱైయే=వాద్యవిశేషమును, పల్లాండి శెప్పారే=మంగళాశాసనము పాడువారును, కోలవిళక్కే=మంగళదీపమును, కొడియే=ధ్వజమును, వితానమే=మేలుకట్టును, ఆలినిలైయాయ్=వటపత్రశాయి యగు సర్వేశ్వరా! అరుళ్=కృప జేయుమా! ఏలోరెంబావాయ్=ఇట్లయినచో యోజింపుము.

తా॥ తన్నాశ్రయించిన వారియందు అధికప్రేమకలవాడవై నీల మణి వంటి తిరుమేను కలవాడా! లేక ముంగొంగునందు ముడి వేసికొన్న రత్నమువలె సులభుడైన వాడా! అని సంబోధింపగ, మీ రుద్దేశించిన కార్యము చెప్పు డనిన చెప్పు చున్నారు. మార్గశిరమాసమున స్నానము చేయుటకు పెద్దలు చేయు కార్యములను వింటివేని భూమి యదురునట్లు శబ్దించు తెల్లని శ్రీపాంచ జన్యము వంటి శంఖములును, మిక్కిలి గొప్పదియగు వాద్య విశేషమును, మంగళాశాసనము చేయువారును, మంగళదీపమును, ధ్వజమును మేలుకట్టు మొదలగునవి ప్రార్థింపగా స్వామి ఆలకించి, పాంచజన్యమువంటి శంఖములు లేవు. పాంచజన్యమే పుచ్చుకొను డనియు తనయొద్ద నుండు వాద్యమును, మంగళా శాసనమునకు పెరియాళ్వార్ల వంటి వారు అనేకులు చిక్కరు గనుక వారినిన్నీ, మంగళదీపమునకు నీళాదేవినిన్నీధ్వజమునకు గరుత్మంతుని, మేలు కట్టునకు పీతాంబరమును పుచ్చుకొనుడు అని స్వామి ఆనతీయగా గోపికలు ఇవి ఒక్కొక్కటి కాదు; అనేకములు కావలయునని అడుగగా స్వామి కాని కార్యము ఎట్లు అగును అనిన నీకు శక్యముగాని కార్యము కలదా? చిన్నదేహమును ధరించి సమస్తలోకములను అట్టి దేహమం దుంచుకొని ఒక మఱ్ఱియాకుపై శయనించిన యట్టి అఘటితఘటనా సామర్థ్యము గల వటపత్రశాయీ!

నీ వల్లకాని కార్యము ఏమి యున్నది? మా యభీష్టమును కృపజేయుమా అనుచున్నారు.

27. కూడారై వెల్లుం శీర్ కోవిందా ఉన్దన్నై।
ప్పాడి ప్పఱైకొండు యామ్ పెరు శెమ్మానమ్।
నాడు పుకళుం పరిశినాల్ నన్ఱాక।
శూడగమే తోళ్వళైయే తోడె శెవిప్పూవే।
పాడగమే నెన్ననైయ పల్ కలనుమ్ యామ్అణివోమ్।
ఆడైయుడుప్పోం అదన్ పిన్నే పాల్ శోఱు।
మూడ నెయ్ పెయ్దు ముళంగై వళ్వార।
కూడియిరుందు కుళిరిందు ఏలోరెంబావాయ్॥

టీకా: కూడారై=శత్రువులను, వెల్లుం=జయించునట్టి, శీర్=కల్యాణగుణములుగల, కోవిందా=గోవుల నానందింప జేయువాడా! ఉన్దన్నై=దేవరవారిని, పాడి= స్తోత్రముజేసి, పఱైకొండు=ప్రాప్యమును లభించి; యామ్=మేము, పెరు=లభించునట్టి, శమ్మానమ్=బహుమానములు, నాడు=లోకమువారు పుకళుం=పొగడెడు, పరిశినాల్=సన్మానముచే, నన్ఱాక=బాగుగా, శూడగమే= చేతి ఆభరణము, నెన్ననైయ=అని చెప్పబడు, పల్ కలనుమ్=అనేక ఆభరణములను, యామ్=మేము, అణివోయ్=ధరింప గలవారము, ఆడై యుడుప్పోం=మంచి వస్త్రములు ధరింప గలవారము, అదన్ పిన్నే=వాని వెనుక, పాల్ శోఱు=పాలతో సాదము, మూడ=మునుగునట్లు, నెయ్=నెయ్యి, పెయ్దు=ఉంచి, ముళంగై=మోచేతియందు, వళివార=కారునట్లు, కూడియిరుందు=అందరును కూడి యుండి, కుళిరిందు=సుఖింపవలయును, ఏలోరెంబావాయ్=ఇట్లయినచో యోజించుము!

తా॥ తనతో కూడని వారిని గెల్చునట్టి సుగుణసంపద గల గోరక్షకుడా! నీ కళ్యాణగుణములను గానము చేసి నోముకు కావలసిన ఉపకరణములను లభించి పొందవలసిన పురుషార్థమును బొంది మేము లభించెడి సన్మానములు లోకులు పొగడు నట్టి ప్రకారముగ లెస్సగు హస్తాభరణమును, కడియములును, కమ్మలు, కర్ణపుష్పములు, పాదాభరణము మొదలగు అనేక ఆభరణములను, మంచి వస్త్రములను ధరింతుము. వాని వెనుక

పాలన్నము మునుగునట్లు నేయియుంచి మోచేతి వరకు కారునట్లు దేవరవారితో నందరము కూడియుండి సుఖించ వలయును.

28. కఱవైకళ్ పిన్ శెన్రు కానం శేర్న్దు ఉణ్బోం।
అఱివు ఒన్రుం ఇల్లాద ఆయ్క్కులత్తు ఉందన్నై।
పిఱవి పిఱందనై పుణ్ణియం యాం ఉడైయోం।
కుఱైవు ఒన్రు మిల్లాద కోవిందా ఉందన్నోడు।
ఉఱవేల్ నమక్కు ఇంగు ఒళిక్క ఒళియాతు।
అఱియాద పిళ్ళైకళోం అన్బినాల్ ఉన్దన్నై।
శిఱు పేర్ అళైత్తనవుం శీఱియరుళాదే।
ఇఱైవా నీతారాయ్ పఱై ఏలోరెంబావాయ్॥

టీకా: కఱవైకళ్=పశువుల యొక్క, పిన్ శెన్రు=వెంబడిపోయి, కానం=అడవిని, శేర్న్దు=ప్రవేశించి, ఉణ్బోం=జీవించువారము, అఱివు=జ్ఞానము, ఒన్రుం ఇల్లాద=కొంచెమైననులేని, ఆయ్క్కులత్తు=గొల్లకులమందు, ఉందన్నై=దేవర వారి యొక్క, పిఱవి=జన్మము, పిఱందనై=కల్గునట్లు లభించిన, పుణ్ణియం= ఉపాయమును, యాం=మేము, ఉడైయోం=కలవారము, కుఱైవు=కొఱత, ఒన్రు మిల్లాద=కొంచెమైనను లేకుండెడు, కోవిందా=గోవిందా! ఉందన్నోడు= నీతో, ఉఱవేల్=సంబంధము, నమక్కు=మనకు, ఇంగు=ఇక్కడ, ఒళిక్క ఒళియాతు=తొలగ ద్రోచినను తొలగదు. అఱియాద=తెలివిలేని, పిళ్ళై కళోం=ఆడుబిడ్డలము, అన్బినాల్=ప్రేమచే, ఉందన్నై=దేవరవారిని, శిఱు పేర్=చిన్న పేరుచే, అళైత్తనవుం=పిలిచినందులకు, శీఱియరుళాదే= కోపగించుకొనక, ఇఱైవా=స్వామీ, నీతారాయ్=నీవు కృపజేయవలయును. పఱై=ప్రాప్యమును, ఏలోరెంబావాయ్=ఇట్లయినచో యోచింపుము.

తా॥ పశువులవెంబడి అడవినిజేరి జీవించు వారము. తెలివి యేమియు లేని గొల్లకులము నందు దేవరవారియొక్క జన్మము కల్గునట్టి పుణ్యము గలవారము అగుదుము. ఏవిధముచేతను కొంచె మైనను గోపాలుడా! దేవరవారితో సంబంధము తొలగ ద్రోసికొనజూచినను తొలగునది కాదు. తెలివిలేని ఆడుబిడ్డలము. ప్రేమముప దేవరవారిని తక్కువగా పిలుచుట

మొదలైన వానినిగుఱించి కోపముజెందక సర్వస్వామి యైన వాడా!మా యిష్టపురుషార్థమును కృపజేయువలయును అనుచున్నారు.

29. శిత్తం శిరుకాలే వందు ఉన్నై శేవిత్తు ఉన్।
పొత్తామరై అడియే పోత్తుం పొరుళ్ కేళాయ్।
పెత్తం మేయ్త్తు ఉణ్ణుం కులత్తిల్ పిఱన్దు నీ।
కుత్తేవల్ ఎంగళై క్కొళ్ళామల్ పోగాదు।
ఎత్తైప్పఱైకొళ్వాన్ అన్టుకాణ్ కోవిందా।
ఎత్తైక్కుం ఏళేళు పిఱవిక్కుం ఉందన్నోడు।
ఉత్తోమే యావోమ్ ఉనక్కే నామ్ ఆళ్ శెయ్వోం।
మత్తై నమ్ కామంగళ్ మాత్తు ఏలోరెమ్బావాయ్॥

టీకా: శిత్తం శిరుకాలే=మిక్కిలి ప్రాతఃకాలమందు, వందు=వచ్చి (అందరును), ఉన్నై=దేవరవారిని, శేవిత్తు=సేవించి, ఉన్=నీయొక్క, పొత్తామరై=కోరదగిన తామరవలె నుండు, అడియే=పాదార విందములను, పోత్తుం= మంగళా శాసనము చేసెదు, పొరుళ్=అభిప్రాయమును, కేళాయ్=వినుమా, పెత్తం=పశువులను, మేయ్త్తు=మేపి, ఉణ్ణుం=భుజించెడి, కులత్తిల్= వంశమందు, పిఱన్దు=అతరించిన, నీ=నీవు, కుత్తేవల్=అంతరంగ కైంకర్యములందు, ఎంగళై=దాసభూతులగు మమ్ములను, కొళ్ళామల్= అంగీకరింపక, పోగాదు=పోగూడదు, ఎత్తైపఱైకొళ్వాన్=నేడు వాద్యవిశేషమును పుచ్చుకొని పోవువారము అన్టుకాణ్=కాదుసుమీ కోవిందా=గోవిందుడా! ఎత్తైక్కుం=సర్వకాలమందును, ఏళేళు=ఏడేడు, పిఱవిక్కుం=జన్మలకును, ఉందన్నోడు=దేవరవారితో, ఉత్తోమేయావోమ్= శేషభూతులమైఉండగలవారము. ఉనక్కే=దేవరవారికే, నామ్=మేము, ఆళ్శెయ్వోం=దాస్యము చేయగల వారము, మత్తై=ఇతరమైన, నమ్=మాయొక్క, కామంగళ్= అభీష్టములను, మాత్తు=పోగొట్టుము, ఏలోరెంపావాయ్=ఇట్లయినచో యోజింపుము!

తా॥ అత్యంతప్రాతఃకాలమున వచ్చి దేవరవారిని సేవించి, బంగారు తామరపుష్పము వంటి శ్రీపాదములకు మంగళాశాసనము చేయు నభిప్రాయము వినుమా! పశువులను మేపి భుజించు కులంబున బుట్టిన నీవు అంతరంగకైంకర్యంబు

లను మావలన అంగీకరింపక పోగూడదు. నేడు ఒకప్రయోజనమును సాధించుకొని పోవుటకు వచ్చిన వారము కాము. మనోభావము తెలిసికొనని కులమందు బుట్టినందున, తెలివితక్కువ వాడా! ఎప్పటికిని ఏడేడుజన్మాలకును దేవరవారి సంబంధులమే అగుదుము. దేవరవారికే కైంకర్యము చేయుదుము. ఇతరములగు మా కోరికలను తొలగింపుము.

30. వంగక్కడల్ కడైన్ద మాతవనై క్కేశవనై।
తింగళ్ తిరుముగత్తు శేయిళైయార్ శెన్టు ఇఱైఞ్జి।
అంగు అప్పఱై కొండ ఆత్తై అణిపుదువై।
పైమ్ కమల త్తణ్ తెరియల్ పట్టు పిరాన్ కోదైశొన్న।
శంగత్తమిళ్ మాలై ముప్పదుం తప్పామే।
ఇంగు ఇప్పరిశు ఉరైప్పార్ ఈరి రందు మాల్ వరై త్తోళ్।
శెమ్ కణ్ తిరుముగత్తు శెల్వాలా త్తిరుమాలాల్।
ఎంగుం తిరువరుళ్ పెఱ్ఱు ఇన్బురువర్ ఎమ్బావాయ్॥

టీకా: వంగక్కడల్=ఓడలు గల సముద్రమును, కడైన్ద=చిలికిన, మాతవనై=శ్రియఃపతిని, కేశవనై=కేశిని సంహరించిన శ్రీకృష్ణుని, తింగళ్=చంద్రునివంటి తిరుముగత్తు=తిరుముఖమండలము గల, శేయిళైయార్=విలక్షణమైన ఆభరణములు గల స్త్రీలు, శెన్టు=వెళ్ళి, ఇఱైఞ్జి=స్తుతించి, అంగు= తిరువాయ్ప్పాడి, యందు అప్పఱై=ఆ ప్రాప్యమును, కొండ=లభించిన, ఆత్తై=ప్రకారమును, అణిపుదువై=భూమికి అలంకారమగు శ్రీవిల్లిపుత్తూరులో, పైమ్=కోరదగిన, కమలత్తు=తామరమణులచే కట్టబడిన, తణ్=శ్రమహరమగు, తెరియల్=మాలికను గల, పట్టర్ పిరాన్=బ్రాహ్మణోత్తములగు పెరియాళ్వార్ల, కోదై=కూతురగు ఆండాళ్ళు, శొన్న=చెప్పిన, శంగత్తమిళ్=సంఘమగు ద్రావిడ భాషయై, మాలై=పాశురరూపమగు మాలికయైన, ముప్పదుం= ముప్పదియు, తప్పామే=తప్పక, ఇంగు=ఈ, ఈరిరందు=నాలుగైన, మాల్= విస్తారమైన, వరై=పర్వతములవలె నుండు, త్తోళ్=భుజములను, శెమ్=ఎఱ్ఱనై యుండు, కణ్=నేత్రములను, తిరుముగత్తు=తిరుముఖమునుగల, శెల్వా=ఉభయవిభూతి నాయకుడైన, త్తిరుమాలాల్=శ్రియఃపతిచే, ఎంగుం=సర్వ ప్రదేశములను, తిరువరుళ్=ఉపమానములేని అధికమైనకృపను, పెఱ్ఱు=లభించి,

ఇన్బురువర్=ఆనందముతో కూడిన, వారై యుందురు. ఎమ్బావాయ్=
ఇట్లయినచో యోజింపుము!

తా॥ ఓడలతోగూడిన సముద్రమును చిలికినట్టి వాడును, శ్రీవల్లభుడును, కేశిని సంహరించిన స్వామిని చంద్రముఖులై విలక్షణాభరణములు గల గోపికలు పోయి స్తోత్రముచేసి వ్రేపల్లె యందు నోముకు కావలసిన అంగములను పురుషార్థములను లభించిన ప్రకారమును, అలంకారమైన శ్రీవిల్లిపుత్తూరులో రమణీయమగు చల్లనిమాలికగల పెరియాళ్వార్లకుమార్తె ఆనతిచ్చిన సంఘముగానున్న ద్రవిడమాలిక ద్రవిడవిద్వాంసులసమూహములు అంగీకరించియున్న లేక వ్రేపల్లెలోని గోపికలు గుంపులు గుంపులుగా అనుభవించిన ప్రబంధము నందలి ముప్పదిపాశురములలో ఒక్కటిని గూడ విడువక ఈకాలమున లేక సంసారమున పఠించువారు. నాలుగు విశాల పర్వతములతో సమానములగు భుజములును, ఎఱ్ఱని కన్నులునుగల శ్రీముఖమును గల శ్రియఃపతి యొక్క ఉభయ విభూతులందును సాదృశ్యము లేని పరమకృపను లభించి ఆనందించువారై యుందురు.

ఆండాళ్ దివ్యతిరువడి కళే శరణమ్

# నాయ్చ్చియార్ తిరుమొళి

## అవతారిక

శ్రీ పెరియాళ్వార్ల కొమార్తె యగు శ్రీఆండాళ్ సాధించినవి రెండు ప్రబంధములు. అందు మొదటిది తిరుప్పావై ముప్పది పాశురములు. రెండవది నాచ్చియార్ తిరుమొళి నూట నలువది మూడు పాశురములు. ఇందు మొదటి ప్రబంధమగు తిరుప్పావున"పుణ్ణియమ్ యాముడైయోమ్" (నీతో కలిసి పుట్టిన పుణ్యము గలవారము) అని (ప్రాపకస్వీకారమొనర్చి,) 'ఉనక్కేనామాట్చెయ్‌వోమ్' (నీకే కైంకర్య మొనర్తుము) అని ప్రాప్యమును

నిష్కర్షించిరి. ఇట్టి విశ్వాసమే ప్రపన్నునకు కావలసినది. ప్రపన్నుడు విశ్వాస పూర్ణుడై యున్నను, సర్వేశ్వరుడు ప్రపన్నుని రక్షణమున బద్ధ కంకణుడై యున్నను, రక్షణమున ఆలస్య మగుచున్నదేమి! చేతనుని యందొక పుణ్యవిశేషమును జూచి రక్షించుద మనుకొని యున్నగదా! సర్వేశ్వరుడు ఆలస్య మొనర్చుట; సర్వేశ్వరుడు నిరపేక్ష రక్షకుడు. ప్రపన్నుడు పరిగ్రహించిన సాధనము ఫలముతో వ్యభిచారము లేని యట్లు సిద్ధమై యున్నది. ఇట్లున్నను, ఫలము లభింపక పోవుటచే యుక్తాయుక్త వివేకమును కోల్పోయి, ప్రేమించిన వారి పాట్లిట్టి వేకదా యని కలతపడిన మనస్సుతో, నెడబాసిన వారిని కలుపుటయే స్వభావముగ కలవా డనెడి యాశచే మన్మథుని కాళ్ళపై పడుచున్నదీమె సపరివారుడగు మన్మథునాశ్రయించిన కార్యపూర్తి త్వరగ కాగలదని, వాని తమ్ముడగు సాంబునిగూడ నాశ్రయించు చున్నది. తిరుప్పావు నందలి గోపికానుకరణమే యిందును చేయబడెను.

ఇట్లు కలత పడిన మనస్సుతో దేవతాంతరముల నాశ్రయింపదగునా? యనిన; అయోధ్యాపట్టణమున నున్న ప్రజ లెల్లరును రామచంద్రుని క్షేమము గోరి 'సర్వాన్ దేవాన్ నమస్యన్తి' అని అందరు దేవతల కాళ్ళపై నను పడిరి. 'భావోనాన్యత్ర గచ్ఛతి' పరమ పదము నందును నా మనసు పోదనిన ఆంజనేయులు 'నమోస్తువాచస్పతయే' అనెనుగదా! అయినచో అజ్ఞానకార్యము విడువతగినది కదా! యనిన; కర్మమూలముగ వచ్చెడి యజ్ఞానము విడువ తగినది గాని, జ్ఞానపరిపాక మగు నజ్ఞానము కావలసినదే. 'యయౌచ కాచిత్ ప్రేమాన్ధా' యని ప్రేమకార్య మిట్లే గదా! యుండునది. బుద్ధి పూర్వకముగా మన్మథుని ఆశ్రయించు చున్నదేమి? యనినచో "రజోరాగాత్మకం విద్ధి" (రజోగుణము అనురాగమునకు కారణముగా తెలియుము) (భగవద్గీత 14-7) యనిరి గదా! సాత్త్వికాగ్రేసరులను ఆశ్రయింప దగిన పెరియాళ్వార్ల కుమార్తెయగు నీమె రజోగుణప్రచురు డగు మన్మథుని పాదములపై పడుచున్న దేమి యనిన; నిత్యము ఎడబాసి యుండనట్టి సీతాదేవి రాము నెడబాసి యుండకుండుటకై 'సర్వాన్ దేవాన్ నమస్యన్తి' (రా.అ.2-52) అందరు దేవతల కాళ్ళపై పడెను గదా! ప్రసన్న జనకూటస్థులగు నమ్మాళ్వార్లును 'తెయ్వజ్గాళ్' (తివాయ్ 5-4-8) ఓదేవతలారా! యని దేవతలను ముందుగ నాశ్రయించిరిగదా! అట్లే యీమెయు మన్మథుని ఆశ్రయించుటలో కారణము,

తన శరీరమును చెడగొట్టు కొనిఙైనను ఎడబాసిన వారిని (పార్వతీశివులనువలె) సమకూర్చువా డగుటచేత పెరియాళ్వార్లు ప్రాప్యత్వరచేత, ఒక చంపకము మొగ్గనైనను వటపత్రశాయికి సమర్పింప వలయు ననుకొనిరి. పెరియాళ్వార్లు ఆశ్రయించినది సాత్విక దేవత నైనచో, ఆండాళ్ ఆశ్రయించినది రాజసదేవత యగు మన్మథుని గదా! ఆశ్రయించెడి దేవతకు (ఘటకులకు) తగినట్లు గదా అపేక్షితము వెదకి యీయవలసి యుండును. కావున ఆండాళ్ మన్మథునకు ఉమ్మెత, పూవును సమర్పింప నెంచునది.

శ్రీమతేరామానుజాయనమః

నాయ్చ్చియార్ తిరుమొళి - ఆఱవ దశకము

# "వారణ మాయిరమ్"

అవతారిక: క్రిందటి దశకములో కోకిలను చూచి 'నీవువానిని పిలువ వలయును'అని ప్రార్థించు నెపమున తన యొక్క తీరని ఆర్త్యతిశయమును వెలిపుచ్చిన గోదాదేవియొక్క శరీరమును నిలుపవలెనని తలచిన సర్వేశ్వరుడగు శ్రీ కృష్ణుడు ఆమెకు చక్కని స్వప్నమును గల్పించి, ఆస్వప్నమున పాణి గ్రహణోత్సవము మొదలు శేషహోమము, మంగళాపభృథము వరకు జరుగు చర్య లన్నింటిని దర్శింప జేసి యామె మనసును కుదుట పఱచెను. గోదా దేవియు తాను స్వప్నమున దర్శించిన విషయము నెల్లను తన ప్రాణ సఖితో వివరముగ తెల్పుట యీ దశకము నందలి సారాంశము.

1. వారణమా యిరమ్ శూళ్। వలమ్ శెయ్తు।
   నారణ నమ్బి నడక్కిన్ఱానెన్ఱు ఎతిర్।

పూరణ పొఱ్కుడమ్ వైత్తు! ప్పుఱమెఙ్గుమ్।
తోరణమ్ నాట్ట క్కనాక్కణ్డేన్ తోళీనాన్॥

టీకా: తోళీ=ఓచెలీ, నారణ నమ్బి=పరత్వసౌలభ్యపూర్ణుడు, ఆయిరమ్=వేయి వారణమ్=ఏనుగులు శూళ్=చుట్టుకొనగ, వలమ్ శెయ్‌తు=ప్రదక్షిణముగ నడక్కిన్ఱానెన్ఱు=నడచివచ్చు చుండెనని, ఎతిర్=ఎదురుగ, పూరణపొన్ కుడమ్=నింపిన బంగారు కుండలను, వైత్తు=ఉంచి, ప్పుఱమ్ఎఙ్గుమ్=నగరమున నెల్లెడను, తోరణమ్ నాట్ట=తోరణ స్తంభములను నాటినట్లు, నాన్=నేను, క్కనాక్కణ్డేన్=కలను కంటిని.

తా: ఓ! చెలీ సకల కళ్యాణగుణపరిపూర్ణు డగు నారాయణుడు వేలాది యేనుగులతో గూడి ప్రదక్షిణముగ వేంచేయు చుండెనని, వాని కెదురుగ పూర్ణకుంభములను వాకిళ్ళయం దుంచి, పట్టణ మెల్లెడలను తోరణ స్తంభములను నాటినట్లు నేను కలగంటిని.

2. నాళై వతువై మణమెన్ఱు నాళ్ఇట్టు।
పాళై కముకు పరిశుడై ప్పన్దల్-కీళ్।
కోళరి మాతవన్ కోవిన్దన్-ఎన్బానోర్।
కాళైపుకుత క్కనాక్కణ్డేన్ తోళీనాన్॥

టీ. నాళై=రేపు, వతువైమణమన్ఱు=కన్యావివాహ మని, నాళ్ఇట్టు=ముహూర్తమిడి, పాళై=పండ్లగుత్తులుగల, కముకు=పోక చెట్లుగల, పరిశుడై=అందమగు, ప్పన్దల్ కేళ్=పందిరిక్రిందకు, కోళ్అరి=బలమగు సింహమువంటి, మాతవన్= లక్ష్మీపతియగు, కోవిన్దన్ఎన్బాన్=గోవిందుడు అనెడి, ఓర్=ఒక, కాళై= యువకుడు, పుకుత=వచ్చినట్లు, నాన్=నేను, క్కనాక్కణ్డేన్తోళీ=కలను కంటిని చెలీ.

తా: గోదకును శ్రీకృష్ణునకును రేపు వివాహ మని ముహూర్తము నిశ్చయ మొనర్చ, పండ్లగుత్తులతో నిండిన పోకచెట్లచే నలంకరింపబడిన పందిరి క్రిందకు నరహరి వచ్చెను, మాధవుడు వచ్చెను, గోవిందుడు వచ్చెను, అని వాని పేర్లను జెప్పుచుండ, నొకయువకుడు ప్రవేశించినట్లు ఓ చెలీ! నేను కలను గంటిని.

3. ఇన్దిరనుళ్ళిట్ట। తేవర్కుళ్ళామ్ మెల్లామ్।
వన్దిరున్దు ఎన్నై। మకళ్ పేశి మన్దిరిత్తు।
మన్దిరక్కోడి ఉడుత్తి। మణమాలై।
అన్దరి శూట్ట। క్కనాక్కణ్డేన్ తోళీ నాన్॥

టీ.: ఇన్దిరనుళ్ళిట్ట=ఇంద్రుడు మొదలగు, తేవర్కుళ్ళామ్ ఎల్లామ్=దేవతా సమూహ మంతయు, వన్దిరున్దు=వచ్చియుండి, ఎన్నై=నన్ను, మకళ్ పేశి=వధువుగా చెప్పి, మన్దిరిత్తు=ఆశీర్వదింప, అన్దిరి=ఆడు, బిడ్డ యగు దుర్గ, మన్దిరక్కోడి= మంత్రించిన వస్త్రమును, ఉడుత్తి=ధరింపజేసి, మణమాలై=కళ్యాణమాలను, శూట్ట=చుట్టగా, తోళీ=ఓచెలీ, నాన్=నేను, క్కనాక్కణ్డేన్=కలను గంటిని.

తా: ఇంద్రాదిదేవత లెల్లరును వచ్చి నన్ను శ్రీకృష్ణుని సతిగా చెప్పుచు వివాహ మంత్రములతో నాశీర్వదింపగా, ఆడుబిడ్డయగు దుర్గయు మంత్రించిన వస్త్రమును, కళ్యాణమాలను ధరింపజేసినట్లు ఓ చెలీ! నేను కలను గంటిని.

4. నాల్తిశై తీర్థమ్ కొణర్న్దు। నని నల్కి।
పార్ప్పన చ్చిట్టర్ కళ్। పల్లార్ ఎడుత్తేత్తి।
పూప్పునైకణ్ణి। ప్పునితనోడు ఎన్తన్నై।
కాప్పు నాణ్ కట్ట। క్కనాక్కణ్డేన్ తోళీ నాన్॥

టీకా: పల్లార్=అనేకులు, ప్పార్ప్పన చిట్టర్ కళ్=బ్రాహ్మణశ్రేష్ఠులు, నాల్తిశై=నాల్గు దిక్కులను, తీర్థమ్=పుణ్యతీర్థమును, కొణర్న్దు=కొనితెచ్చి, ననినల్కి=అనేక పర్యాయములు (ప్రోక్షించి), ఎడుత్తు ఏత్తి=ఉచ్చై స్స్వరమున మంగళాశాసన మొనర్చి, పూప్పునైకణ్ణి=పూలచే కట్టబడిన మాల ధరించిన, ప్పునితనోడు=పవిత్రుడగు కృష్ణునితో, ఎన్తన్నై=నన్ను, కాప్పు నాణ్= రక్షాబంధమును, కట్ట=కట్టగా, తోళీ=ఓచెలీ, నాన్=నేను, క్కనాక్కణ్డేన్=కలను గంటిని.

తా:- శిష్టులగు బ్రాహ్మణోత్తములు అనేకులు పలుదెసల నుండియు పవిత్రోదకమును దెచ్చి స్వస్తివాచకములతో ప్రోక్షించి, పుష్పమాలాలంకృతుడగు శ్రీ కృష్ణునికిని నాకును రక్షాబంధన మొనర్ప నేను కలగంటినే చెలీ!

5. కతిరొళి తీపమ్ కలశమ్ ఉడన్ ఏన్ది!
శతిర్ ఇళ మంగైయర్ తామ్ వన్దు ఎతిర్ కొళ్ళ!
మతురై యార్ మన్ననడినిలై తొట్టెజ్గుమ్!
అతిర ప్పుకుత క్కనాక్కణ్డేన్ తోళీ నాన్!!

టీకా: శతిర్ ఇళ=చతురలును, యౌవనులు నగుమంగైయర్తామ్=స్త్రీ లెల్లరును, కతిర్ ఒళి=సూర్యకాంతి సమమగు, తీపమ్=దీపములను, కలశమ్ఉడన్ఏన్ది= కలశములను చేతియందు ధరించి, వన్దు=వచ్చి, ఎతిర్కొళ్ళ=ఎదుర్కొనగా, మతురైయార్ మన్నన్=మధురాధిపతి యగు కృష్ణుడు, అడినిలైతొట్టు= పాదుకలను ధరించి, ఎజ్గుమ్=భూమి యంతయు, అతిర ప్పుకుత=అదరు నట్లు రాగా, నాన్=నేను, తోళీ=ఓ చెలీ! క్కనాక్కణ్డేన్=కలగంటిని.

తా: సూర్యకాంతి సమమగు మిక్కిలి ప్రకాశము గల మంగళదీపములను, మంగళకలశములను, చేత ధరించి, మిక్కిలి చాతుర్యముగల యౌవనులగు పలువురు స్త్రీలువచ్చి యెదుర్కొనగా, మధురాధిపతి యగు శ్రీ కృష్ణుడు పాదుకలను ధరించి భూమి యదరునట్లు వచ్చినట్లుగ నో చెలీ! నేను కలగంటిని.

6. మత్తళమ్ కొట్ట వరి శంగమ్ నిన్నూత!
ముత్తుడై త్తామమ్ నిరై తాళ్న్ద పన్దల్ కీళ్!
మైత్తునన్ నంబి మతుశూతన్ వన్దు ఎన్నై!
కైత్తలమ్ పత్త క్కనాక్కణ్డేన్ తోళీ నాన్!!

టీకా: మత్తళమ్ కొట్ట=మద్దెలలు కొట్టగా, వరి శంగమ్=దక్షిణావర్తశంఖములు, నిన్ను ఊత=స్థిరముగా ఊదగా, ముత్తుడై త్తామమ్=ముత్యముల మాలలు, నిరైతాళ్న్ద=నిండుగ వ్రేలాడుచున్న, పన్దల్ కీళ్=పందిర క్రింద, మైత్తునన్ నంబి=మేనమరది యగు కళ్యాణ పూర్ణుడగు, మతుశూతన్=మధు సూదనుడు, వన్దు=వచ్చి, ఎన్నై=నన్ను, కై త్తలమ్పత్త=చేతిని పట్టినట్లు తోళీ=ఓ చెలీ, నాన్=నేను క్కనాక్కణ్డేన్=కలను కంటిని.

తా: ఓ!చెలీ ! మద్దెలలు శంఖములును మ్రోగు చుండగా,ముత్యపు మాలలు వ్రేలాడు చున్న పందిరి క్రిందకు మధుసూదనుడు వచ్చి నా చేయి పట్టినట్లు కల గంటిని.

7. వాయ్‌నల్లార్ నల్ల మఱైఓతి మన్దిరత్తాల్।
పాశుఇలై న్నాణల్ పడుత్తు ప్పరితి వైత్తు।
కాయ్‌శిన మా కళిఱుఅన్నాన్ ఎన్‌కైప్పత్తి।
తీ వలమ్ శెయ్య క్కనాక్కణ్డేన్ తోళ్ నాన్॥

టీకా: వాయ్ నల్లార్=సుస్వరము గల సమర్థులు, నల్ల=విలక్షణముగ, మఱై ఓతి=వేదములనుజెప్పి, మన్దిరత్తాల్=మంత్రములచేత, పాశు ఇలై=పచ్చని ఆకులుగల, నాణల్=దర్భలు, పడుత్తు=అగ్నిచుట్టును ఉంచి, ప్పరితి వైత్తు=సమిధల నుంచగా, కాయ్ శిన=మిక్కిలి కోపము గల, మా=గొప్ప కళిఱు అన్నాన్=ఏనుగువంటి మదము గల కృష్ణుడు, ఎన్ కై ప్పత్తి=నా చేతిని పట్టుకొని, తీ వలమ్ శెయ్య=అగ్నిప్రదక్షిణ మొనర్చినట్లు, తోళ్=ఓ చెలీ! నాన్=నేను, క్కనాక్కణ్డేన్=కలగంటిని.

తా: ఓచెలీ! వేదాధ్యయనశీలురగు బ్రాహ్మణోత్తములు సుస్వరములతో మంత్రముల నుచ్చరించుచు అగ్నిహోత్రము చుట్టును దర్భలను పరచి సమిధలతో హోమ మొనర్చుచుండగా మదగజమువంటి శ్రీకృష్ణుడు వచ్చి నా చేతిని పట్టుకొని అగ్ని ప్రదక్షిణమొనర్చినట్లు నేను కలగంటిని.

8. ఇమ్మైక్కుమ్ ఏళేళ్ పిఱవిక్కుమ్ పత్తావాన్!
నమ్మై యుడైయవన్ నారాయణన్ నమ్బి!
శెమ్మై యుడైయ తిరుక్కైయాల్ తాళ్ పత్తి!
అమ్మి మితిక్క క్కనాక్కణ్డేన్ తోళీ నాన్!!

టీకా: ఇమ్మైక్కుమ్=ఈజన్మకును, ఏళేళ్ పిఱవిక్కుమ్=ఏడేడు జన్మలకును, పత్తావాన్=రక్షకుడై, నమ్మైయుడైయవన్=నాకు శేషి యగు, నారాయణన్ నమ్బి=నారాయణుడు, శెమ్మై యుడైయ=ఎఱ్ఱని వగు, తిరుక్కైయాల్=శ్రీహస్తములచేత, తాళ్ పత్తి=నా కాలును పట్టుకొని, అమ్మి మితిక్క=సన్నె కల్లును త్రొక్కించి నట్లు, తోళీ=ఓచెలీ! నాన్=నేను, క్కనాక్కణ్డేన్=కల గంటిని.

తా: ఓ సఖీ! ఈ జన్మమందు వలెనే యన్ని జన్మములందును మనకు రక్షకుడగు నారాయణుడు, తన శ్రీహస్తముచే నా పాదమును పట్టుకొని సన్నెకల్లును త్రొక్కించినట్లు నేను కల గంటిని.

9. వరి శిలై వాళ్ ముకత్తు। ఎన్నైమార్ తామ్‌వన్దిట్టు।
ఎరి ముకమ్ పారిత్తు। ఎన్నై మున్నే నిఱుత్తి।
అరిముకన్ అచ్చుతన్। కైమేల్ ఎన్ కై వైత్తు।
పొరి ముకన్దు అట్ట। క్కనాక్కణ్డేన్ తోళీనాన్॥

టీ: పరి=అందమగు, శిలై=విల్లువంటి కనుబొమలును, నాళ్=కాంతిగల, ముకత్తు=ముఖమునుగల, ఎన్నైమార్ తామ్=నా సోదరులు, వన్దిట్టు=వచ్చి, ఎరిముకమ్ పారిత్తు=అగ్నిముఖమును చూచుచున్న, ఎన్నై మున్నే నిఱుత్తి=నన్ను దానిముందు నిలిపి, అరిముకన్=సింహముఖుడగు, అచ్చుతన్=అచ్యుతుని, కైమేల్=చేతిపై, ఎన్‌కైవైత్తు=నాచేతిని ఉంచి, పొరి ముకన్దు అట్ట=లాజహోమమును చేయించునట్లు, తోళీ=ఓచెలీ! నాన్=నేను, క్కనాక్కణ్డేన్=కలగంటిని.

తా: ఓచెలీ! అందమగు ముఖముగల నా సోదరులు వచ్చి అగ్నిని బాగుగ రగిల్చి దానిముందు నన్ను నిలిపి నృసింహుడగు నచ్యుతుని చేతిపై నాచేతినుంచి లాజహోమము చేయింప నేను కలగంటిని.

10. కుఙ్గుమమ్ అప్పి క్కుళిర్ శాన్దమ్ మట్టిత్తు।
మఙ్గల వీతి వలమ్ శెయ్‌తు। మణనీర్।
అఙ్గు అవనోడుమ్ ఉడన్ శెన్దు అఙ్గు ఆనైమేల్।
మఞ్జనమాట్ట క్కనాక్కణ్డేన్ తోళీ నాన్॥

టీ: కుఙ్గుమమ్=కుంకుమపంకమును, అప్పి=మేనున కలది, క్కుళిర్=చల్లని, శాన్దమ్=చందనమును, మట్టిత్తు=మర్దించి, మణనీర్=పన్నీటినిదీసికొని, మఙ్గలవీతి=మంగళార్థముగవీథియందు, వలమ్ శెయ్‌తు=ప్రదక్షిణముగ వచ్చి, అఙ్గు ఆనైమేల్=ఆవీథియందు ఏనుగుపైనుండి, అవనోడుమ్‌ఉడన్ శెన్దు=కృష్ణునితో కూడవెళ్ళి, అఙ్గు=అప్పుడు, మఞ్జనమాట్ట=మంగళస్నాన మొనర్చ, తోళీ=ఓచెలీ! నాన్=నేను, క్కనాక్కణ్డేన్=కలగంటిని.

తా: ఓచెలీ! కుంకుమపూపుపంకమును, చల్లనిచందనమును శరీరముననలది, పరిమళయుక్తమగు వసంతోథకమును దీసికొని మంగళార్థముగ వీథులయందు ప్రదక్షిణముగ ఏనుగుపై నూరేగిం పొనర్చి తెచ్చి మంగళస్నాన మొనర్చజేసి నట్లు నేను కలగంటిని.

11. అయనుక్కాక త్తాన్ కణ్డ కనావినై।
వేయర్ పుకళ్ విల్లిపుత్తూర్ క్కోన్ కోతైశోల్।
తూయ తమిళ్మాలై యీరైన్దుమ్ వల్లవర్।
వాయుమ్ నన్ మక్కళై ప్పెత్తు మకిళ్వరే॥

టీ. వేయర్=శ్రీవైష్ణవులచే, పుకళ్=స్తుతింపబడుచున్న, విల్లిపుత్తూర్ క్కోన్=శ్రీవిల్లిపుత్తూరునకు నిర్వాహకులగు పెరియాళ్వార్ల కొమార్తెయగు, కోతై=గోదాదేవి, అయనుక్కాక=గొల్లడగు శ్రీకృష్ణునికై, త్తాన్ కణ్డ కనావినై=తాను చూచిన కలనుశొల్=సాదించిన, తూయ=పవిత్రమగు, తమిళ్మాలై=ద్రవిడమాలయగు, యీరైన్దుమ్=పదిపాశురములను, వల్లవర్=అభ్యసింప సమర్థులు, వాయుమ్=తగిన, నన్మక్కళై ప్పెత్తు=మంచిపుత్రులను లభించి మకిళ్వరే=ఆనందింతురు.

తా: పరమవైదికులగు శ్రీవైష్ణవులచే స్తుతింపబడెడి కీర్తిగల శ్రీవిల్లిపుత్తూరునకు నిర్వాహకులగు పెరియాళ్వార్ల కుమార్తెయగు గోదాదేవి గొల్లడగు శ్రీకృష్ణునికై తాను గనిన కలను సాదించిన పవిత్రమగు ద్రావిడరూపమగు ఈ పది పాశురములను అభ్యసింప సమర్థులగువారు విలక్షణమగు సంతతిని లభించి యానందింతురు.

శ్రీఆండాళ్ దివ్యతిరువడికళే శరణమ్